09 . 09. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

మంగళవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 102 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper




## సిమెంట్ పరిశ్రమపై చిగురించిన ఆశలు

- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తంగా పునరుద్ధరణ కు నిర్ణయం
- అదిలాబాద్ శాసనసభ్యుడు పాయల శంకర్



## గోదావరితో హైదరాబాద్ నీటి గోస తీరుస్తాం




- ఎల్లంపల్లి శ్రీపాద నుంచి నీటిని తరలిస్తాం
- ఇది కాళేశ్వరం ప్రాజెక్టులో భాగం కానేకాదు
- మూసీ ప్రక్షాళన చేపట్టి తీరుతాం
- మూసీ ప్రక్షాళనతో నల్లగొండకు ఊపిరి
- తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత చేవెళ్లను నిర్మిస్తాం
- గోదావరి తాగునీటి సరఫరా పథకం శంకుస్థాపనలో సిఎం రేవంత్

హైదరాబాద్,సెప్టెంబర్ 8( వెలుతురు):
హైదరాబాద్ నగర ప్రజల దాహార్తిని తీర్చడానికే గోదావరి తాగునీటి పథకం తీసుకొచ్చినట్లు–

# నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక

- ఎన్‌డిఎ అభ్యర్థిగా రాధాకృష్ణన్..ఇండి అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డి
- ఉదయం పది గంటలకు పోలింగ్ ప్రారంభం
- సాయంత్రం 5 వరకు జరుగనున్న పోలింగ్
- సాయంత్రి 6 నుంచి ఓట్ల లెక్కింపు..వెంటనే ఫలితం ప్రకటన

న్యూఢిల్లీ,సెప్టెంబర్8( వెలుతురు):
జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవికి మంగళవారం ఎన్నిక జరుగనుంది. ఈ మేరకు ఉప ఎన్నికకు సర్వం సిద్ధమైంది. పార్లమెంటు ఉభయసభల సభ్యులుగా ఉన్నవారు మంగళవారం జరిగే ఎన్నికలో ఓటేస్తారు. ఈ ఎన్నకలను తెలంగాణకు చెందిన బిఆర్‌ఎస్ బహిష్కరించింది. అలాగే ఒడిషాకు చెందిన బిజూ జనతా దళ్ కూడా ఓటింగ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకుంది. పాలక ఎన్‌డీఏ తరపున మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ (67), విపక్ష 'ఇండీ' కూటమి నుంచి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి (79) పోటీచేస్తున్నారు. అన్ని పార్టీల ఎంపీలూ ఇప్పటికే ఢిల్లీ చేరుకున్నారు. ఈ ఎన్నికకు రాజ్యసభ




## బీరు తయారీ కేంద్రాలు వద్దు నీరా కేంద్రాలు ముద్దు

- మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్





## రేవంతన్న నేతృత్వంలో మేడారం అభివృద్ధి చేస్తాం

### రాష్ట్ర మంత్రి కొండా సురేఖ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 08:
మేడారం, బాసర ఆలయాల అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష మేడారం, బాసర ఆలయాల అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ ను సీఎంకు వివరించిన అధికారులు మేడారం మహాజాతర నాటికి భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఆలయాన్ని అభివృద్ధి చేయాలని సూచించిన ముఖ్యమంత్రి 100 రోజుల్లో మేడారం అభివృద్ధి పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించిన సీఎం మేడారం అభివృద్ధికి సంబంధించి పలు డిజైన్లను పరిశీలించిన సీఎం పూర్తిగా సహజసిద్ధమైన రాతి కట్టడాలతో నిర్మాణాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించిన ముఖ్యమంత్రి

## ప్రముఖ సినీ నిర్మాత అల్లు అరవింద్ కుటుంబాన్ని పరామర్శించిన టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 08:
ప్రముఖ సినీ నిర్మాత అల్లు అరవింద్ కుటుంబాన్ని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పరామర్శించారు. ఇటీవలే ప్రఖ్యాత హాస్యనటుడు పద్మశ్రీ డాక్టర్ అల్లు రామలింగయ్య గారి సతీమణి శ్రీమతి అల్లు కనకరత్నమ్మ గారు మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా అల్లు కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పార్టీ నిర్ణయంమేరకే కవిత సస్పెన్షన్

- అందరితో చర్చించిన తరవాతే కెసిఆర్ నిర్ణయం
- కాళేవ్వరం నీరు వాడుకుంటూ బద్నాం చేస్తారా
- మీడియా సమావేశంలో కెటిఆర్ విమరంశలు






## రాష్ట్రంలో యూరియా సమస్యకు చెక్

- నడ్డాతో మాట్లాని సిఎం చంద్రబాబు
- ఉల్లిని సకాలంలో కొనేగోలు చేయాలని ఆదేశం
- అధికారులతో సమీక్షించిన చంద్రబాబు

అమరావతి,సెప్టెంబర్ 8( వెలుతురు):
రాష్ట్రంలో యూరియా సమస్య లేకుండా చూడాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మొత్తం 80,503 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నట్లు– అధికారులు ఆయనకు వివరించారు. యూరియా సరఫరా, ఉల్లి కొనుగోళ్లు, ఆర్టీజీఎస్, తురకపాలెంలో ప్రజల ఆరోగ్య పరిస్థితిపై

(మొదటి పేజీ తరువాయి..)

## సిమెంట్ పరిశ్రమపై చిగురించిన ఆశలు

**ఆదిలాబాద్ వెలుతురు సెప్టెంబర్ 08:**
సిమెంట్ పరిశ్రమపై చిగురించిన ఆశలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తంగా పునరుద్ధరణ కు నిర్ణయం, అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సిమెంట్ పరిశ్రమ పై ఎట్టకేలకు కదలిక వచ్చింది సీసీఐ పరిశ్రమ ఏర్పాటుకు కావలసిన అనేక వనరులు ఉండడంవల్ల పరిశ్రమను తిరిగి పునరుద్ధరించవచ్చని అదిలాబాద్ శాసనసభ్యుడు పాయల శంకర్ అన్నారు, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అధ్యక్షతన సోమవారం సచివాలయంలో జరిగిన సమావేశంలో సీసీఐ పునరుద్ధరణ పై చర్చ జరిగింది, ఈ సందర్భంగా ఆదిలాబాద్ లో సీసీఐ పరిశ్రమ ఏర్పాటు ఆవశ్యకత ఉపాధి తదితర విషయాలను మంత్రితోపాటు పరిశ్రమల శాఖకు సంబంధించిన కేంద్ర రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చారు సచివాలయంలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో, తెలంగాణ ముఖ్య కార్యదర్శి ఎ. రామకృష్ణ రావు, సీసీఐ సిఎండీ సంజయ్ బంగా, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, సీనియర్ అధికారులతో కలిసి ఫ్యాక్టరీ పునరుద్ధరణ ప్రతిపాదనలను పరిశీలించారు. ఆధునిక యంత్రాంగంతో ప్లాంట్ పునరుద్ధరణకు సుమారు రూ.2,000 కోట్లు అవసరమని సీసీఐ యాజమాన్యం తెలిపింది. పునరుద్ధరించబడిన తర్వాత ఈ ఫ్యాక్టరీలో సుమారు 3,000 మందికి ఉపాధి లభిస్తుందని వెల్లడించారు. ఆదిలాబాద్ జిల్లా వెనుకబడిన ప్రాంతమని, ఈ ఫ్యాక్టరీ పునరుద్ధరణ ద్వారా విస్తృతమైన లాభాలు కలుగుతాయని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఇంత పెద్ద పరిశ్రమ కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కొనసాగాలని, ప్రైవేటీకరణ లేదా డిస్ఇన్వెస్ట్‌మెంట్ (అంశాల విక్రయం) ప్రయత్నాలను రాష్ట్ర ప్రభుత్వం ఖండిస్తుందని స్పష్టంగా తెలిపారు. సీసీఐ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలు కోరిందని, వీటిని త్వరలో సమర్పిస్తామని ఆయన వివరించారు. ఇకపోతే, ఈ ప్రాంతంలో 2,000 ఎకరాల మేర ఉన్న ఉన్నత ప్రమాణాల చున్నపు రాళ్ల (లైమ్‌స్టోన్) నిల్వలు ఈ ఫ్యాక్టరీ స్థిరంగా కొనసాగేందుకు బలాన్నిస్తాయని తెలిపారు. ఈ సమావేశంలో గనులు %a% భూభాగాల ప్రధాన కార్యదర్శి ఎన్. శ్రీధర్, గనుల డైరెక్టర్ వెల్లూరు క్రాంతి, టిజీఐఐసి ఎండీ శశాంక్ టాండూర్, సీసీఐ ప్లాంట్ జీఎం శరద్ కుమార్, సీసీఐ రీజినల్ మేనేజర్ ఉమేష్ కుమార్ సింగ్, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాలచారి పాల్గొని తమ సూచనలు అందించారు.ం

## బీరు తయారీ కేంద్రాలు వద్దు నీరా కేంద్రాలు ముద్దు

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 08:**
కృత్రిమంగా తయారుచేసే బీరు కేంద్రాలు తెరిచి కులవృత్తుల మీద ఆధారపడిన వారి పొట్ట కొట్టొద్దని సహజ సిద్ధంగా దొరికే నీరా కేంద్రాలను ప్రోత్సహించాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామ సమీపంలో కృష్ణయ్య గౌడ్ యొక్క ఈత ఖర్జూర వనాన్ని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పరిశీలించి, కృష్ణయ్య గౌడ్ భార్య యాదమ్మ, కుమారుడు పవన్ తో మాట్లాడి ఈతవనంపై వాళ్లు పొందుతున్న ఉపాధిని అడిగి తెలుసుకున్నారు, కెసిఆర్ ప్రభుత్వంలో గీత కార్మికులను అన్ని విధాల ఆదుకున్నామన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గీత కార్మికులకు గ్రామానికి ఐదు ఎకరాల భూమి ఇవ్వడంతో పాటు గీత కార్మికులకు ఆదాయ మార్గాలు పెంచుతామని చెప్పిన ప్రకారం అమలు చేయాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు,

## రేవంతన్న నేతృత్వంలో మేడారం అభివృద్ధి చేస్తాం

భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఎంట్రీ, ఎగ్జిట్, పార్కింగ్ వసతులు ఉండాలన్న సీఎం భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని జంపన్న వాగులో నీరు నిలిచేలా ఏరియాలవారీగా చెక్ డ్యామ్ ల నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి ఈ వారంలో మేడారంకు వచ్చి క్షేత్రస్థాయి పరిశీలన చేస్తానన్న సీఎం ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచించిన ముఖ్యమంత్రి బాసర జ్ఞాన సరస్వతీ దేవాలయ విస్తరణ, అభివృద్ధికి సంబంధించిన పలు సూచనలు చేసిన సీఎం అన్ని దేవాలయాల అభివృద్ధికి సంబంధించి స్థానిక సెంటిమెంట్ ను గౌరవించడంతోపాటు, స్థానిక నిపుణులు, పూజారుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలని సూచించిన సీఎం ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పార్టీ నిర్ణయంమేరకే కవిత సస్పెన్షన్




**హైదరాబాద్,సెప్టెంబర్ 8( వెలుతురు):**
మాజీ ఎమ్మెల్సీ కవితను పార్టీ బిఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయడం పార్టీ అధినేత కెసిఆర్ నిర్ణయమని వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. అందరితోఓ చర్చించి తీసుకున్న నిర్ణయమని అన్నారు. సస్పెన్షన్ చేసిన తర్వాత కవిత తన ఎమ్మెల్సీ పదవికి, పార్టీ ప్రధాన సభ్యత్వానికి కూడా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ విషయంపై కవిత సోదరుడు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తొలిసారిగా స్పందించారు. తెలంగాణ భవన్‌లో కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. పార్టీలో చర్చించిన తర్వాతే పార్టీ అధినేత కెసిఆర్ ఆ నిర్ణయం తీసుకున్నారని కెటిఆర్ స్పష్టం చేశారు. పార్టీ నుంచి సస్పెండ్ చేసిన తర్వాత కవిత ప్రెస్‌మీట్ పెట్టి హరీశ్‌రావు, సంతోష్‌లను టార్గెట్ చేస్తూ.. ఆరోపణలు చేశారు. హరీశ్, సంతోష్‌లు పక్కన ఉంటారు కానీ తెలంగాణ గురించి, కెటిఆర్ గురించి ఆలోచించే వ్యక్తులు కాదని కెటిఆర్‌కు సూచించారు. వాళ్లను పక్కనపెడితే పార్టీ బతుకుతుందని, తన తండ్రి పేరు నిలబడుతుందని ఆమె అన్నారు. అయితే తాజాగా తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో కెటిఆర్‌ను కవిత గురించి ప్రశ్నించారు. దీనికి ఆయన కవిత చేసిన వ్యాఖ్యలపై పార్టీలో చర్చించిన తర్వాత అధినేత నిర్ణయం తీసుకున్నారని.. ఇంకా ఆ విషయంలో స్పందించడానికి ఏమీ లేదని చెప్పారు. దీంతో పాటు- ఉప రాష్ట్రపతి ఎన్నికలకు కూడా తమ పార్టీ దూరంగా ఉంటుందని కెటిఆర్ ఈ సందర్భంగా వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుబట్టే సిబిఐకి కాళేశ్వరం కేసు అప్పగించారని కెటిఆర్ తెలిపారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తుందని అన్నారు. జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ ఏమీ తేల్చలేదని కొత్త నాటకానికి తెరలేపారని విమర్శించారు. కాళేశ్వరం నీటిని వాడుకుంటూ ప్రాజెక్టును బద్నాం చేస్తున్నారని, కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేసినందుకు ప్రజలకు సిఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని అన్నారు. కొండపోచమ్మ నుంచి గ్రావిటీ- ద్వారానే గండిపేటకు నీరు వస్తుందని, మూసి ప్రాజెక్టులో విడతల వారి దోపిడి జరుగుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిహెచ్‌ఎంసి ఎన్నికల తర్వాత ఉచిత మంచినీటి పథకాన్ని ఎత్తి వేస్తారని ఎద్దేవా చేశారు. యూరియా ఇచ్చిన వారికి ఓట్లు- వేస్తామని చెప్పామని, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇద్దరు అభ్యర్థుల్లో ఇద్దరు మంచివారని కెటిఆర్ తెలియజేశారు. కానీ వారు కాంగ్రెస్ బిజెపి తరపున పోటీ- చేస్తున్నారని, బిజెపి కాంగ్రెస్ రైతులను వేధింపులకు గురిచేస్తున్నాయని అన్నారు. నోటా లేదు కాబట్టి ఉపరాష్ట్రపతి ఎన్నికకు దూరంగా ఉంటున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ లో చేరానని కడియం శ్రీహరి కూడా చెప్పారని.. ఇంకా విచారణ ఏముంది? అని వారితో సిఎం సమావేశం పెట్టడం ద్వారా ఏం సందేశం ఇస్తున్నారని కెటిఆర్ ప్రశ్నించారు.

## నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక

సెక్రటరీ జనరల్ పీసీ మోదీ రిటర్నింగ్ అధికారిగా ఉన్నారు. పార్లమెంటు- భవనంలోని వసుధలో ఎఫ్-101 గదిలో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. సాయంత్రం 6 గంటలకు ఓట్లు- లెక్కించి ఫలితం ప్రకటిస్తారు. వివిధ రాష్ట్రాల్లో పర్యటించి ఆయా పార్టీల మద్దతు కోరిన సుదర్శన్‌రెడ్డి కూడా దేశ రాజధానికి వచ్చేశారు. తాను ఏ పార్టీ తరఫునా పోటీ- చేయడం లేదని, రాజకీయాలకతీతంగా తనకు ఓటు వేయాలని ఆయన ఉభయ సభల ఎంపీలకు లేఖ రాశారు.తమ ఎంపీలు ఓట్లు సక్రమంగా వేసేందుకు వీలు కల్పిస్తూ రెండు కూటములూ ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుచేశాయి. బీజేపీ ఎంపీలకు ఆ పార్టీ అధినాయకత్వం తలపెట్టిన రెండ్రోజుల వర్క్‌షాప్ ఆదివారం ఢిల్లీలో మొదలైంది. ప్రధాని మోదీ దీనికి హాజరయ్యారు. ఈ క్రమంలో సోమవారం ఎన్‌డీఏ ఎంపీలతో కలిసికట్టుగా వ్యూహరచనకు దిగారు. ఇక విపక్ష ఎంపీలకు కాంగ్రెస్ సోమవారం మధ్యాహ్నం సంవిధాన్ సదన్ సెంట్రల్ హాలులో మాక్‌పోల్ నిర్వహించి.. ఓటు ఎలా వేయాలో వివరించారు.ఉభయసభల్లో ఎన్‌డీఏకే సంఖ్యాబలం ఉంది. రెండు సభల్లో మొత్తం 788 మంది సభ్యులకు గాను ప్రస్తుతం 781 మందికి గాను లోక్‌సభలో 542, రాజ్యసభలో 239 మంది ఉన్నారు. ఎన్‌డీఏకి 425 మంది, ఇండీ కూటమికి 311 మంది, ఇతర ప్రతిపక్షాలకు 45 మంది సభ్యులున్నారు. ఇతర ప్రతిపక్షాల్లో వైసీపీ (11).. ఎన్‌డీఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించింది. బీజేడీ (7) మద్దతు కోసం ఆ పార్టీ అధినేత, ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్‌కు ప్రధాని మోదీ స్వయంగా ఫోన్ చేశారు. సరైన సమయంలో తమ నాయకత్వం నిర్ణయం తీసుకుంటుందని బీఆర్ఎస్ ఎంపీ కె.సురేశ్‌రెడ్డి మీడియాకు తెలిపారు. అయితే ఈ రెండు పార్టీలు తాజాగా ఎన్నికకు దూరంగా ఉండాలని నిర్ణయించాయి. బిఆర్ఎస్ పార్టీకి రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్నారు.శిరోమణి అకాలీదళ్ వంటి ఏకసభ్య పార్టీలు, స్వతంత్రులు ఎటు- మొగ్గుతారో చూడాల్సి ఉంది. రహస్య బ్యాలెట్ విధానంలో పోలింగ్ జరుగ నున్నందున.. అధికార కూటమి నుంచి సుదర్శన్‌రెడ్డికి క్రాస్‌ఓటింగ్ జరుగుతుందని కాంగ్రెస్ ఆశాభావంతో ఉంది. అటు బీజేపీ కూడా.. తమిళనాడు ఎంపీల్లో కొందరు తమ రాష్ట్రానికే చెందిన రాధాకృష్ణన్ వైపు మొగ్గుచూపుతారని అంచనా వేస్తోంది. దళిత, ఆదివాసీ ఎంపీలందరూ జస్టిస్ సుదర్శన్‌రెడ్డికే మద్దతివ్వాలని తమిళనాడుకు చెందిన వీసీకే ఎంపీ తిరుమావళవన్ ఒక లేఖలో పిలుపిచ్చారు. ఆయన పార్టీకి లోక్‌సభలో ఇద్దరు సభ్యులున్నారు. 2002 ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి భైరాన్‌సింగ్ షెకావత్‌కు 454 ఓట్లు- రాగా.. ఆయనపై బరిలోకి దిగిన కాంగ్రెస్ సీనియర్ నేత సుశీల్‌కుమార్ షిండేకు 302 ఓట్లు- వచ్చాయి. వెంకయ్యనాయుడు ఉప రాష్ట్రపతిగా ఎన్నికైనపుడు 516 ఓట్లు- సాధించగా.. ప్రత్యర్థి గోపాలకృష్ణ గాంధీకి కేవలం 244 ఓట్లు- వచ్చాయి. 2022 ఎన్నికల్లో జగదీప్ ధన్‌ఖడ్‌కు 520 ఓట్లు- వచ్చాయి. విపక్షాల ఐక్య అభ్యర్థి మార్గరెట్ ఆల్వా కేవలం 182 ఓట్లు- సాధించారు. ఈసారి ఎన్‌డీఏ అభ్యర్థికి 500 ఓట్లలోపే వచ్చే అవకాశాలున్నాయి. ప్రతిపక్షాలు తమకు ఉన్న మొత్తం 324 ఓట్లు- సాధించినప్పటికీ.. అన్ని ఎక్కువ ఓట్లు- పొంది ఓడిపోవడం ఇదే మొదటిసారి అవుతుంది. చెల్లని ఓట్లపై రెండు కూటముల్లో ఆందోళన నెలకొంది. 2022లో 15 మంది ఎంపీల ఓట్లు- చెల్లకపోవడమే దీనికి కారణం. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంపీలకు కూడా ఓటు- వేయడం రాకపోతే ఎలాగని ఉభయ కూటముల నేతలు తలలు పట్టుకుంటున్నారు. ఎంపీలు తమ ఓటింగ్ ప్రాధాన్యాలను అక్షరాల్లో కాకుండా అంకెల ద్వారా సూచించాలని.. కానీ కొందరు అది గ్రహించలేక పోతున్నారని వారు చెబుతున్నారు. అంతేగాక.. ఎన్నికల కమిషన్ ఇచ్చిన నిర్దిష్ట పెన్నులతోనే వారు తమ ప్రాధాన్యాలను తెలుపవలసి ఉంటుంది. మరే ఇతర పెన్నులు వాడినా ఓటు చెల్లదు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రతి 15 మంది పార్టీ ఎంపీలకు ఒక సమన్వయకర్తను నియమించింది. ప్రతిపక్ష సభ్యులను సమన్వయపరిచేందుకు ప్రత్యేక బృందాలను మోహరించింది.

## గోదావరితో హైదరాబాద్ నీటి గోస తీరుస్తాం




సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. వరద నియంత్రణ కోసమే ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జంట జలాశయాలను నిర్మించారని అన్నారు. తాగునీటి సమస్యలు పరిష్కరించడానికే పీజేఆర్ పోరాటాలు చేశారని గుర్తు చేశారు. మూసీ పునరుజ్జీవంలో భాగంగా.. ఉస్మాన్‌సాగర్ వద్ద చేపట్టిన గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్ 2, 3 ప్రాజెక్టు పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. రూ.7,360 కోట్లతో హ్యామ్ విధానంలో ఈ పనులు చేపట్టనున్నారు. రెండేళ్లలో గోదావరి ఫేజ్ 2, 3 పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.గోదావరి నదీ జలాలను మూసీ నది, ఈసా నదిలో సమ్మేళనం చేసి నగర ప్రజల దాహార్తిని తీర్చుతాం. హైద్రాబాద్ నగరంకు ప్రపంచ దేశాల్లో గొప్ప పేరుంది. 1908లో నగర ప్రమాదాన్ని నివారించడానికి నిజాం సర్కార్ ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ ప్రాజెక్టులను నిర్మించారు. ప్రపంచంలోనే గొప్ప ఇంజినీర్లతో నిజాం సర్కార్ ఈ ప్రాజెక్టులు కట్టింది. దూరదృష్టితో ఆలోచించి ఈ ప్రాజెక్టులు కట్టడంతో నగర దాహం తీరుతోంది. నగరంలో జనాభా పెరుగుతోంది, ఉద్యోగాల కోసం హైదరాబాద్ వస్తున్నారు. నగర జనాభా కోటిన్నరకు చేరింది. పీజేఆర్ ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఖాళీ కుండలతో అసెంబ్లీ ముందు ధర్నాలు చేసి.. మంజీరా, కృష్ణా జలాలను హైదరాబాద్ తరలించారు. రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నపుడు శ్రీపాద ఎల్లంపల్లి నీటిని తరలించడానికి శంకుస్థాపన చేస్తే 2014 నుంచి నగరానికి వచ్చాయి' అని సీఎం రేవంత్ తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాలో పాదయాత్ర చేసినప్పుడు మూసీ నదిని ప్రక్షాళన చేయాలని ప్రజలు చెప్పారని అన్నారు.



సమస్యలు సృష్టించినా సమన్వయంతో ముందుకెళు_న్నామన్నారు. తాగునీరు అందించేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎవరు అడ్డం వచ్చినా ఈ పథకం పూర్తి చేస్తాం. నల్గొండ ప్రజల కోసమే మూసీ ప్రక్షాళన చేస్తున్నాం. ఈ పథకం ద్వారా హైదరాబాద్ తాగునీటి సమస్య పరిష్కారమే కాకుండా, నల్గొండ ఫ్లోరైడ్ సమస్య తీరుతుంది. భారత రాష్ట్ర సమితి వల్లే రంగారెడ్డి జిల్లాకు అన్యాయం జరిగింది. మూసీ నది ప్రక్షాళన ఎందుకు జరగకూడదో చెప్పాలి. త్వరలో మహారాష్ట్రకు వెళ్లి అక్కడి సీఎంను కలుస్తామని సీఎం అన్నారు. నల్గొండ ప్రజల కోసమే మూసీ నదిని ప్రక్షాళన చేస్తున్నాం అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సబర్మతి, యమునా, గంగా నది ప్రక్షాళన జరగొచ్చు కానీ.. మూసీ నది ప్రక్షాళన జరగొద్దా? అని సీఎం ప్రశ్నించారు. రూ.7,360 కోట్లతో హ్యామ్ విధానంలో పనులు చేయనున్నారు. రెండేళ్లలో పనులు పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. నల్లగొండ జిల్లాలో మూసీ నది కాలుష్యానికి మారు పేరుగా మారింది. ఆ నీరు త్రాగి పశువుల ప్రాణాలే కాదు మనుషుల ప్రాణాలు కూడా పోతున్నాయి. మూసీ నది నీటి వల్ల ఆడబిడ్డలకు పురిటి సమస్యలకు కారణం అవుతుంది. నల్లగొండ జిల్లాలో పర్యటించినప్పుడు అక్కడ పరిస్థితి చూసి మూసీ ప్రక్షాళన చేయాలని నిర్ణయించుకున్నా. హైదరాబాద్ నగరంలో డ్రైనేజీల నీరు, కంపెనీల కాలుష్యం మూసీలో కలవకుండా ఈ నిర్ణయం తీసుకున్నాను. ఆ నీటిని శుద్ధి చేసేందుకు ఎస్టీపీలు పెట్టడం జరిగిందన్నారు. గేట్ వే ఆఫ్ డిల్లీ, గేట్ వే ఆఫ్ ముంబై ఉంది. ఇప్పుడు గేట్ వే ఆఫ్ హైదరాబాద్ కూడా ఉంటది. హైదరాబాద్ అభివృద్ధికి అందరూ కలిసి రావాలి. అందుకు మీ అందరి సహకారం కావాలి. రాబోయే రోజుల్లో లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చేద్దాం. ఎవరు అడ్డుకున్నా మన ప్రభుత్వం తిప్పి కొడుతుందన్నారు. ఇది ఇందిరమ్మ రాజ్యం, పేద్దోళ్ల రాజ్యం. పేదోళ్లకు న్యాయం జరుగుతుందని అనుకుంటున్నాను. 2014 నుంచి బీఆర్ఎస్ ఒక్క చుక్క నగరానికి తీసుకు రావాలనే ఆలోచన చేయలేదని, తాము మరలా అధికారంలోకి వచ్చాక గోదావరి నీటిని తీసుకురావడానికి ప్రణాళికలు చేసి ముందుకెళు_న్నామన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కట్టి 2 లక్షల ఎకరాలకు నీళ్లిస్తాం అని సీఎం రేవంత్ పేర్కొన్నారు.అప్పట్లో ఐటీ- మంత్రిగా ఉన్న వ్యక్తి నగరానికి వచ్చే నీటిని నెత్తి మీద చల్లుకున్నాడు. ఆయన నీళ్ళు చల్లుకున్నంత మాత్రాన చేసిన పాపాలు ఎక్కడికి పోవు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే వివిధ ప్రాజెక్టుల నుంచి నగరానికి నీళ్లు తీసుకువచ్చారు. 2014 నుంచి ఒక్క చుక్క నగరానికి తీసుకురావాలనే ఆలోచన చేయలేదు. తిరిగి మేము అధికారంలోకి వచ్చాక గోదావరి నీళ్ళని తీసుకురావడానికి ప్రణాళికలు తయారు చేసి ముందుకెళ్తున్నాం. ఒక వ్యక్తి తాడిచెట్టు- లాగా పెరిగాడు కానీ ఏమి లాభం లేదు. గోదావరి జలాలు కాళేశ్వరం నుండి వచ్చేవే కదా అంటున్నాడు. కానీ వాళ్ళు కట్టిన కాళేశ్వరం.. కూలేశ్వరం అయింది. శ్రీపాద ఎల్లంపల్లి మీ తాత ముత్తాతలు కట్టలేదు. గోదావరి జలాలు నగరానికి వస్తున్నాయంటే శ్రీపాద ఎల్లంపల్లి మూలం. కాకా సూచన మేరకు ప్రాణహిత చేవెళ్లకు అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుగా అప్పటి సీఎం రాజశేఖర్ రెడ్డి నామకరణం చేశారు. చేవెళ్లలో రాజశేఖర్ రెడ్డి వేసిన శిలాఫలకం లేదా. కానీ దాన్ని ఆపి రంగారెడ్డి జిల్లాకు అన్యాయం చేశారు. తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు దగ్గర 152 మీటర్ల ఎత్తులో కడతాం అని అడిగాం. 149 మీటర్లకు ఒప్పుకున్నారు. గోదావరి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కట్టి 2 లక్షల ఎకరాలకు నీళ్లిస్తాం. చేవెళ్ల, పరిగి, వికారాబాద్ కు నీళ్ళు తీసుకువస్తామని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు.

## రాష్ట్రంలో యూరియా సమస్యకు చెక్

చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. పది రోజుల్లో 23,592 మెట్రిక్ టన్నుల యూరియా రాబోతున్నట్లు- అధికారులు సీఎంకు తెలిపారు. యూరియా బ్లాక్ మార్కెటింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం అన్నారు. ఎరువుల కేటాయింపుపై కేంద్రమంత్రి నడ్డాతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. కాకినాడకు వచ్చే నౌకలో 7 రేక్‌ల యూరియా ఏపీకి ఇవ్వాలని సీఎం కోరారు. అందుకు నడ్డా సానుకూలంగా స్పందించారు. కేంద్రమంత్రి జేపీ నడ్డాకు చంద్రబాబు నాయుడు ఫోన్ చేశారు.. రాష్ట్రంలో యూరియా సరఫరాపై సమీక్ష నిర్వహించిన సీఎం.. సమావేశం మధ్యలోనే జేపీ నడ్డాకు ఫోన చేశారు.. కాకినాడ తీరానికి వచ్చే నౌకలో 7 వేగన్లు.. ఏపీకి కేటాయించాలని కోరారు.. దీనిపై సానుకూలంగా స్పందించారట నడ్డా.. ఇక, దీంతో, రాష్ట్రానికి 17,293 మెట్రిక్ టన్నుల యూరియాను కాకినాడ పోర్టులో దిగుమతికి జీవో జారీ చేసింది కేంద్ర ప్రభుత్వం.. రాష్ట్రంలో అత్యవసరంగా యూరియా కోసం ఎదురు చూస్తున్న జిల్లాలకు యుద్ధప్రాతిపదికన యూరియాను పంపాలని అధికారులను ఆదేశించారు మంత్రి అచ్చెన్నాయుడు.. రైతులకు ఎక్కడా యూరియా సమస్య లేకుండా చూడాలని స్పష్టం చేశారు.. ఇక, రాష్ట్రంలో ప్రస్తుతం 80,503 మెట్రిక్ టన్నుల ఎరువుల నిల్వ ఉందని మంత్రి అచ్చెన్నాయుడికి తెలిపారు అధికారులు.. యూరియాను బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు అచ్చెన్నాయుడు.. ఎరువుల కేటాయింపు అంశంపై కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో ఫోన్‌లో సీఎం చంద్రబాబు మాట్లాడటం వలనే రాష్ట్రానికి యూరియా కేటాయింపు జరిగిందన్నారు.. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయికి వెళ్లి రైతులకు ఎరువులపై భరోసా ఇవ్వాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు.. మరోవైపు, రబీ సీజన్ కు కేంద్రం 9.3 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను రాష్ట్రానికి కేటాయించిందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు మంత్రి అచ్చెన్నాయుడు. రబీ సీజన్‌లో యూరియా పంపిణీకి ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించాలని సీఎం అన్నారు. క్షేత్ర స్థాయికి వెళ్లి ఎరువులపై రైతులకు భరోసా ఇవ్వాలని కోరారు. కర్నూలు మార్కెట్‌లో ఉల్లి కొనుగోళ్లు, మద్దతు ధరపై సమీక్ష నిర్వహించిన చంద్రబాబు.. క్వింటా ఉల్లి ధర రూ.1,200కు తగ్గకుండా చూడాలని స్పష్టం చేశారు. ఒకవేళ తగ్గితే.. మిగిలిన డబ్బును ప్రభుత్వం చెల్లిస్తుందని చెప్పారు. అరకు కాఫీకి సోకిన కాయ తొలుచు తెగులుపై చంద్రబాబు ఆరా తీశారు. ఇతర ప్రాంతాలకు సోకకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తురకపాలెం గ్రామ ఆరోగ్య పరిస్థితిపై నిత్యం సమీక్షించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

## మొసలి కన్నీరు కార్చడంలో కెటిఆర్ దిట్ట

### - ములుగు ఘటనపై మంత్రి సీతక్క ప్రకటన

**హైదరాబాద్,సెప్టెంబర్ 8( వెలుతురు):**
ములుగు మల్టిపర్పస్ వర్కర్ మైదం మహేశ్ జీతం ఆలస్యానికి ప్రభుత్వానికి సంబంధం లేదని, జీతాన్ని ప్రాసెస్ చేయడంలో నిర్లక్ష్యం వహించిన ఇద్దరిని విధుల్లోంచి తొలగించామని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ఈ మేరకు ఇవాళ ఒక ప్రకటన విడుదల చేశారు. మైదం మహేశ్ మరణాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం కేటీ-ఆర్ వాడుకుంటు-న్నారని ఆరోపించారు. టీ-ఆర్ఎస్ హయాంలో పారిశుధ్య కార్మికులకు నెలల తరబడి జీతాలు రాక సమ్మెలు చేసిన రోజులు ప్రజలు మరిచిపోలేదని అన్నారు. సిరిసిల్ల నుంచి సిద్దిపేట దాకా కలెక్టరేట్ల ఎదుట పారిశుధ్య కార్మికులు నిరసనలు చేస్తే పట్టించుకోని కేటీఆర్ ఇవాళ మొసలి కన్నీరు కారుస్తున్నారని చెప్పారు. వేలాది పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగుల్లాగే ప్రతి నెల జీతాలు చెల్లిస్తున్నామన్నారు. ఇందుకోసం గ్రీన్ ఛానెల్ విధానాన్ని ప్రవేశపెట్టి, జీతాలు ఆలస్యం కాకుండా సమయానికి చెల్లించేలా చర్యలు తీసుకున్నామన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఎప్పుడు జీతం వస్తుందో తెలియని పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. మైదం మహేశ్ జీతం ప్రాసెస్ చేయడానికి కారకులైన పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేశామని, బిల్ కలెక్టర్ ను విధుల్లోంచి తొలగించామని, అదే విధంగా మహేశ్ కుటు-ంబానికి ఆర్థిక సాయం కూడా అందించామని చెప్పారు. ములుగు నూతన మున్సిపాలిటీగా ఏర్పా-టైయ్యిందని, ఈ క్రమంలో పంచాయతీ పద్దు నుంచి మున్సిపాలిటీ శాఖలోకి కార్మికులను మార్చి జీతాల చెల్లింపు ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు.

## ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మేడబోయిన చంద్రమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం 5016/- అందజేసిన రేఖ బోయలపల్లి



**అడివెంల వెలుతురు సెప్టెంబర్ 08:**
ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన అడివెంల గ్రామం ఎక్స్ రోడ్ దగ్గర తేదీ:-30-08-2025 రోజున మేడబోయిన చంద్రమ్మ తొమ్మిదవ రోజున తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు రేఖ బోయలపల్లి మరియు రేఖ ఫౌండేషన్ డైరెక్టర్ మడ్డి పద్మ చిత్రపటానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ఆర్థిక సాయం 5016/-రూపాయలను ఆర్థిక సాయం అందజేశారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు కొమ్మనబోయిన వెంకన్న. వజ్జ.రవి. మడ్డి రాజ శేఖర్ సామల సైదులు. మేడ బోయిన. రమేష్ మేడ బోయిన. యాదయ్య మేడబోయిన. సైదులు మేడ బోయిన.నాగార్జున. ఎస్ కే లతీఫ్. కుటుంబ సభ్యులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా సమ్మక్క, సారలమ్మ ఆలయ ఆధునీకరణ

ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 08:**
ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన గిరిజన జాతర, తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు అవసరమైన ఏర్పాట్లను యుద్ధప్రాతిపదికన చేపడతున్నామని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో పంచాయితీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కతో కలిసి మంత్రి పొంగులేటి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గిరిజన సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా గిరిజనుల మనోభావాలకు అనుగుణంగా ఆలయ ఆధునీకరణను చేపడుతున్నామని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచన మేరకు ఈ పనులను ఈనెల 15వ తేదీ నుంచి ప్రారంభించి జనవరి మొదటి వారంలోగా పూర్తయ్యేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే మేడారం ఆలయాలకు సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారని, మూడు నెలల వ్యవధిలో పనులు పూర్తయ్యేలా ఆదేశించారని తెలిపారు. వారం రోజుల్లో ముఖ్యమంత్రి స్వయంగా క్షేత్రస్థాయి పరిశీలనకు వస్తున్నందున తగు ప్రణాళికలు, సమాచారంతో సిద్దంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నేడు ఉపరాష్ట్రపతి ఎన్నిక

**- బిజెపి ఎంపిలకు దిశానిర్దేశం**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్8( వెలుతురు):**
ఉపరాష్ట్రపతి ఎన్నికలకు బిజెపి పక్కా ప్లాన్‌తో సిద్ధమయ్యింది. తమ అభ్యర్థిని గెలిపించుకునేందుకు ఓటేసే అభ్యర్థల జాబితాతో కసరత్తు చేసింది. మంగళవారం ఎన్నక జరగబోతున్న తరుణంలో భాజపా నాయకత్వం ఆ పార్టీ ఎంపీలకోసం ఆదివారం పార్లమెంటు- ఆవరణలోని జీఎంసీ బాలయోగి ఆడిటోరియంలో వర్క్‌షాప్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీతోపాటు- భాజపాకు చెందిన కేంద్ర మంత్రులు, ఎంపీలంతా పాల్గొన్నారు. మోదీ సాధారణ ఎంపీ తరహాలో చివరి వరుసలో కూర్చొని సీనియర్ నేతలు చెప్పిన విషయాలను శ్రద్ధగా ఆలకించారు. జీఎస్టీ రేట్లు తగ్గించి సామాన్యులకు ఊరట కల్పించినందుకు ఎంపీలు ఆయన్ను అభినందిస్తూ తీర్మానం చేశారు. ఎంపీల ప్రశంసలను వినమ్రంగా స్వీకరిస్తూ.. తాను కూడా అందరిలానే సాధారణ కార్యకర్తనని ప్రధాని తెలిపారు. సామాజిక మాధ్యమాలను బలంగా ఉపయోగించుకోవడం, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంపై దృష్టి సారించాలని ఎంపీలకు సీనియర్ నేతలు సూచించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికకు ఎన్డీయే ఎంపీలను సిద్ధం చేసేందుకు మాక్ పోలింగ్ కూడా భాజపా నిర్వహించనుంది. పరాష్ట్రపతి ఎన్నిక మంగళవారం జరగనున్న నేపథ్యంలో ఈ ఎన్నికలో ఓటు- వేయాల్సిన పద్ధతిని, పాటించాల్సిన విధివిధానాలను వివరించనున్నారు.

## సిఎం రేవంత్ రెడ్డిపై పరువునష్టం కేసు

**- బిజెపి పిటిషన్‌ను డిస్మిస్ చేసిన సుప్రీం కోర్టు**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 8( వెలుతురు):**




సిఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా దాఖలైన పరువునష్టం దావా కేసును సుప్రీంకోర్టు కొట్టివేసింది. తెలంగాణ భాజపా దాఖలు చేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఎన్నికల్లో గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారంటూ రేవంత్‌రెడ్డి ప్రచారం చేయడంపై భాజపా పిటిషన్ దాఖలు చేసింది. గత నెలలో ఇదే విషయమై ఆ పార్టీ వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. ఈ ఉత్తర్వులను భాజపా సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. తాజాగా వాదనలు విన్న సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. రాజకీయపరమైన అంశాల్లో జోక్యం చేసుకోబోమని తేల్చి చెప్పింది. రాజకీయ నాయకులకు సున్నితమైన మనసు ఉండకూడదని పేర్కొంది. కోర్టులను రాజకీయ యుద్ధ క్షేత్రాలుగా మార్చవద్దని వ్యాఖ్యానించింది.

## త్వరలో బ్రిటన్, యూరోప్, మలేషియా కు వెళ్లనున్న యాదగిరిగుట్ట బృందం

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 08:**
తెలంగాణ కెనడా అసోసియేష న్ వారి ఆహ్వానం మేరకు ప్రభుత్వ అనుమతుల ప్రకారము తేదీ 06-09-2025 శనివారం రోజున మాంట్రియల్ నగరం నందు శ్రీ స్వామి వారి కళ్యాణమహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించడమైనది. ఇట్టి కల్యాణోత్సవంలో శ్రీనివాస్ మన్నెం టీసిఏ ప్రెసిడెంట్ మరియు అశేషసంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ స్వామి వారి కృపకు పాత్రులైనారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఆలయం నుండి రఘు ఏఈఓ హాజరు కాగా, విశ్రాంత ఆలయ ప్రధానర్చకులు నాలాంటిగాల్లక్ష్మి నరసింహచార్యులు ఆధ్వర్యంలో కళ్యానోత్సవం అత్యంత వైభవంగా జరిగినది.

ఈ సందర్భంగా దేవాదాయశాఖమంత్రి కొండా సురేఖ, యాదగిరిగుట్ట ఈఓ వెంకటరావు అర్చకులను



ఉద్యోగులను అభినందించారు. ఈఓ మాట్లాడుతూ త్వరలో బ్రిటన్, యూరోప్ మరియు మలేషియా కు యాదగిరిశ్వరిని



కళ్యాణం ల కొరకు మరికొన్ని బృందాలను పంపనున్నట్లు తెలిపారు.

## ఆర్ఆర్ఆర్ లో భూములు కోల్పోతున్న రైతులకు అండగా నిలుస్తాం..

**- దివిస్ భూములను కాపాడేందుకు అలైన్మెంట్ల మార్పు**

**- ఏమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

**మునుగోడు వెలుతురు సెప్టెంబర్ 08:**
ఆర్ఆర్ఆర్ లో భూములు కోల్పోతున్న రైతులకు అండగా నిలుస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఏమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. సోమవారం మునుగోడు సిపిఐ కార్యాలయంలో జరిగిన మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ట్రిబుల్ ఆర్ దక్షిణ భాగంలో చేపడుతున్న భూసేకరణలో దివిస్ కంపెనీ భూములను కాపాడే కుట్రలో భాగంగా పలుమార్లు అలైన్మెంట్లు మార్చారని ఆరోపించారు. దీని కారణంగా పచ్చని పంట పొలాలు చేల్క లు దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. భూములు కోల్పోతున్న రైతుల పక్షాన ప్రభుత్వంతో కొట్లాడడానికి తాము సిద్దామని తెలిపారు .పేద రైతులు భూమిని కోలిపోతున్న బాధ వర్ణనాతీతం అని అన్నారు. ట్రిబుల్ ఆర్ లో భూములు కోల్పోతున్న రైతులకు బహిరంగ మార్కెట్ ధరకు అనుగుణంగా 10 రెట్ల ధరను ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా యూరియా కొరత తీర్చడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు తెలంగాణ కు రావలసిన యూరియాను సరైన సమయంలో అందించడంలో కేంద్ర




ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు తెలంగాణ రైతాంగం పట్ల బిజెపి మంత్రులకు చిత్తశుద్ధి లేదని విమర్శించారు రైతులకు ఎలాంటి షరతులు లేకుండా యూరియాని అందించాలని సందర్భంగా డిమాండ్ చేశారు.

**10న నల్లగొండలో సురవరం సంస్మరణ సభ**

నల్లగొండ పట్టణంలోని జివిల్ గార్డెన్ లో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు సూరవరం సుధాకర్ రెడ్డి సమస్మరణ సభ ను జయప్రదం చేయాలని పార్టీ కార్యకర్తలు సానుభూతిపరులు మేధావులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కోరారు సుధాకర్ రెడ్డి అంతర్జాతీయ దేశ రాజకీయాల్లో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను ఈనెల 11 నుండి 17 వరకు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని ఈ సందర్భంగా కోరారు ఆనాటి నిజాం నిరంకుశ వెట్టిచాకిరి విముక్తి కొరకు దున్నేవాడికే భూమి దక్కాలని తలంపుతూ సాగిన సాయుధ పోరాటంలో అమరుల త్యాగాలను స్మరించుకొనుటకు కమ్యూనిస్టు కార్యకర్తలు సిద్ధం కావాలని అన్నారు ఈ సమావేశానికి మండల కార్యవర్గ సభ్యులు ఉప్పునూతల రమేష్ అధ్యక్షత వహించగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురజా రామచంద్రం తీర్పారి వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి చాపల శ్రీనివాస్ జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి బి .లాలు మండల కార్యవర్గ సభ్యులు గోసుకొండ లింగయ్య మందుల పాండు బండమీది యాదయ్య వనం వవెంకన్న ఈదులకంటి కైలాస్ దుబ్బ వెంకన్న కాగితం వెంకన్న మాదగోని సత్తమ్మ దయాకర్ బండారు శంకర్ రమేష్ ఆంజనేయులు శంకర్ వెంకన్న కృష్ణయ్య ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు

## కేటీఆర్ మతి భ్రమించి మాట్లాడుతున్నారు

**- కాంగ్రెస్ మంచి చేస్తుంటే ఓర్వలేక పోతున్నారు**

**- కల్వకుంట్ల కుటుంబ ధన దాహానికి నిదర్శనమే కాళేశ్వరం**

**- జైళ్లకు పరితమయ్యే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి**

**- కాంగ్రెస్ సీనియర్ నేత ఇందిరాశోభన్**

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 08:**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు కాంగ్రెస్ సీనియర్ నేత ఇందిరాశోభన్. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జంట జలాశయాలను గోదావరి జలాలతో నింపడం ద్వారా "మూసీ నది పునరుజ్జీవనం" కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేస్తుంటే.. తట్టుకోలేక కేటీఆర్ మతిభ్రమించి మాట్లాడుతున్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆనాడు కాంగ్రెస్ సర్కార్ నిర్మించిన శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారానే గోదావరి జలాలను ఈ జంట జలాశయాలకు తరలిస్తున్నామని, మీరు కట్టిన మేడిగడ్డ నుంచి కాదనే విషయం కేటీఆర్ తెలుసుకోవాలన్నారు. ఆనాడు సుమారు మూడు వేల కోట్లు ఖర్చు చేసి ఉంటే తుమ్మిడిహట్టి పూర్తయ్యేదని, గ్రావిటీ ద్వారా గోదావరి జలాలు శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు చేరేవని ఇందిరాశోభన్ గుర్తు చేశారు. అప్పటికే సగం పూర్తైన తుమ్మిడిహట్టిని పక్కన పెట్టి, లక్ష కోట్ల కాళేశ్వరం ప్రాజెక్టుకు



కల్వకుంట్ల కుటుంబం శ్రీకారం చుట్టిందని ఆరోపించారు. బీఆర్ఎస్ ధన దాహానికి నిదర్శనమే కాళేశ్వరం ప్రాజెక్టు అని ఆరోపించిన ఇందిరా శోభన్, మీ పాలనలో ఎంత దోచుకొని దాచుకున్నారో మీ సోదరి కవిత ఇప్పటికే చెప్పిన విషయాన్ని మర్చిపోతే ఎలా అని ప్రశ్నించారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల నిర్వహణకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ నీళ్లు ఎత్తిపోస్తున్నప్పటికీ కేవలం 1500 ఎకరాలు మాత్రమే సాగవుతున్నాయన్నారు. అదే తుమ్మిడిహట్టిని పూర్తి చేసి ఉంటే రెండు లక్షల ఎకరాలు సాగులోకి వచ్చేవన్నారు. మీ అవగాహన రాహిత్యంతో మేడిగడ్డ రిజర్వాయర్ డిజైన్ చేయడం వల్ల.. వరద ఉధృతికి పిల్లర్లు కుంగిపోయిన మాట వాస్తవం కాదా అని ఆమె ప్రశ్నించారు. కాళేశ్వరం రీడిజైన్ పేరుతో కేవలం సిరిసిల్ల, గజ్వేల్, సిద్దిపేట నియోజకవర్గాలకు నీరు అందించడానికే లక్ష కోట్ల రూపాయలను దుర్వినియోగం చేయడం ఎంతవరకు సమంజసమో తెలంగాణ ప్రజానీకానికి ముందు కేటీఆర్ సమాధానం చెప్పాలన్నారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాల వల్ల తెలంగాణ తీవ్రంగా నష్టపోయిందని, అందుకు కేటీఆర్ క్షమాపణ చెప్పాలని ఇందిరా శోభన్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సర్కార్ సదుద్దేశంతో ప్రజలకు మేలు చేయాలని చూస్తుంటే.. కేటీఆర్ అవాకులు చవాకులు పేలడం సరికాదని హితవు పలికారు. ఇప్పటికే ఫామ్ హౌస్ లకు పరితమైన మీరు, త్వరలోనే జైళ్లకు పరిమితయ్యే రోజులు వస్తాయని ఇందిరాశోభన్ హెచ్చరించారు.

## గ్రేట్ నికోబార్ ప్రాజెక్ట్ గిరిజన హక్కులపై దాడి, పర్యావరణంపై ముప్పు

**- భవిష్యత్ తరాల భద్రత కోసం గ్రేట్ నికోబార్ ప్రాజెక్ట్‌ను నిలిపివేయాలి**

**- డా. రేఖా బోయలపల్లి ఉపాధ్యక్షురాలు తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్**

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 08:**
"గ్రేట్ నికోబార్ ప్రాజెక్ట్" పేరుతో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ఈ ప్రణాళిక, నిజమైన అభివృద్ధి కాకుండా అత్యంత నిర్లక్ష్యపూర్వకంగా గిరిజన హక్కులను ఉల్లంఘిస్తూ, పర్యావరణ సమతుల్యతను భంగం చేస్తోంది. ది హిందూ పత్రికలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ గారు ఈ ప్రాజెక్ట్‌పై గాఢమైన ఆందోళన వ్యక్తం చేసిన సందర్భంలో ఆమె అభిప్రాయాలను నేను సంపూర్ణంగా సమర్థిస్తున్నాను.

**ఈ ప్రాజెక్ట్ వల్ల కలిగే ప్రధాన ప్రతికూలతలు:**

1. గిరిజన హక్కులపై ముప్పు షోంపెన్ మరియు నికోబారీస్ గిరిజన తెగల హక్కులు, సంస్కృతి, జీవన విధానం అంతరించిపోయే ప్రమాదం.
2. అరణ్యాల విధ్వంసం 130 చదరపు కిలోమీటర్లకుపైగా విలువైన అరణ్య సంపద నశనం, దాని ఫలితంగా జీవవైవిధ్యం శాశ్వత నష్టానికి గురికావడం.
3. సముద్ర పర్యావరణానికి నష్టం కొరల్ రీఫ్స్ మరియు సముద్ర జీవ వ్యవస్థలు తీవ్రంగా దెబ్బతిని, తీరప్రాంత జీవనాధారాలు ప్రమాదంలో పడటం.
4. భవిష్యత్ తరాలకు ముప్పు శాశ్వత పర్యావరణ నష్టం కారణంగా రాబోయే తరాల జీవనోపాధి సంక్షోభంలో పడటం.
5. ప్రజాస్వామ్య ప్రక్రియల అవమానం చట్టపరమైన విధానాలు, నిపుణుల సూచనలు మరియు స్థానిక ప్రజల అభిప్రాయాలను పక్కన పెట్టడం.

మహిళా కాంగ్రెస్ తరపున మేము ఈ విధ్వంసక ప్రాజెక్ట్‌ను ఖండిస్తూ, సోనియా గాంధీ గారి ఆందోళనలకు పూర్తి మద్దతు తెలుపుతున్నాం. అభివృద్ధి అనేది గిరిజనుల ఉనికిని కాపాడేలా, పర్యావరణాన్ని సంరక్షించేలా, మానవతా విలువలను నిలబెట్టేలా ఉండాలి. భారతదేశం తన గిరిజన సమాజాల రక్షణలో, పర్యావరణ సంపద పరిరక్షణలో, రాజ్యాంగ విలువల కాపాడటంలో వెనుకడుగు వేయకూడదు. ఇలాంటి విధ్వంసక



ప్రాజెక్ట్‌లు మన జాతీయ స్వరూపాన్ని దెబ్బతీస్తాయి. అందువల్ల, గ్రేట్ నికోబార్ ప్రాజెక్ట్‌ను తక్షణమే నిలిపివేయడం ప్రజాస్వామ్యానికి, ప్రకృతికి, భవిష్యత్ తరాలకు మన అందరి సార్వత్రిక బాధ్యత.

## తలసరి ఆదాయంలో తెలంగాణ ఫస్ట్

**- వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో ముందంజ**

**- బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటి సిఎం భట్టి**


**హైదరాబాద్,సెప్టెంబర్ 8( వెలుతురు):**
తలసరి ఆదాయంలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్ అని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క అన్నారు. బ్యాంకర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో తెలంగాణ తొలి స్థానంలో ఉందని చెప్పారు. కర్ణాటక, హరియాణాను అధిగమించి తెలంగాణ రికార్డు సాధించిందని పేర్కొన్నారు. వార్షిక రుణ ప్రణాళికలో రాష్ట్రం మొదటి క్వార్టర్‌లోనే 33.64 శాతం సాధించింది. ఇందిరమ్మ ఇళ్లకు, స్వయం ఉపాధి పథకాలకు రుణాలు ఇవ్వాలి. వ్యవసాయ



అనుబంధ రంగాలకు విరివిగా రుణాలు ఇవ్వండి. ఆస్తుల తాకట్టు-, ఫిక్స్‌డ్ డిపాజిట్ల పేరుతో రైతులను ఒత్తిడి చేయవద్దన్నారు. వ్యవసాయ రంగాన్ని ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా భావిస్తున్నాం. అన్నదాతల పక్షాన రుణమాఫీ, రైతుభరోసా పేరిట బ్యాంకులకు రుణాలు జమ చేశాం. రూ.30 వేల కోట్లు- రైతుల పక్షాన బ్యాంకులకు రాష్ట్రప్రభుత్వం జమ చేసింది. బ్యాంకింగ్ రికవరీ చరిత్రలో ఇది ఒక రికార్డు అని భట్టి విక్రమార్క తెలిపారు.

# సంపాదకీయం.. లక్ష్యం చేరని సంపూర్ణ అక్షరాస్యత

ఏ దేశమైనా అక్షరాస్యతను కలిగివుంటేనే అభివృద్ధి చెందుతుంది. దేశంలో నిరక్ష్యరాస్యతను తొలగించిన నాడే పురోగమిస్తుంది. ప్రతి ఏటా సెప్టెంబర్ 8వ తేదీని 'అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం'గా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అయితే సంపూర్ణ అక్షరాస్యత విషయంలో కేంద్ర,రాష్ట్రాలు ఇంకా పూర్తిస్థాయిలో కృషి చేయడం లేదు. గ్రామాల వారీగా అక్షరాస్యతకు కృషి చేయడం లేదు. నవంబర్ 17, 1965 సంవత్సరంలో యునెస్కో సభ్యదేశాల విద్యాశాఖ మంత్రుల మహాసభ అనంతరం అక్షరాస్యత దినోత్సవాన్ని ప్రకటించగా 1966 నుండి జరుపుకుంటున్నాం. అక్షరాస్యత అంటే సాంప్రదాయకంగా భాషను ఉపయోగించేందుకు అవసరమైన చదవటం, రాయటం, వినటం, మాట్లాడటం అనే నాలుగు ప్రాథమికాంశాలు తెలుసుకోవటాన్నే అక్షరాస్యత అనవచ్చు. అయితే మనిషి దైనందిన జీవితంలో ఈ రాయడం, చదవటం మాత్రమే అక్షరాస్యత అనేది కాదనీ, అక్షరాస్యత అంటే మనిషి గౌరవం, అవకాశాలు, అభివృద్ధి గురించి చెప్పడమే నిజమైన అక్షరాస్యత అని కొంతమంది పెద్దలు చెబుతుంటారు. ఉన్నతమైన జీవనానికి ప్రపంచం అన్నిరంగాల్లో ముందుకు సాగేందుకు విద్య, విజ్ఞానం ఎంతో అవసరం. అయితే ప్రపంచంలో కొన్ని దేశాలు వెనుకబడి ఉండడానికి నిరక్షరాస్యత ముఖ్యకారణం. అలా వెనకబడిన దేశాలను ముందుకు తీసుకురావడానికే అక్షరాస్యతను శాతాన్ని పెంచాలి. ఇది పిల్లల్లోనే కాకుండా వయోజన విద్య మీద కూడా కేంద్రీకరించబడింది. ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న ఇతర దేశాలతో పోలిస్తే అక్షరాస్యత




విషయంలో భారతదేశం అగాధంలో వున్నట్లే చెప్పవచ్చు. ఈ మాత్రమైనా మనదేశ అక్షరాస్యత ఉందంటే దానిక్కారణం కొన్ని రాష్ట్రాలు అక్షరాస్యతను సాధించటంలో ముందుం డటం తప్ప మరోటి కాదు. అనేక రాష్ట్రాలు సగటు అక్షరాస్యతా శాతానికి దూరంగా ఉన్న విషయం తెలిసిందే. మొత్తం మీద ప్రపంచ నిరక్షరాస్యుల్లో సగం మంది మనదేశంలోనే ఉండటం విచారకరం. గతంలో వయోజన విద్యకు ప్రాధాన్య ఇచ్చేవారు. ఈ మధ్య అది కనిపించడం లేదు. ప్రతి ఒక్కరిని అక్షరాస్యులను చేయాలన్న సంకల్పం యేరకు గ్రామస్థాయిలో సర్వేచేసి పిల్లలను బలవంతంగా స్కూళ్లకు చేర్చారు. అలాగే పనిప్రదేశాల్లో బాలకార్మికులను లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. ఏకోపాధ్యాయ పాఠశాలలన పెంచి ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా, కేవలం అక్షరజ్ఞానం కలిగించేలా చూడాలి. ఏటా ఉత్సవాలు జరపడంతో పాటు చేస్తున్న కృషికి అనుగుణంగా అక్షరాస్యత పెరిగిందా లేదా అన్నది బేరీజు వేసుకోవాలి.స్థిరమైన ఆర్థికాభి వృద్ధి సాధించాలంటే దేశంలో 80 శాతం అక్షరాస్యత సాధిం చాల్సిన అవసరం ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన 79ఏళ్లు గడుస్తున్నా సంపూర్ణ అక్షరాస్యతను సాధించలేదు. అందరూ చదివినప్పుడే గ్రామాభివృద్ధి జరుగుతుంది. ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న ఇతర దేశాలతో పోలిస్తే అక్షరాస్యత విషయంలో భారతదేశం అగాధంలో వున్నట్లే చెప్పవచ్చు.ఈ మాత్రమైనా మనదేశ అక్షరాస్యత ఉందంటే దానిక్కారణం కొన్ని రాష్ట్రాలు అక్షరాస్యతను సాధించటంలో ముందుండటం తప్ప మరోటి కాదు. ప్రపంచ నిరక్షరాస్యు ల్లో సగం మంది మనదేశంలోనే ఉండటం విచారకరం. స్థిరమైన ఆర్థికాభివృద్ధి సాధించాలంటే దేశంలో 80 శాతం అక్షరాస్యత సాధించాల్సిన అవసరం ఉంది. ప్రధానగా విద్యారంగం పట్ల కేంద్ర, రాష్ట్రాలు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తూ కేటాయింపును తగ్గించే స్తున్నాయి. జనాభాకు అనుగుణంగా విద్యారంగ అభివృద్ధి జరగడం లేదు. విద్యారంగంలో విప్లవం అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నా..మార్పులు మాత్రం కానరావడం లేదు. ఎందుకనో పాలకులు ఎవరు అధికారంలో ఉన్నా ఈ రంగంపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫీజుల దోపిడీపై గళమెత్తు తున్నా పట్టించుకోవడం లేదు.కార్పోరేట్ స్కూళ్ల పేరుతో చేస్తున్న దోపిడీ అంతాఇంతా కాదు. తెలంగాణలో కెజి టూ పిజి విద్యకు ప్రణాళిక పట్టాలకెక్కడం లేదు. ఎపిలో జగనన్న విద్యా కానుక తప్ప స్కూళ్ల బలోపేతం జరగలేదు. ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల్లో చదివిన వారు మత్రమే టాపర్స్‌గా నిలుస్తున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో గమనించాలి. దీనివెనక ఏదైనా గూడుపుఠాణి ఉందా అన్నది బయటపెట్టాలి. ప్రభుత్వ రంగంలో ప్రాథమిక విద్యకు బలమైన పునాదులు పడాలి. అలాగేకార్పోరేట్ దోపిడీని అరికటటాలి. అప్పుడే విద్యారంగం విస్తృతం కాగలదు. సామాన్యుడి నుంచి, రాజకీయనాయకుల, అధికారుల పిల్లలంతా ఒకే విద్యావిధానంలో చదవాలన్న ఆకాంక్ష అమలు కావడం లేదు. విద్యాభివృద్దిలో కులరహిత హాస్టళ్లు ఉండకూడదు. కామన్ ఎడ్యుకేషన్ అన్నది సమాజాంలో అంతరాలను తొలగిస్తుంది. అది ఎల్‌కెజి నుంచే పిల్లల్లో భేదభావాలు లేకుండా చేస్తుంది. ఇప్పుడున్న స్కూళ్లను చూస్తుంటే ఆర్థికస్థాయిని బట్టి నడుపుతున్నారు. అయితే ఈ ప్రతిపాదన పరిశీలనలో ఉండగానే గురుకులాలు, ఉర్దూమీడియం స్కూళ్లు ప్రారంభించడం, అనేక హాస్టళ్లను కొత్తగా చేప్టటడం వల్ల సమగ్ర విద్యాపథకం అటకెక్కిందనే భావించాలి. సమగ్రమైన విద్యతో పాటు, విద్యార్థి అన్ని రంగాల్లో రాటుదేలేలా విద్యా సంస్కరణలు రావాలి. ప్రతి ఒక్కరూ చదవడం,రాయడం లక్ష్యంగా ముందుకు సాగాలి. కనీసం పేపర్ చదవగలిగేలా చేయాలి. ఇంటర్‌నెట్ విస్తృతి పెరిగినా ప్రభుత్వ ప్రోత్సాహం దక్కడం లేదు. అయితే గతంతో పోలిస్తే విద్యారంగం లో అనేక విప్లవాత్మక మార్పులు కనిపిస్తున్నాయి. గురుకులాల ఏర్పాటు వల్ల సామాన్యులకు నాణ్యమైన ఉచిత విద్య అందుబాటులోకి వచ్చింది. దానిని కాదనలేం. అన్ని రంగాల్లో విద్యార్థులు విజయాలు సాధించేలా మన విద్యారంగాన్ని తీర్చిదిద్దుకోవాలి. విద్యారంగానికి ప్రభుత్వం కూడా అధిక బడ్జెట్ కేటాయింపులు చేసి వివిధ రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలి. గురుకుల విద్యాలయాలు పెరిగాయి. ఒక్కొక్క విద్యార్థిపై ఏటా ఒక లక్ష రూపాయలు వెచ్చిస్తున్నారు. పేదపిల్లలకు కార్పోరేట్ విద్యాసంస్థలను తలదన్నే విధంగా చదువు, సౌలభ్యాలు, మౌలిక వసతులు లభిస్తున్నాయి. చదువుకుంటే నిరుద్యోగిగా మిగిలిపోతున్న ప్రస్తుత తరుణంలో ఉపాధికి తగ్గ చదువు దక్కేలా చేయాలి.చిత్తశుద్ధి ఉంటే తప్ప విద్యారంగాన్ని మార్చలేం. అందరికీ విద్య అన్నది ప్రాథమిక హక్కుగా ఉన్నా, ఆచరణలో సాధ్యం కావడంలేదు. దీనిని ఆచరణలోకి తీసుకుని వచ్చేలా చర్యలు తీసుకుంటే తప్ప సంపూర్ణ అక్షరాస్యత సాధ్యం కాదు.

(ఆధ్యాత్మిక చింతన )

## శాంతియుత వాతావరణం శ్రీరామరక్ష !

**తిరుమల,ఆగస్ట్8( వెలుతురు):**
కుటుంబాల సముదాయమే సమాజం. కుటుంబసభ్యుల సత్ప్రవర్తన సమాజానికి



శ్రీరామరక్ష. ఇంటి యజమాని ధర్మపరుడైతే సంతానం అదే బాటలో నడుస్తుంది. గృహస్థుడి వ్యక్తిత్వమే గృహానికి ఆలంబన. గృహిణి సహనశీలతే ఇంటి సౌభాగ్యం. ఇటుకలతో కట్టినంత మాత్రాన ఇల్లు ఇల్లు కాదు. సత్యం, ధర్మం పునాదులపై ఇల్లు నిలబడాలి. ఆప్యాయతానురాగాల గోడలుండాలి. దయ, శాంతం ఇంటికి అలంకారాలు కావాలి. శుభ కార్యాచరణ, పరోపకారత్వం కుటుంబసభ్యుల జీవనరాగం కావాలి. విద్యాబుద్ధులు నేర్చుకుంటున్న పిల్లలతో ఇల్లు కళకళలాడాలి. వృద్ధులను ఆదరించే గృహాలలో సుఖశాంతులు వెల్లివిరుస్తాయి. భగవన్నామస్మరణతో అలరారే గృహాల నుంచి వెలువడే ఆధ్యాత్మిక సంపద సమాజాన్ని పావనం చేస్తుంది. అలాంటి సమాజమే దేశానికి అవసరం. ప్రతి ఒక్కరూ తమవంతుగా ధర్మబద్ధులుగా ఉండాల్సిన అసవరం ఉంది. అప్పుడే సమాజంలో శాంతి సాధ్యం అవుతుంది. ఆవు తనకు కట్టిన పలుపుతాడు తెంచుకొని వెళ్ళిపోవాలనుకుని అటు, ఇటు చుట్టూ తిరుగుతుంది. చివరకు తన పరిధి తాను తెలుసుకుని చతికిలపడుతుంది. మన నిస్సహాయతను మనం తెలుసుకోవాలి. అదే సమయంలో మనల్ని ఇలా ఉంచినవాడి గొప్పదనాన్ని గ్రహించాలి. ఎవరిమీదో కోపం వస్తుంది. ఎందుకో కోపం వస్తుంది. పారిపోవాలని అనిపిస్తుంది. తాళ్లతో కట్టి బంధించరెవరూ! అయినా వెళ్ళలేం. ఎందుకు, ఎవరు మనల్ని ఆపుతున్నారో తెలియదు.చూసిన ముఖాలే చూస్తూ, ఆడిన మాటలే ఆడుతూ, అదే తిండి తింటూ, నిద్రపోతూ తెల్లవారి లేచి మరో కొత్త సూర్యుడి కోసం ఎదురు చూస్తాం. ఇదే బంధం. మౌలికంగా మనిషి బతకడంలోనే బంధం ఉంది. అందం ఉంది. బంధాలు అందంగా ఉంటాయి. అవి ఇనుప గొలుసులైతేనేం, బంగారు గొలుసులైతేనేం- బంధాలు బయటకు కనిపించవు. తల్లి వెంట బిడ్డ, బిడ్డ వెంట తల్లి... ఆ బిడ్డ ఎదిగి తల్లి... అలా అందరూ కలిసి కుటుంబం. ఈ కుటుంబాలన్నీ ఈశ్వరుడివే.పరిస్థితులు అనుకూలంగా లేనప్పుడు మనసు వైరాగ్యానికి గురి అయినప్పుడు తట్టా బుట్టా సర్దుకుని ఎక్కడికైనా వెళ్ళిపోదాం అనిపిస్తుంది. కానీ, అంతలోనే ఆగిపోవాలి అనిపిస్తుంది. కనపడకుండాఆపేదెవరని ఆలోచిస్తే- మనవాళ్లే కాదు... మనమధ్యలో ఉండే బంధమే అనిపిస్తుంది.

## యూరియా కోసం రైతుల పాట్లు

**అన్నమయ్య,సెప్టెంబర్8( వెలుతురు):**
అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట మండలంలో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యూరియా కోసం క్యూలో పడిగాపులు కాస్తున్నారు. ప్రభుత్వం తీరును తీవ్రంగా నిరసించారు. ప్రభుత్వం యూరియా కొరత లేదని చెబుతున్నారు గాని యూరియా కొరతతో మొక్కజొన్న, వరి నాటిన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు- రైతుల తెలిపారు. చాలీచాలని యూరియా వస్తుండడంతో కనీసం రైతులకు తెలిసే లోపల అయిపోవడం ఎటువంటి సమాచారం కానీ మండల ఏవో తెలపకపోవడంతో రైతులకు కందులు వచ్చిన విషయం కూడా తెలియదని పలువురు రైతులు తెలిపారు. యూరియా విషయంలో ప్రభుత్వం విఫలమైందని ఉన్నతాధికారుల సైతం కొరత లేదని తెలపడం ఆశపరంగా ఉందని పలువు రైతులు తెలిపారు.

# రాహుల్ గాంధీ "సామాజిక న్యాయం" నినాదమా..? నిజమైన చిత్తశుద్ధా..?

*"రాహుల్ గాంధీ ఇటీవల కాలంలో "సామాజిక న్యాయం" అనే నినాదాన్ని బలంగా వినిపిస్తున్నాడు. దేశవ్యాప్తంగా పాదయాత్రలు చేస్తూ ప్రజలతో మమేకమవుతూ, ముఖ్యంగా వెనుకబడిన వర్గాల సమస్యలను వెలికి తీస్తానని చెబుతున్నాడు. కానీ ప్రజలు, ముఖ్యంగా బీసీ సమాజం అడుగుతున్న ప్రశ్న మాత్రం మరింత బలంగా మారుతోంది. మీ సామాజిక న్యాయం నినాదం నిజంగా చిత్తశుద్ధితోనా? లేక ఎన్నికల ప్రయోజనాల కోసమా? రాహుల్ గాంధీ రోడ్ల మీద ప్రజలతో మాట్లాడుతూ బీసీల పేర్లు ప్రస్తావించడం, వారికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం ఒక విషయం. కానీ అదే మాటలను పార్లమెంట్‌లో బలంగా వినిపించడం, రాజ్యాంగ బలంతో అమలు చేయించడం మరో విషయం. ఈ రెండవ దశలో రాహుల్ గాంధీ కనిపించకపోవడం బీసీలలో అనుమానాలను పెంచుతోంది.*

భారతదేశంలో బీసీల సంఖ్య జనాభాలో సగానికి పైగా ఉంటుంది. సర్వేల ప్రకారం కనీసం 52 శాతం నుంచి 55 శాతం వరకు జనాభా బీసీలదే. ఓట్ల పరంగా చూసినా, రాజకీయ ప్రభావం పరంగా చూసినా వారు కీలక పాత్రధారులు. కానీ ఆశ్చర్యకరంగా, ఈ వరకు వారికి తగిన రాజకీయ గౌరవం దక్కలేదు. బీసీల కోసం బలమైన చట్టాలు, నిర్ణయాలు పార్లమెంట్‌లో ఆమోదించబడ్డ ఉదాహరణలు చాలా అరుదు. కాంగ్రెస్ పార్టీ దాదాపు ఆరు దశాబ్దాలకు పైగా ఈ దేశాన్ని పాలించింది. కానీ ఆ కాలంలో బీసీల కోసం ఒక ప్రత్యేకమైన, సుస్థిరమైన బిల్లును తీసుకురావడంలో విఫలమైంది. రిజర్వేషన్లను కాపాడేలా తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చే ప్రయత్నం చేయడంలో వెనకబడి పోయింది. ఇది బీసీలలో పెద్ద ఆవేదనగా మారింది.



ఇప్పటి రోజుల్లో రాహుల్ గాంధీ రోడ్ల మీద "రాజ్యాంగాన్ని కాపాడాలి, సామాజిక న్యాయం జరగాలి" అని తరచుగా చెబుతున్నాడు. కానీ అదే విషయాన్ని పార్లమెంట్‌లో బలంగా ఎందుకు చెబలేకపోతున్నాడు ఉదాహరణకు తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన కామారెడ్డిలో బహిరంగ సభలో మాట్లాడుతూ "కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తాం" అని ప్రకటించాడు. నిజంగా అధికారంలోకి వచ్చిన తర్వాత అసెంబ్లీలో బిల్లును కూడా ఆమోదించారు. కానీ ఆ బిల్లును రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్పించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయడంలో మాత్రం ఒక్క అడుగు కూడా వేయలేదు. రాష్ట్ర అసెంబ్లీలో బిల్లు ఆమోదం ఒక దశ మాత్రమే. దానిని రాజ్యాంగ పరిరక్షణలోకి తేవడం అత్యవసరం. కానీ ఆ పని జరగకపోవడంతో బీసీలు కాంగ్రెస్ చిత్తశుద్ధిని సందేహిస్తున్నాయి.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో బీసీల కోసం ఒకరోజు దీక్ష చేశారు. అది కేవలం తెలంగాణ బీసీలకే కాకుండా దేశవ్యాప్తంగా బీసీల సమస్యలను ప్రతిబింబించింది. అలాంటి సమయంలో జాతీయ నాయకుడిగా రాహుల్ గాంధీ ఆయన పక్కనే ఉండాల్సింది. కానీ ఆయన గైర్హాజరు కావడం "బీసీల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఎక్కడుంది?" అనే ప్రశ్నను మరింత బలంగా నిలబెట్టింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్యమంత్రి బీసీల కోసం నిరసన చేస్తున్నప్పుడు జాతీయ నాయకుడు దూరంగా ఉండటమే బీసీలలో అసంతృప్తిని పెంచింది.

భారతదేశంలో ఉన్న అత్యున్నత పదవులు ఇప్పటి వరకు ఎక్కువగా ఎలైట్ వర్గాలకే పరిమితం అయ్యాయి. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని వంటి పదవుల్లో ఒక బీసీకి కూడా స్థానం దక్కలేదు. కాంగ్రెస్ పార్టీ ఇన్ని దశాబ్దాల పాటు అధికారంలో ఉన్నప్పటికీ ఒక బీసీని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా కూడా నిలబెట్టలేదు. ఇది బీసీ సమాజంలో గాయాన్ని మరింతగా ముద్ర వేసింది. మీరు మాటల్లో సామాజిక న్యాయం అంటారు, కానీ పదవుల్లో ఆ న్యాయం ఎందుకు కనబడదు అని వారు ప్రశ్నిస్తున్నారు.

రాహుల్ గాంధీ బీసీలకు ఇచ్చే హామీలు, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అమలవుతున్నాయా అన్నది ప్రజలు పరిశీలిస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి దాదాపు ఇరువై నెలలు పూర్తయ్యాయి. ఈ కాలంలో బీసీల కోసం ఏం జరిగిందని అడిగితే స్పష్టమైన సమాధానం లేదు. బీసీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించామని చెప్పారు కానీ అవి పూర్తిగా ఖర్చయ్యాయా అన్న సందేహం ఉంది. కార్పొరేషన్లలో పదవులు అన్నీ భర్తీ అయ్యాయా? సేవా కులాలు, ఉత్పత్తి కులాలకు సరైన సహాయం అందిందా? ఇవన్నీ ఇంకా సమాధానం లేని ప్రశ్నలుగానే ఉన్నాయి. ఇంత కాలం పాలన సాగినా బీసీల జీవన ప్రమాణాల్లో గణనీయమైన మార్పు కనబడకపోవడంతో కాంగ్రెస్ నిజంగా బీసీలను గుర్తిస్తున్నదా అనే అనుమానం కలుగుతోంది.

బీసీలు ఒక పెద్ద ఆశతో కాంగ్రెస్ వైపు చూశారు. రాహుల్ గాంధీ చెప్పిన మాటలు, ఇచ్చిన హామీలు నెరవేరతాయని వారు నమ్మారు. కానీ ఇప్పుడు ఆ నమ్మకం కుంగిపోతోంది. కార్పొరేషన్ల నిధులు అరకొరకగా ఖర్చు చేయడం, పదవులు అరకొరకగా ఇవ్వడం, ఉపాధి రుణాలు, పరిశ్రమల విధానాల్లో బీసీలకు ప్రాధాన్యం లేకపోవడం – ఇవన్నీ బీసీలను నిరాశలో ముంచుతున్నాయి. ఒకవేళ నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికీ కొంత ఫలితం కనబడేది.

ఇంకో ప్రధాన అంశం ఏమిటంటే, రాహుల్ గాంధీకి జాతీయ నాయకుడిగా ఒక బాధ్యత ఉంది. ఆయన కేవలం రోడ్ల మీద పాదయాత్రలు చేయడం, సభల్లో ప్రసంగాలు ఇవ్వడం మాత్రమే కాదు. కాంగ్రెస్ పార్టీ పాలిస్తున్న రాష్ట్రాల్లో బీసీలకు ఇచ్చిన హామీలు అమలవుతున్నాయా లేదా అన్నది ఆయన గమనించాలి. తెలంగాణలో రిజర్వేషన్ బిల్లు కేంద్రంలో అగ్నిపరీక్ష ఎదుర్కొంటున్నప్పుడు ఆ బిల్లును అమలు చేయించే వరకు ఆయన కృషి చేయాలి. రాష్ట్రాల్లో బీసీ బడ్జెట్ నిజంగా ఖర్చవుతోందా లేదా అని ఆయన ప్రశ్నించాలి. కానీ ఆయన ఆ పాత్రలో కనబడకపోవడం మరోసారి బీసీలలో అనుమానం పెంచుతోంది.

రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ తరచుగా "రాజ్యాంగాన్ని కాపాడాలి" అని చెబుతున్నాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 నుండి 21 వరకు సమానత్వ హక్కులు, స్వేచ్ఛ హక్కులు, జీవన హక్కులు ఉన్నప్పటికీ బీసీలకు అవి పూర్తిగా దక్కుతున్నాయా అన్నది పరిశీలించాలి. సమానత్వం అన్న పదం పుస్తకాలలో ఉండటం సరిపోదు. అది రాజకీయాల్లో, అధికార పదవుల్లో, నిర్ణయాలలో ప్రతిబింబించాలి. కానీ ఇప్పటి వరకు బీసీలు ఆ అనుభవం పొందలేకపోయారు.

ప్రజాస్వామ్యం కాపాడాలంటే రాహుల్ గాంధీ నిజంగా పార్లమెంట్‌లో బీసీల కోసం నిలదీయాలి. ఒకరోజు అయినా బీసీలకు మద్దతుగా స్పష్టమైన బిల్లు ప్రవేశపెట్టాలి. లేకుంటే ఆయన నినాదాలు ఎన్నికల మసాలాగా మారిపోతాయి. తెలంగాణ బీసీలు కూడా ఇప్పుడు అదే ప్రశ్నిస్తున్నారు. మీరు కామారెడ్డిలో రిజర్వేషన్లు ఇస్తామని చెప్పారు, అసెంబ్లీలో బిల్లు పెట్టారు, కానీ ఢిల్లీలో ఒత్తిడి ఎందుకు చేయలేకపోతున్నారు? రేవంత్ రెడ్డి దీక్షలో ఎందుకు పాల్గొనలేదు? కాంగ్రెస్ పార్టీ ఇరువై నెలల పాలనలో బీసీల కోసం ఒక పెద్ద అడుగు ఎందుకు వేయలేదు?

మొత్తానికి రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ బీసీల పట్ల చూపుతున్న వైఖరి ఎన్నికల నినాదాల వరకే పరిమితమైందన్న భావన బలపడుతోంది. బీసీ సమాజం ఇన్ని ప్రశ్నలు అడుగుతోంది. నిజంగా బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికీ ఆలస్యం చేయకుండా పార్లమెంట్‌లో బీసీ బిల్లును ప్రవేశపెట్టాలి, రాష్ట్రాల్లో హామీల అమలును నిర్ధారించాలి, బీసీలకు గౌరవప్రదమైన పదవులు ఇవ్వాలి. లేకపోతే బీసీలు కాంగ్రెస్ మాటలను కేవలం ఓట్ల కోసం వేసిన జాలరుగా భావించి దూరమవుతారు. రాహుల్ గాంధీకి ఇప్పటికీ అవకాశం ఉంది – తన చిత్తశుద్ధిని నిరూపించుకోవడానికి. కానీ ఆ నిర్ణయం ఆయన మీదే ఆధారపడి ఉంది.



మన్నారం నాగరాజు

## దేశ వ్యాప్తంగా ఉన్న పెప్సి, కోకాకోలా వంటి అమెరికన్ శీతల పానీయాలు మరియు ఇతర అమెరికా ఉత్పత్తులను బహిష్కరించాలి.

### - బీసీ నేత జాజుల లింగంగౌడ్ విజ్ఞప్తి



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 08:** అమెరికా ప్రభుత్వం భారతీయ పౌరులను చులకనగా చూడడమే కాకుండా భారతీయులంటేనే చిన్న చూపు చూస్తూ అడుగడుగునా ఆంక్షలు విధిస్తూ అవమానకరంగా చూడడం పట్ల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ భారతీయులంటేనే అమెరికా ప్రభుత్వం చిన్న చూపు చూడడమే కాకుండా భారతీయ వస్తువులపై 50 శాతం సుంకం విధించడమేమిటనీ దీనిని వ్యతిరేకిస్తూ అమెరికన్ కంపెనీలకు చెందిన పెప్సీ,కోకాకోలా నిషేధించి వాటికి బదులుగా దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించాలని జాజుల కోరారు.

## మోడీ నిర్ణయం పత్తి రైతుకు శాపం



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 08:** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు పత్తి రైతుకు తీవ్రంగా నష్టం చేస్తున్నాయని కాంగ్రెస్ నాయకుడు ఏఐసీసీ నేషనల్ కాంగ్రెస్ నాయకులు సుమాన్ మహమ్మద్ అన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అమెరికా పత్తిపై 11% దిగుమతి సుంకాన్ని రద్దు చేసిన మోడీ ప్రభుత్వ నిర్ణయంతో ఇక్కడి రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి తలెత్తుతుందని అన్నారు. ముఖ్యంగా తెలంగాణ, విదర్భ,మరాఠా,గుజరాత్,పంజాబ్ రైతులకు నేరుగా ద్రోహం చేస్తుందని విమర్శించారు పత్తి ఉత్పత్తికి పదివేలకు పైగా ఖర్చు అవుతుండగా కనీస మద్దతు ధర 7,710 నిర్ణయించడం ఏమిటని ప్రశ్నించారు.దీంతో రైతులు నేరుగా 2,365 రూపాయలు నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు.ఇలాంటి నిర్ణయంతో దేశవ్యాప్తంగా 18,850 కోట్ల మేర రైతులు నష్టపోతారని అన్నారు. ఇలా నష్టపోయిన రైతులు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగి చివరకు ఏమీ చేసేది లేక ఆత్మహత్యలే శరణ్యంగా భావించే ప్రమాదం ఉందని అన్నారు.ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని రైతులను కాపాడాలని డిమాండ్ చేశారు.ఇందుకోసం విదేశీ పత్తిపై 11% దిగుమతి సుంకాన్ని పునరుద్ధరించాలని, కనీస మద్దతు ధరను పెంచాలని, బలహీన ప్రాంతాలలో రైతులకు రుణమాఫీ చేయడంతో పాటు రక్షణ ప్యాకేజీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## దీపికా క్యాటరింగ్ చైర్మన్ శ్రీనివాస్ని సన్మానించిన జిల్లా గణేష్ నేత...



**కూకట్ పల్లి సెప్టెంబర్ 8 వెలుతురు:** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో మహంకాళి నగర్ నివాసి మాధారపు శ్రీనివాస్ ప్రముఖ ఛానల్ రాజ్ న్యూస్ అద్వర్యంలో వివిధ రంగాల వారికి అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా బెస్ట్ క్యాటరింగ్ స్వర్విస్ అచీవ్మెంట్ అవార్డ్ శ్రీ దీపికా క్యాటరింగ్ అధినేత శ్రీనివాస్ దక్కించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ ని జిల్లా గణేష్ నేత ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ రాజ్ న్యూస్ వివిధ రంగాల వారీగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రల వారిగా క్రుడికరించి ఆ రంగంలో నైపుణ్యం కలిగిన సంస్థలకు అవార్డులు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి రాష్ట్ర మంత్రి సితక్క ఆధ్వర్యంలో అవార్డు అందుకున్న శ్రీ దీపికా క్యాటరింగ్ అధినేతకు శుభాకాంక్షలు తెలిపారు. క్యాటరింగ్ సర్వీస్ అనేది మాములు విషయం కాదని క్వాంటిటి క్వాలిటీ, టైమింగ్ పక్కాగా పాటించిన వారికి మాత్రమే ఇలాంటి అవార్డుకు అర్హులు ఇలాంటి అవార్డులు శ్రీనివాస్ మరెన్నో అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రమేష్, సూరిబాబు, శ్రీనివర్, రాజ్ న్యూస్ రిపోర్టర్ దామోదర్ రెడ్డి, దీపికా క్యాటరింగ్ సిబ్బంది, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికలో తొలి ఓటు వేయనున్న మోడీ



**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 8( వెలుతురు):** ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ఉప రాష్ట్రపతి ఎన్నిక మంగళవారం నాడు జరగనుంది. ఈ ఎన్నికలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తొలి ఓటు వేయనున్నారు. పంజాబ్, హర్యానా ఎంపీలతో కలిసి ప్రధాని తన ఓటు- హక్కును వినియోగించుకుంటారని పార్టీ వర్గాలు తెలిపాయి. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు, రామ్మోహన్ నాయుడు, శివసేన ఎంపీ శ్రీకాంత్ షిండేలను ఉప రాష్ట్రపతి ఎన్నికలకు ఎలక్షన్ ఏజెంట్లుగా నియమించారు. మంగళవారం ఉదయం ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనున్న నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎన్డీయే ఎంపీలకు సోమవారం రాత్రి డిన్నర్ ఇచ్చారు. ఓటింగ్ సందర్భంగా ఎంపీల మధ్య పూర్తి సమన్వయం, ఐక్యతకు ఈ తరహా విందు సమావేశాలు ఎంతో ఉపకరిస్తుంటాయని ఎన్డీయే సీనియర్ నేత ఒకరు తెలిపారు. తమ ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్కు ఎన్డీయే భాగస్వాముల నుంచి పూర్తి మద్దతు ఉందని చెప్పారు.

## తెలంగాణ ధిక్కార స్వరం ప్రజా కవి కాళోజి ప్రజా కవిత

### - ప్రశ్నించే గళం కాళోజి కలం



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 08:** తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ, తెలంగాణ సాహిత్య అకాడమీ, తెలుగు భాష చైతన్య సమితి ,నక్క వెంకటమ్మ యాదవ్ నక్క యాదగిరి స్వామి యాదవ్ ఎడ్యుకేషనల్ %ఁ% స్పోర్ట్స్ ఫౌండేషన్ గోల్కొండ సాహితి కళా సమితి, పాలడుగు నాగయ్య కళా పీఠం, కుసుమ ధర్మ కళా పీఠం, సంయుక్త ఆధ్వర్యంలో ప్రజాకవి కాళోజి నారాయణరావు గారి జయంతి సభ రవీంద్రభారతిలో ఘనంగా జరిగింది సభాధ్యక్షతన రామకృష్ణ చంద్రమౌళి ఆధ్వర్యంలో ముఖ్యఅతిథి డాక్టర్ నందిని సిద్ధారెడ్డి తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షులు పాల్గొని మాట్లాడుతూ ఒక ధిక్కారస్వరాన్ని నిర్భయంగా ఎలుగెత్తి చాటిన వ్యక్తి కాళోజి అని పీవీ నరసింహారావు గారితోటి సన్నిహిత సాహితీ సంబంధాన్ని కొనసాగించి తెలంగాణలో ప్రశ్న వెయ్యగలిగినటువంటి ఆలోచను ఈనాటి కవులకు దిక్సూచిగా ఉన్నారని ప్రశ్నించడంలో మొత్తం తెలుగు సమాజానికి ప్రతీకని కొనియాడారు. కాళోజి కవిత్వం ప్రజల భాషలో ప్రజాజీవితాలను ఎత్తి పట్టి రాశారు. కాళోజీ కవిత్వాన్ని కాళోజీని తెలంగాణ సమాజం ఎల్లకాలం గుర్తించుకుంటుందని చెప్పారు. తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి నామోజు బాలా చారి మాట్లాడుతూ కాళోజీ జయంతిని తెలంగాణ భాష దినోత్సవం గా తెలంగాణ ప్రజలు ఘనంగా నిర్వహించుకోవాలని ప్రతివ్యక్తి సెల్ ఫోన్ ని పక్కకు పెట్టి హస్తభూషణంగా పుస్తకాన్ని చేపట్టాలని యావత్ ప్రపంచాన్ని కోరాడు. కార్యక్రమ నిర్వహణ సూత్రధారి బడే సాబ్ మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న ప్రముఖుల జయంతి ఉత్సవాలు నిర్వహించడానికి మా సంస్థలు ఎల్లవేళలా ముందు ఉంటాయని పేర్కొన్నారు. కాళోజి జయంతిని పురస్కరించుకొని కవి సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మీయ అతిథులుగా అర్ధచంద్ర ప్రకాష్ రెడ్డి. గంటా మనోహర్ రెడ్డి, పి వి పి అంజని కుమారి, డాక్టర్ రాధా కుసుమ, పాలడుగు సరోజినీ దేవి, గజవెల్లి సత్యనారాయణ స్వామి, డాక్టర్ ఎడ్ల కల్లేష్ జగన్, మండల గురునాథం తెలుగు రాష్ట్రాలలోని ప్రముఖ కవులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం బీసీ కులగణన చేపట్టి తెలంగాణ ప్రజా ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచింది

### - టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...



**కూకట్ పల్లి సెప్టెంబర్ 8 వెలుతురు:** టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సోమవారం గాంధీభవన్ లో టిపిసిసి విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్యేలు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం లు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో బిసి డిక్లరేషన్ లోని అంశాలను ప్రభుత్వ అమలు చేస్తుండడం, టిపిసిసి చీఫ్ గా మహేష్ కుమార్ గౌడ్ ఏడాది కాలం పూర్తయిన నేపథ్యంలో ఈ నెల 15న కామారెడ్డిలో టిపిసిసి ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ ఏర్పాట్లు జన సమీకరణ పై చర్చించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించిన మేరకు బీసీలకు 42% రిజర్వేషన్ల అమలుపై సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. రిజర్వేషన్ల అమలుపై అసెంబ్లీలో బిల్లు రూపొందించి పంపించినప్పటికీ.. ఆ బిల్లును ఆమోదించకుండా బిజెపి అడ్డుకోవాలని చూస్తుందన్నారు. వారి కపట నీతిని ప్రజల ముందు ఎండగడుతామన్నారు. అనంతరం ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పీసీసీ బాధ్యతలు స్వీకరించి ఒక సంవత్సరం విజయవంతంగా పూర్తిచేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. మహేష్ కుమార్ గౌడ్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేస్తున్నారు. వారి నాయకత్వంలో తెలంగాణ కాంగ్రెస్ బలంగా ముందుకు సాగుతుందనే నమ్మకం ఉంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ లు, పీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అధికార ప్రతినిధులు, ఉమ్మడి జిల్లాల ఇన్చార్జులు, అనుబంధ సంఘాల చైర్మన్లు, డిసిసి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## 9 నుంచి అఖిల భారత జైల్ డ్యూటీ మీట్ - 2025

### తెలంగాణ రాష్ట్ర జైళ్లు, సవరణ శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా ఐపిఎస్



**హైదరాబాద్, సెప్టెంబర్ 08 వెలుతురు:** తెలంగాణ జైలు మరియు సవరణాశాఖ ఆధ్వర్యంలో 7వ అఖిల భారత జైలు డ్యూటీ మీట్ - 2025 ఈ నెల సెప్టెంబర్ 9 నుండి 11 వరకు హైదరాబాదులోని ఆర్బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో జరగనుంది. దేశంలోని 21 రాష్ట్రాలు మరియు 3 కేంద్రపాలిత ప్రాంతాల నుండి వచ్చిన 1,300 మందికి పైగా జైలు సిబ్బంది (ఇందులో 184 మంది మహిళలు) పాల్గొని 36 విభాగాల్లో తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. వీటిలో ప్రథమ చికిత్స, వెల్ఫేర్ పథకాలు, క్విజ్, కంప్యూటర్ నైపుణ్యం వంటి వృత్తి సంబంధిత పోటీలు, అలాగే అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీ,




బాస్కెట్బాల్, కరాటే, క్రావ్ మాగా, సంగీతం, నృత్యం, చిత్రలేఖనం వంటి క్రీడలు, సాంస్కృతిక పోటీలు ఉంటాయి.(ఈ ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రం రెండవసారి ఆతిథ్యం ఇస్తోంది. 2015లో తొలిసారి నిర్వహించగా, 2022లో అహ్మదాబాద్లో జరిగిన 6వ జైలు డ్యూటీ మీట్లో తెలంగాణ రాష్ట్రం ఓవరాల్ చాంపియన్షిప్ సాధించింది. ఈసారి తొలిసారిగా ఆల్ ఇండియా టెక్నో ఎక్స్పో మరియు జైలు ఉత్పత్తుల ప్రదర్శన స్టాళ్లు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. సన్నాహక కార్యక్రమంలో భాగంగా, తెలంగాణ జైలు సవరణాశాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా, ఐపీఎస్ తెలంగాణ కాంటిజెంట్ జట్టు సభ్యులైన 84 మందికి క్రీడా కిట్లను పంపిణీ చేసి, జాతీయ స్థాయిలో క్రమశిక్షణతో ఆత్మవిశ్వాసంగా రాణించాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి శాఖ, బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ , డెవలప్మెంట్, న్యూఢిల్లీ మరియు కేంద్ర హోంమంత్రిత్వశాఖతో సమన్వయం చేసుకుంటూ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. 9వ తేదీన మంగళవారం ఉదయం 9:30 గంటలకు హిమాయత్ సాగర్ లోని పోలీస్ అకాడమిలో రాష్ట్ర గవర్నర్ జిస్టుదేవ్ వర్మ ముఖ్యఅతిథిగా పాల్గొని జైలు డ్యూటీ మీట్ ను ప్రారంభిస్తారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కె.రామక్రిష్ణారావు ఐఏఎస్, రాష్ట్ర హోంశాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రవి గుప్తా ఐపిఎస్, రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ ఐపిఎస్, తదితరులు పాల్గొంటారని తెలిపారు.

## తుమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణం


- **డీపీఆర్, ముసాయిదా ప్రతిపాదనలు సిద్ధం చేయాలి**
- **మహారాష్ట్రతో చర్చల కోసం షెడ్యూల్ ఖరారు**
- **అధికారులను ఆదేశించిన మంత్రి ఉత్తమ్**



**హైదరాబాద్,సెప్టెంబర్ 8( వెలుతురు):** తుమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి అన్నారు. తుమ్మిడిహట్టి కోసం సవరించిన డీపీఆర్, ముసాయిదా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, మహారాష్ట్రతో చర్చల కోసం షెడ్యూల్ ఖరారు చేయాలని అధికారులకు సూచించారు. నీటిపారుదలశాఖ అధికారులతో ఉత్తమ్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. బ్యారేజీల భద్రత, వినియోగాన్ని నిర్ధరించేందుకు వర్షాకాలం ముందే చర్యలు తీసుకుంటున్నట్లు- మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అన్ని ప్రాజెక్టుల్లో దశలవారీగా పూడికతీతకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఉత్తమ్ సూచించారు.సమ్మక్క-సారక్క ఆనకట్ట విషయంపై ఈ నెల 23న టీఏసీ సమావేం ఏర్పాటు చేయనున్నట్లు- తెలిపారు. నివేదిక సమర్పించడంతోపాటు- ఛత్తీస్గఢ్ నుంచి ఎన్వోసీ కోసం ప్రయత్నించాలని అధికారులకు సూచించారు. పీఎంకేఎస్వై పథకం ద్వారా నిధుల కోసం కేంద్రాన్ని సంప్రదించాలన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల పునరుద్ధరణలో ఎన్డీఎస్ఏ నివేదిక ప్రకారం ముందుకెళ్తామని అన్నారు. వరద తగ్గిన వెంటనే ఐఐటీ-లాంటి సంస్థలతో పరీక్షలు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. పాలమూరు, రంగారెడ్డి, జూరాల, కల్వకుర్తి ప్రాజెక్టులను ప్రాధాన్యంగా పరిగణించాలి. 4 ప్రాజెక్టుల భూ సేకరణ, పునరావాసం, అటవీ అనుమతులు, పెండింగ్ సమస్యలపై దృష్టి సారించాలి. డిండి, ఎస్ఎల్బీసీ, పెండ్లిపాక, నక్కలగండి, కొడంగల్-నారాయణపేట ప్రాజెక్టుల సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి. భూసేకరణ వేగవంతం చేయడంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి. దేవాదుల ప్రాజెక్టు 3, 6 ప్యాకేజీల పనులు వేగవంతం చేయాలి. తదుపరి కేబినెట్ సమావేశానికి పురోగతి నివేదిక సమర్పించాలి.మరోవైపు ఎస్-ఎల్బీసీ పనుల కోసం హెలిబోర్న్ సర్వే విషయంపై ఎన్జీఆర్ఐ, హిమాలయన్ హెలీ సర్వీసెస్, జేపీ అసోసియేట్స్ ప్రతినిధులతో మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి దృశ్యమాధ్యమ సమీక్ష నిర్వహించారు. ఎస్ఎల్బీసీ వద్ద 2 హెలిప్యాడ్లను సర్వే కోసం ఉపయోగించు కోవచ్చని అధికారులు తెలిపారు. డీజీసీఏ, ఇతర అనుమతుల పక్రియను వేగవంతం చేయాలని ఉత్తమ్ ఆదేశించారు. క్షేత్రస్థాయి అధ్యయనాలు కొనసాగించాలన్నారు.

## మర్రిగూడ మండల కేంద్రం నుండి (PHC ) ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను శివన్నగూడ గ్రామంలో ఏర్పాటు చేయుట గురించి

**- నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ని కలిసిన మర్రిగూడ మాజీ ఎంపీపీ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అనంత రాజు గౌడ్**



**నల్లగొండ జిల్లా వెలుతురు సెప్టెంబర్ 08:**
మర్రిగూడ మండల ప్రజల శ్రేయస్సు దృష్టిలో ఉంచుకొని గత రాష్ట్ర ప్రభుత్వం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని మంజూరు చేయడం జరిగింది, ఓపి పెరుగుతుండడంతో గత కొన్ని రోజుల క్రితం30 పడకల ఆసుపత్రిని 50 పడకలుగా పెంచుతూ జీవో జారీ చేయడం జరిగింది రెండు వైద్య కేంద్రాలు ఒకేచోట ఉండడం చట్ట విరుద్ధం అని భావించిన అప్పటి ప్రజాప్రతినిధులు అధికారులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శివన్న గూడ గ్రామానికి తరలించినట్లయితే పరిసర గ్రామాలైన ఖుదాబక్ష్ పల్లి, వెంకే పల్లి, చర్లగూడెం రాంరెడ్డి పల్లి, నర్సిరెడ్డి గూడెం, అంతంపేట, ఇందుర్తి, కొట్టాల, నామపురం, సరంపేట, లెంకలపల్లి గ్రామాలలో సుమారుగా 30 వేల మంది పేద ప్రజలకు వైద్య సదుపాయం అందుతుందనే ఉద్దేశంతో శివన్నగూడ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తీర్మానం చేశారు అప్పటి అధికారులు ఉత్తర్వులు జారీ జారీ చేశారు అంతలోనే ప్రభుత్వం మారడంతో ఇప్పటివరకు ఎలాంటి ఏర్పాట్లు చేయలేకపోయారు ఇప్పటికైనా పై విషయాన్ని పరిశీలించి వీలైనంత తొందరగా శివన్నగూడ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయగలరని మర్రిగూడ మాజీ ఎంపీపీ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అనంత రాజు గౌడ్ నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కి వినతి పత్రం అందజేయడం జరిగింది.

## సిపిఎం కార్యదర్శి సాదుల శ్రీనివాస్ కుటుంబానికి జేఏసీ చైర్మన్ డోలి, చిలువేరు సమ్మి గౌడ్ పరామర్శ



**మహబూబాబాద్ వెలుతురు సెప్టెంబర్ 08:**
మహబూబాబాద్ పట్టణానికి చెందిన సిపిఎం జిల్లా కార్యదర్శి, మహబూబాబాద్ మాజీ సర్పంచ్ సాదుల శ్రీనివాస్ మాతృమూర్తి సాదుల రామ నర్సమ్మ ఇటీవల అకాల మరణం చెందగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి రామ నర్సమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రగాఢ సానుభూతిని తెలిపి శ్రీనివాస్ కి మనోధైర్యాన్ని కల్పించారు మహబూబాబాద్ జేఏసీ చైర్మన్ డోలి సత్యనారాయణ మరియు కేసముద్రం కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్.. ఈ కార్యక్రమంలో ఏబీఎన్ నవాబ్,అశోక్, గుణగంటి మోహన్, చాగంటి శ్రీనివాస్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఎన్ ఎం కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఆర్ బి ఎస్ కే బృందం



**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 08:**
ఆర్ బి ఎస్ కే స్టాఫ్ వర్ధన్నపేట టీం ఏ లో పనిచేసే ఏఎన్ఎం గ్రేసమ్మ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందడంతో సోమవారం రోజున ఆర్ బి ఎస్ కే మెడికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ , ఆర్ బి ఎస్ కే ఫార్మసిస్ట్ అసోసియేషన్, ఆర్ బి ఎస్ కే ఏఎన్ఎం అసోసియేషన్ , డి ఈ ఐ సి స్టాఫ్ , ఆఫీసర్ ప్రసాద్ కలిసి వారి మృతురాలు కుటుంబానికి 104800/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆర్బీఎస్కే ప్రతినిధులు మాట్లాడుతూ నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఎలాంటి ఇన్సెంటివ్స్ గాని, రియంబర్స్మెంట్ గాని,హెల్త్ ఇన్సూరెన్సు కానీ,. కారుణ్య నియామకాలుగాని ఉండవన్నారు. అందుకే అసోసియేషన్ ఆధ్వర్యంలో తగిన సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్బీఎస్కే పనిచేసే ఉద్యోగుల గురించి గురించి ఆలోచించాలని, వారికి తగు సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్బీఎస్కే మెడికల్ ఆఫీసర్ అసోసియేషన్ చీఫ్ అడ్వైజర్ డాక్టర్ గుండా రవీందర్, డాక్టర్ నాగేశ్వరరావు మెడికల్ ఆఫీసర్ఆర్ బి ఎస్ కే వర్ధన్నపేట టీం బి. ఫార్మసిస్ట్ అసోసియేషన్ను బాధ్యురాలు డి స్వాతి , శివ ఏఎన్ఎం ఆర్బీఎస్కే బాధ్యురాలు ఎండి సమీనా తదితరులు పాల్గొన్నారు..

## ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం

**మునుగోడు, సెప్టెంబర్ 8 (వెలుతురు):**




విద్యా బోధనలో ఉత్తమ సేవలు చేసినందుకు ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు అందుకున్న మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ ఉపాధ్యాయురాలు వి అప్పర్ణ ను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకరి బిక్షం గౌడ్, ఉపాధ్యాయులను 2006- 07 పదవ తరగతి జిల్లా పరిషత్ హై స్కూల్ పూర్వ విద్యార్థులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ విద్యారంగంలో ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కంచర్ల సందీప్,దుబ్బ పురుషోత్తం,రెడ్డి మల్ల వెంకటేష్,పందుల రవిశంకర్,పందుల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# 'సర్వేపల్లి రాధాకృష్ణన్' అందరికీ ఆదర్శప్రాయులు

**- పద్మశ్రీ కొలకలూరి ఇనాక్**




**వెలుతురు, హైదరాబాద్ సెప్టెంబర్ 08 :**
ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ అందరికీ ఆదర్శప్రాయులని పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ చిక్కడపల్లి లోని శ్రీత్యాగరాయ గానసభ నందు సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా "ఆచార్య దేవోభవ" అనే అంశంపై కవిసమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కొలకలూరి ఇనాక్, సినీ దర్శకులు రేలంగి నరసిం హారావురావులు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ భారతరత్న సర్వేపల్లి రాధాకృష్ణన్ తత్వశాస్త్రంలో ఎన్నో గ్రంధాలు, వ్యాసాలు రచించారని కొనియాడారు. యూనివర్సిటీ విద్యా కమిషన్ అధ్యక్షులుగా, రష్యా రాయబారిగా సేవలందించారని తెలిపారు. ముందుగా డాక్టర్ కొండూరు హరినారాయణ రెడ్డికి " గురు ప్రపూర్ణ " అవార్డుతో సత్కరించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయ పుస్కారగ్రహీతలు దేవసాని కొండారెడ్డి, డాక్టర్ ఆమంచ అంజయ్య, మీసాల వజ్రమ్మ, దారా ప్రభావతి, ఇప్ప ఉమారాణి, గుదే సుబ్బారావు, నందికొండ చంద్రయ్య, కందనూరు మహేశ్వరయ్య, పి.వి.ఎస్.నారాయణరావు, ఎ.మధుసూదన్, కాసర్ల సరోజదేవి, నన్నపురాజు విజయశ్రీ, తిరుమల భారతి, డాక్టర్ బలిజేపల్లి నాగరత్నం, ఏడేళ్లి వేరేంద్ర రెడ్డి, కేతాసుధాకర్ రెడ్డి, డాక్టర్ ఎమ్.ఎస్.కె.షాలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మునగా రామమోహన్ రావు, కోలేటి దామోదర్, దైవజ్ఞశర్మ, ఎమ్.శాంతికు మారి, ఓరుగంటి కృష్ణవేణి, ఎన్.వేణు గోపాల శర్మ, డాక్టర్ ఎస్.రామచంద్రరావు, డాక్టర్ రాధ కుసుమ, సంస్థ నిర్వాహకులు మురళీమోహన్ రాజు, కవులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా కొరతను నివారించి, సకాలంలో అందించాలి

**సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ్మ,**



**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 08**
సిపిఐ పార్టీ, రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులకు యూరియా కొరతను నివారించాలని యం.ఆర్.వో ఆఫీసు ముందు నిరసన వ్యక్తం చేసి యం.ఆర్.వో కి మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ్మ, రైతు సంఘం నాయకులు ఎర్ర బిక్షపతి లు మాట్లాడుతూ గత పదిహేను రోజులుగా వర్షాలు కురుస్తూ పంటకి పురుగులు పట్టాయని, వాటి నివారణకు యూరియాను తగిన సమయంలో సరఫరా చేయకపోవటం మూలంగా పంట దిగుబడి తగ్గే అవకాశం ఉందని, తద్వారా రైతుల పెట్టుబడి కూడా చేతికి రాక రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఏవో కారణాలు చెప్తూ యూరియాను సకాలంలో చేయక రైతులను ఇబ్బందుల పాలు చేస్తోందని, రైతులకు బడ్జెట్ కేటాయించడం కాదని, వాటిని అమలు చేయడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని, వెంటనే రైతుల యూరియా సమస్యను నివారించి వారు నష్టపోకుండా చూడాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. వినతి పత్రం ఇచ్చినవారిలో సిపిఐ జిల్లా నాయకులు ఎర్ర రమేష్ గౌడ్, సిపిఐ సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, గంగాపురం వెంకటయ్య, వీరమల్ల వెంకటయ్య, పెండెం రవీందర్, ఏనూతుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలు నెరవేర్చాలి

**వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఎండి జానిమియా.**




**మునుగోడు, సెప్టెంబర్ 8 (వెలుతురు):**
కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల హామీలు నెరవేర్చాలని వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఎండి జానిమియా డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు బి కే ఎం యు నాయకులు ధర్నా నిర్వహించి తహసిల్దార్ కు మెమోరాండం అందజేశారు.అనంతరం ఎండి జానిమియా మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద 200 రోజులు పని దినాలు కల్పించి రోజుకి 700 కూలి ఇవ్వాలని,అలాగే పట్టణ ప్రాంతాల్లోని మున్సిపాలిటీలో కూడా ఉపాధి హామీ పని విస్తరించాలని ప్రభుత్వాలను కోరారు. పని ప్రదేశాలలో మౌలిక వసతులు కల్పించాలన్నారు.సమగ్ర కేంద్ర వ్యవసాయ కార్మిక సంక్షేమ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణం చేపట్టాలని,వ్యవసాయ కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే 25 లక్షల బీమా వర్తింపచేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను,వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఉప్పునూతల రమేష్,కాయిత వెంకన్న, మాజీ జడ్పిటిసి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు గోస్కొండ లింగయ్య,రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురజా రామచంద్రం, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి,గోస్కొండ మారయ్య,ఈదులకంటి కైలాస్, సింగం యాదయ్య,బొజ్జ లక్ష్మి, పందుల ముత్యాలి, పందుల ధనమ్మ,మేడి దుర్గమ్మ,ఏర్పుల ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**మునుగోడు, సెప్టెంబర్ 8 (వెలుతురు):**
జి ఎస్ టి తగ్గించడాన్ని హర్షిస్తూ సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు పెంబళ్ళ జానయ్య ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పెంబళ్ళ జానయ్య మాట్లాడుతూ ప్రధాని మోడీ పేద, బడుగు బలహీన, మధ్యతరగతి వర్గాలకు న్యాయం చేయాలని ఉద్దేశ్యంతో నిత్యావసర వస్తువులపై జి ఎస్ టి స్లాబ్ లను తగ్గించారని కృతజ్ఞతగా పాలాభిషేకం నిర్వహించామన్నారు.జి ఎస్ టి సంస్కరణలు వ్యాపారులు, వినియోగదారులకు ఉపశమనం కలిగిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా,మండల నాయకులు,భూత్ అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టం అమలు చేయాలి


**- వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ భరోసా కింద 12 వేలు ఇవ్వాలి**
**- రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్**





**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 08:**
సమగ్ర కేంద్ర వ్యవసాయ కార్మిక చట్టాన్ని అమలు చేయాలని బి కె యం యు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ బి కె యం యు రాష్ట్ర సమితి పిలుపుమేరకు కలెక్టర్ ముందు నిరసన ధర్నా చేసి అదనపు కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్ర చేస్తోందని, బడ్జెట్లో కేటాయింపులు పెంచాలని, ఉపాధి హామీ కూలీలకు 700 రూపాయలు వేతనం ఇవ్వాలని, 200 రోజులు పని కల్పించాలని, కూలీలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, 50 సంవత్సరాలు నిండిన వ్యవసాయ కూలీలకు 5 వేల పెన్షన్ ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ భరోసా పథకం కింద 12 వేల రూపాయలు ఇస్తానని చెప్పి ఇంత వరకు ఇవ్వలేదని, సామజిక పెన్షన్ 4వేలు వికలాంగుల పెన్షన్ 6 వేలు ఇస్తానని చెప్పిన ఇంత వరకు అమలు కావడం లేదని, ఇందిరమ్మ ఇండ్లలో రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన పేదలందరికి ఇవ్వాలని, ఎన్నికల హామీలను అమలు చేయాలని సృజన్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోయిని అశోక్, నాయకులు గంటె రాజేశం,విలసాగరం అంజయ్య, కూన రవి, చందు, ఐలయ్య, రాజేందర్, లచ్చవ్వ, కనుకవ్వ తదితరులు పాల్గొన్నారు.

## పీజీ మాస్టర్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో రాష్ట్ర 7వ ర్యాంక్ సాధించిన మనోజ్ గౌడ్



**సూర్యాపేట జిల్లా వెలుతురు సెప్టెంబర్ 08:**
టీజీ సిపిజిఈటీ -2025 ఫలితాలలో సూర్యాపేట జిల్లా కందగట్ల గ్రామానికి చెందిన కష్టజీవుల కల్లుగీత కార్మిక కుటుంబానికి చెందిన దండెంపల్లి మనోజ్ గౌడ్ తన ప్రతిభ, పట్టుదలతో మాస్టర్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో రాష్ట్ర స్థాయి 7వ ర్యాంక్ సాధించడం గ్రామానికి, జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికి గర్వ కారణమని గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యంగలి గోపి గౌడ్ అన్నారు. చిన్న గ్రామం నుండి, సాధారణ కుటుంబం నుండి వచ్చిన ఒక విద్యార్థి, కేవలం కృషి, ఆత్మవిశ్వాసం, పట్టుదలతో ఇంతటి ఘనత సాధించడం నిజంగా స్ఫూర్తిదాయకం. ఈ విజయంతో మనోజ్ కేవలం తన కుటుంబానికే కాకుండా, తన గ్రామానికీ, సమాజానికీ గౌరవం తీసుకురావాలని, పిజి ఫలితాల్లో సాధించిన ఈ అద్భుత ఘనత ఆయన భవిష్యత్తులో మరిన్ని విజయాలకు నాంది కావాలని గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యంగలి గోపి గౌడ్ తెలిపారు.

## బీజేపీ తెలంగాణ కమిటీ ప్రకటన

**- 8మంది ఉపాధ్యక్షులుగా నియామకం**

**హైదరాబాద్,సెప్టెంబర్ 8( వెలుతురు):**
బీజేపీ తెలంగాణ కమిటీని ప్రకటించింది. 8 మందికి వైస్ ప్రెసిడెంట్లుగా..ముగ్గురికి ప్రధాన కార్యదర్శులుగా అవకాశం ఇచ్చింది. వీరితో పాటు- 8 మందిని కార్యదర్శులుగా నియమించింది. ఒకరికి -ట్రెజరర్, మరొకరు జాయింట్ -ట్రెజరర్ గా నియమించింది. వైస్ ప్రెసిడెంట్లుగా బూరనర్సయ్య గౌడ్, కాశం వెంకటేశ్వర్లు యాదవ్, బండారి శాంతి కుమార్, జయశ్రీ, కొల్లి మాధవి, గోపి, రాఘునాథ్ రావు, బండ కార్తీక రెడ్డిలను నియమించారు. ఇక ముగ్గురు గౌతమ్ రావు, తూళ్ల వీరేందర్ గౌడ్, వేముల అశోక్ లను ప్రధాన కార్యదర్శులుగా నియమించింది. బీజేపీ మహిళా మోర్చ అధ్యక్షురాలిగా మేకల శిల్పా రెడ్డి, యువ మోర్చ అధ్యక్షురాలిగా గణేశ్ కుండె, కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా బస్వాపురం లక్ష్మీనర్సింహా, ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా క్రాంతి కిరణ్, ఎస్టీ మోర్చా అధ్యక్షుడిగా నేనావత్ రవి నాయక్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా గంధమల్ల ఆనంద్ గౌడ్, మైనార్టీ మోర్చా అధ్యక్షుడిగా సర్దార్ జగన్మోహన్ సింగ్ ను నియమించింది.

## మాజీ మంత్రి హరీష్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 08:**
ఇటీవలే విదేశీ పర్యటనా విజయవంతంగా ముగించుకొని తిరిగి స్వదేశానికి విచ్చేసిన మాజీ మంత్రి హరీష్ రావుని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావును కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో డిసిఎంఎస్ చైర్మన్ శివ కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప, జహీరాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ మండలాల అధ్యక్షులు తట్టు నారాయణ, సంజీవ రెడ్డి వెంకటేశం, నర్సిములు, సీనియర్ నాయకులు షేక్ ఫరీద్, సొసైటీ చైర్మన్ స్రవంతి అరవింద్ రెడ్డి, పట్టణ మాజీ అధ్యక్షులు మోహియోద్దీన్ తదితరులు యున్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బట్టల పంపిణీ



**వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 08 :**
నారాయణఖేడ్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పెద్ద శంకరంపేట గ్రామ పంచాయతీ సిబ్బందికి శంకరంపేట మండల ఎమ్మార్వో చేతుల మీదగా దసరా కానుక గా న్యూ బాంబే కట్ పీస్ సహకారంతో శంకరంపేట గ్రామపంచాయతీ సిబ్బంది 46 మందికి దుస్తులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సాయి సంగమేశ్వర జోన్ చైర్మన్ రాజ్ కుమార్ పాస్టర్ ప్రెసిడెంట్ వెంకటరావు లైన్స్ సభ్యులు లైన్ అరవింద్ నాగనాథ్ పెంటయ్య ప్రభాకర్ గుప్త చరణ్ శంకరంపేట గ్రామ పంచాయతీ ఏవో మరియు సిబ్బంది గ్రామస్తులు ప్రముఖులు పాల్గొన్నారు.

## రేపే ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**- జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. పురుషోత్తం**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 8**
జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఈ నెల 10వ తేదీన ఉదయం 10 గంటలకు వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. పురుషోత్తం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల అధికారులు, సంఘాల ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

## అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నవభారత సాక్షరత కార్యక్రమము

**- జిల్లా వయోజన విద్యాధికారి ఎ.పురుషోత్తం నాయక్**




**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 8**
జిల్లాలోని ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నవభారత సాక్షరతా కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందని జిల్లా వయోజన విద్యాధికారి ఎ. పురుషోత్తం నాయక్ అన్నారు. అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలో గల ప్రధానమంత్రి శ్రీ మోడల్ స్కూల్ లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వయోజన విద్యాధికారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించి అక్షరాస్యులుగా మారేందుకు నవభారత సాక్షరత కార్యక్రమం ద్వారా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని 31 వేల 435 మంది నిరక్షరాస్యులను, 3 వేల 13 మంది వాలంటీర్లను ఉల్లాస్ యాప్ లో నమోదు చేసి, వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. త్వరలోనే గ్రామాలలో అక్షర కేంద్రాల ద్వారా వయోజనులకు చదువు నేర్పించడం జరుగుతుందని, రానున్న 2 సంవత్సరాలలో మంచిర్యాలను 100 శాతం అక్షరాస్యత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. అనంతరం అక్షరాస్యతపై విద్యార్థులకు నిర్వహించిన ఉపన్యాస, వ్యాసరచన పోటీలు, సెర్ప్ సిబ్బందికి నిర్వహించిన ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్, మండల విద్యాధికారి దత్తు మూర్తి, మోడల్ స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపల్ పెద్దన్న, లయన్స్ క్లబ్ జిల్లా అధ్యక్షులు సుదర్శన్, శ్రీనివాస్, ఎ.పి.ఎం., డి.పి.ఎం. లు శాంకరి, జనార్ధన్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నేరుకు ఇరువైపులా కరకట్టలు: తుమ్మల

**హైదరాబాద్,సెప్టెంబర్ 8( వెలుతురు):**
మున్నేరు ముంపు బాధితులకు ఇబ్బంది లేకుండా కరకట్టలు నిర్మించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ శాఖలు, ఏజెన్సీల సమన్వయంతో కరకట్టలు నిర్మించాలన్నారు. నీటిపారుదల, ఆర్ అండ్ బీ అధికారులతో మంత్రి సోమవారం సమీక్ష నిర్వహించారు. ఖమ్మం మున్నేరు కరకట్టల నిర్మాణం, కేబుల్ వంతెన నిర్మాణాలపై ఆరా తీశారు. ఏప్రిల్ చివరి నాటికి కేబుల్ వంతెన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. రూ.180 కోట్ల వ్యయంతో కేబుల్ వంతెన నిర్మాణం, రూ.690 కోట్లతో మున్నేరు కరకట్టల నిర్మాణం చేపట్టినట్లు– తెలిపారు. మున్నేరుకు రెండువైపులా ఏకకాలంలో కరకట్టలు నిర్మించాలన్నారు.

# జీఎస్టీ పన్నుల భారం తగ్గింపు రాబోయే దసరా, దీపావళి పండుగకు మోదీ ప్రభుత్వం ప్రజలకిస్తున్న గిఫ్ట్...

### బిజెపి చౌటుప్పల్ పట్టణ శాఖ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్...

**చౌటుప్పల్ వెలుతురు సెప్టెంబర్ 08:**
జీఎస్టీ పన్నుల భారం తగ్గింపు రాబోయే దసరా , దీపావళి పండుగకు మోదీ ప్రభుత్వం ప్రజలకిస్తున్న గిఫ్ట్ అనిబిజెపి చౌటుప్పల్ పట్టణ శాఖ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ అన్నారు. మోడీ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఆలోచన చేస్తుందని, ఆ దిశలోనే వినియోగదారుల పై వస్తు పన్ను భారాన్ని తగ్గించడానికి చర్యలు చేపట్టిందన్నారు.
ఈ నెలలోనే జీఎస్టీ తో ప్రజలకు, వినియోగదారులకు మేలు జరిగేలా జీఎస్టీ లో పెనుమార్పులు చేపట్టారని తెలిపారు. జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రమణగోని శంకర్ మాట్లాడుతూ 5 శాతం తగ్గిన జీఎస్టీ తో పేదోడికి నిత్యవసరాలు ఎలాంటి పన్ను లేకుండా అందుతాయన్నారు అదేవిధంగా మండల పార్టీ మాజీ అధ్యక్షులు రిక్కల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ చిన్నారుల చైతన్య రథానికి లైఫ్ సైకిల్ బంధానికి భారీగా జీఎస్టీ తగ్గించారు అని అన్నారు.
భారత ప్రజలకు ఈ యొక్క సడలింపు ప్రక్రియ ప్రవేశపెట్టినందున భారత ప్రజలు హర్షాతిరేకాలు ప్రదర్శిస్తూ శుభాభివందనాలు తెలియజేస్తూ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారికి ధన్యవాదాలు తెలుపుతూ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్ మాజీ జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్ మాజీ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆలే చిరంజీవి కట్ట కృష్ణ ఉడుగు యాదయ్య గౌడ్ ఉడుగు వెంకటేశం గౌడ్ కడారి ఐలయ్య గోశిక పురుషోత్తం కడవేరు పాండు బుద్ద సురేష్ ఊదరి రంగయ్య ఎల్లంకి పాండు శివప్రసాద్ పి.శ్రీనివాస్ రెడ్డి వి.రమాకాంత్ జి.లింగస్వామి రాజపేట అశోక్ ఎ.మల్లేశం కె . కొండల్ పి. శేఖర్ రెడ్డి ఎ.జగన్ రాజశేఖర్ రామాచారి దామోదర్ రెడ్డి కె.శేఖర్ శ్రీశైలం భాస్కర్ వెంకట్ రెడ్డి వి.భాను ప్రకాష్ బి. దాసు టి . నరసింహ ఎ .బి. మహేష్ సత్యనారాయణ బి.లింగస్వామి మరియు మొయినుద్దీన్ సీనియర్ లీడర్లు బూత్ అధ్యక్ష కార్యదర్శులు కార్యకర్తలు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచాన్ని సరైన కోణంలో చూపించే జ్ఞాన నేత్రమే అక్షరం

### తల్లిదండ్రుల ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవ కార్యక్రమం.





**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 08**
మండలంలోని కక్కిరేణి గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఈరోజు తల్లిదండ్రుల కమిటీ ఆధ్వర్యంలోగురుపూజోత్సవం, అంతర్జాతీయ అక్షరాస్య దినోత్సవం కార్యక్రమం సంయుక్తంగా నిర్వహించడం జరిగింది. మొదటగా భారతరత్న మాజి రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం అంతర్జాతీయ అక్షరాస్య దినోత్సవం అక్షరం యొక్క విశిష్టతను గుర్తిస్తూ విద్యార్థులతో కలిసి ప్లే కార్డులు ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. ఉపేందర్ జీ పాల్గొని వారు మాట్లాడుతూ ఎంత మందికి దానం చేసిన తరగని నిధిలా వారితోనే ఉండేది విద్య మాత్రమే అని అక్షర జ్ఞానం అమ్మలాంటిది. అని సమాజంలోని మానవ వికాసానికి ,అసమానతులను తొలగించుటకు పలు హక్కులను కాపాడాలంటే విద్య ద్వారానే మార్పుకు సాధ్యమని , ప్రపంచాన్ని సరైన కోణంలో చూపించే జ్ఞాననేత్రమే అక్షరమని వారు తెలిపారు.అలాగే తల్లిదండ్రుల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా విద్యార్థులు, గ్రామ పెద్దలతో కలిసి గురువులను సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త వేముల సైదులు పాల్గొని మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో గురువు అంటే వెలిగే దీపం లాంటివారని విద్యార్థులకు ఉపాధ్యాయులు వెన్నుముక లాంటి వారిని , తల్లిదండ్రుల తర్వాత గురువు స్థానం ఎంతో విశిష్టమైన సమున్నతమైన గౌరవప్రదమైనది అని ఒక వ్యక్తి సమాజ పురోగతికి శ్రేయసుకు గురువు మార్గదర్శనం అని అలాంటి గురువులను గుర్తించడం మన బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చిల్ల ప్రేమలత మురళీకృష్ణ , గ్రామ పెద్దలు పిట్ట రామ్ రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు జి. గణేష్ , పి.గోపాల్ రెడ్డి,కే. కృష్ణయ్య ,స్వర్ణలత,తనుశ్రీ తల్లిదండ్రులు గుండాల మల్లేష్ , వేముల వెంకన్న , కమలాకర్,మల్లేష్ , ధనలక్ష్మి,సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్








**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 8**
ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. తెలంగాణ ఎరుకల ప్రజా సమితి జిల్లా అధ్యక్షుడు ఉండ్రాల ఎల్లయ్య తన దరఖాస్తులో జిల్లాలో ఎస్.సి., ఎస్.టి. మానిటరింగ్ కమిటీ వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. మంచిర్యాల పట్టణానికి చెందిన చకినారపు సావిత్రి తాను నర్సింగ్ శిక్షణ పూర్తి చేసుకుని కులాంతర వివాహం చేసుకున్నానని, కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నానని, చెన్నూరు పట్టణంలోని శిశు మందిర్ వాడలో గల అంగన్వాడి లో అవకాశం ఉన్నందున తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చెన్నూరు మండలం వెంకంపేట గ్రామానికి చెందిన బి. సమ్మయ్య తన కూతురుకు రెబ్బెన గురుకులంలో సీటు వచ్చిందని, నిరుపేద కుటుంబం అయిన తమకు ఆర్థిక స్తోమత లేనందున మంచిర్యాల జిల్లాకు బదిలీ చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణం హనుమాన్ బస్తీకి చెందిన ఎంజాల కుమార్ మండలంలోని తాళ్ల గురుజాల శివారులో గల ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం గడ్ పూర్ గ్రామానికి చెందిన సోగల చందు తన కుమారుడు కోటపల్లి మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాలలో చదువుతున్నాడని, రాకపోకలకు ఆర్థిక స్తోమత లేదని, తన కుమారుడికి హాజీపూర్ మండలం ముల్కల్ల లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలకు బదిలీ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం మురిమడుగు గ్రామానికి చెందిన సంధ్య వేణి నడిపి రాజం తాను కొనుగోలు చేసిన పట్టా భూమి ఆన్ లైన్ లో నిషేధిత భూమి జాబితాలో చూపిస్తుందని, తొలగించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని సూర్య నగర్ కు చెందిన ఆసంపల్లి చంద్రకళ తాను తన భర్త ఇద్దరు దివ్యాంగులమని, ఎలాంటి ఉపాధి ఆధారము లేదని, నిరుపేద అయిన తమకు రెండు పడక గదుల ఇండ్లలో అవకాశం కల్పించి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆధ్వర్యంలో హెచ్.ఐ.వి. ఎయిడ్స్ పై రాష్ట్రస్థాయిలో నిర్వహించిన రెడ్ మిషన్ క్విజ్ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయుడే మార్గదర్శి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 8**
విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించి మంచి భవిష్యత్తును రూపొందించడంలో ఉపాధ్యాయుడు మార్గదర్శిగా పని చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య లతో కలిసి ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడంలో ఉపాధ్యాయుడి పాత్ర కీలకమైనదని అన్నారు. ప్రతి మనిషి జీవితంలో ప్రశాంత జీవనం గడిపేందుకు స్థిరాస్తి, ఆర్థిక స్తోమత ఉపయోగపడుతుందని, ఇవేమీ లేకుండా ఉన్నత విద్య కలిగి ఉంటే అన్నింటిని సంపాదించుకోవచ్చని, ప్రశాంతంగా జీవించవచ్చని తెలిపారు. తెలంగాణ ఉపాధి కల్పనకు ప్రాధాన్యత అందించే రాష్ట్రమని, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా వృత్తి విద్యలలో నైపుణ్యతను అందించి ఆర్థికంగా స్థిరపడేందుకు తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో దేశంలోనే ముందంజలో ఉండే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కఠోర శ్రమ, క్రమశిక్షణ, ఏకాగ్రతతో పని చేయడం ద్వారా ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు అని తెలిపారు. ప్రస్తుత విద్యా విధానంలో మరిన్ని మార్పులు తీసుకువచ్చి అధునాతన సాంకేతికత వైపుగా విద్యార్థులను ముందుకు తీసుకువెళ్లే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు తమ వృత్తిలో 30 నుండి 35 సంవత్సరాలు విధులు నిర్వహిస్తూ ఒక పూర్తి తరాన్ని చూస్తారని, పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు తల్లిదండ్రుల స్థానంలో వ్యవహరించి వారి భవిష్యత్తుకు కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులు నేర్చుకునే విద్య సక్రమంగా ఉన్నట్లయితే సమాజం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని, ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించినట్లయితే వారి ఎదుగుదలతో ప్రభుత్వ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలుగుతుందని తెలిపారు. విద్యార్థులకు సకల సౌకర్యాలతో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలు కల్పించడంతో పాటు మధ్యాహ్న భోజనంలో పోషక విలువలు కలిగిన మెనూ అమలు చేస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ఈ విద్యా సంవత్సరం దాదాపు 6 వేల మంది విద్యార్థులు అదనంగా చేరారని, బడిబాట కార్యక్రమం నిర్వహించడం ద్వారా బడి మానివేసిన పిల్లలు, బడి బయటి పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ముఖ గుర్తింపుతో హాజరు తీసుకోవడంతో ఉపాధ్యాయుల సమయపాలన, విద్యార్థుల హాజరు సక్రమంగా జరుగుతుందని తెలిపారు. అనంతరం రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని సన్మానించి, జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన 71 మంది ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేశారు.

# చర్లపల్లిలో భారీగా డ్రగ్స్ పట్టివేత సిగ్గుచేటు

**- మహా పోలీసులు వచ్చేవరకు మన పోలీసులకు తెలియదా**

**- సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్**



**హైదరాబాద్,సెప్టెంబర్ 8 (వెలుతురు):**
మహారాష్ట్ర పోలీసులు వచ్చి 12 వేల కోట్ల రూపాయల డ్రగ్స్ ను పట్టుకుంటే తెలంగాణ పోలీసులు, ఇంటెలిజెన్స్, ఈగిల్, హైడ్రాలు ఏం చేస్తున్నాయని కేటీఆర్ ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. 12 వేల కోట్ల డ్రగ్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ముడుపులు ముట్టాయా అని నిలదీశారు. మహారాష్ట్ర పోలీసులు వచ్చి, ఇక్కడి కంపెనీలో కార్మికులుగా చేరి, నెలల తరబడి పనిచేసి అక్కడ డ్రగ్స్ తయారు చేస్తున్నారని నిర్ధారించారని కేటీఆర్ తెలిపారు. ఆ తర్వాత నీకు, పోలీసులకు సమాచారం లేకుండా 12 వేల కోట్ల రూపాయల డ్రగ్స్ పట్టుకున్నారని పేర్కొన్నారు. ఇంత జరుగుతున్నా తెలంగాణ పోలీసులు, ఇంటెలిజెన్స్, ఈగిల్, హైడ్రాలు ఏం చేస్తున్నాయని కేటీఆర్ ప్రశ్నించారు. 21 నెలల నుంచి ఆ డ్రగ్స్ కంపెనీపై ఎటువంటి చర్యలు తీసుకోలేదంటే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏమైనా ముడుపులు ముట్టాయా అని నిలదీశారు. ఇంత మొత్తంలో డ్రగ్స్ దొరకడం భారతదేశంలోనే ఇది రెండో ఘటన అని కేటీఆర్ తెలిపారు. గతంలో గుజరాత్‌లో 21వేల కోట్ల డ్రగ్స్ దొరికాయని కేటీ-ఆర్ గుర్తుచేశారు. దాని తర్వాత ఇప్పుడు హైదరాబాద్ చర్లపల్లిలో 12 వేల కోట్ల విలువైన డ్రగ్స్ దొరికాయని తెలిపారు. మహారాష్ట్ర పోలీసులు వచ్చి ఇంత డ్రగ్స్ పట్టు-కున్నప్పటికీ తెలంగాణ పోలీసులకు సమాచారం లేకపోవడం సిగ్గుపడాల్సిన విషయమని మండిపడ్డారు. ముఖ్యమంత్రికి ముడుపులు అందాయేమో, అందుకే చూసి చూడనట్టు ఉన్నారని అనుమానం వ్యక్తం చేశారు. లేదంటే ఎవరు పోస్టులు పెడుతున్నారు.. ఎవరు రీట్వీట్‌లు పెడుతున్నారో చూడటం, గణేశుల దగ్గర కేసీఆర్ పాటలు పెట్టిన డీజే బాక్సులు తీసుకుపోవడంలో బిజీగా ఉన్నారేమో అని ఎద్దేవా చేశారు.

# మావాడు రాజకీయాల్లో వస్తున్నాడు

**- కొడుకుతో కలసి ఉల్లి మార్కెట్ సందర్శించిన షర్మిల**



**కర్నూలు,సెప్టెంబర్ 8( వెలుతురు):**
అవసరమైనప్పుడు తన కుమారుడు రాజారెడ్డి రాజకీయాల్లోకి వస్తాడని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ- అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తేల్చేశారు. కర్నూల్ ఉల్లి మార్కెట్ సందర్శించిన సందర్భంలో షర్మిల ఈ వ్యాఖ్యలు చేశారు. క్వింటా ఉల్లి రూ.600 ధర కూడా పలకడం లేదన్న షర్మిల.. గతం సంవత్సరం క్వింటా ఉల్లి రూ. 4500 ఉందని చెప్పారు. మార్క్ ఫెడ్ ద్వారా రూ. 1200 రూపాయలకు కొనుగోలు చేస్తున్నామని ప్రభుత్వం చెప్తోందని.. అయితే రైతులు ఆరు వందలకే ఎందుకు అమ్ముకుంటున్నారో ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. క్వింటా ఉల్లి రూ. 1200 లకు ఏ ఒక్క రైతు నుంచి కొనుగోలు చేయడం లేదని షర్మిల అన్నారు. ప్రభుత్వం క్వింటా ఉల్లి 2400 రూపాయలకు కొనుగోలు చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నంకు పాల్పడిన ఇద్దరు ఉల్లి రైతులపై కేసులు పెట్టారని షర్మిల ఎద్దేవా చేశారు. ఇలా ఉండగా, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తూ వస్తున్న షర్మిల, తన కుమారుడు వైఎస్ రాజారెడ్డి సైతం రాజకీయ రంగంలోకి ప్రవేశించనున్నట్లు- ప్రకటించారు. ఈ ప్రకటన రాష్ట్ర రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించింది. ముఖ్యంగా వైసీపీ పార్టీ మీద ఈ ప్రకటన ప్రభావం బాగానే చూపుతోంది. ఈ ఉదయం కర్నూల్‌లోని ఉల్లి మార్కెట్‌ను షర్మిల తన కుమారుడు రాజారెడ్డితో కలిసి సందర్శించారు. పర్యటనకు ముందు రాజారెడ్డి తన అమ్మమ్మ వైఎస్ విజయమ్మ ఆశీర్వాదం తీసుకున్నారు. ఇది రాజకీయ ప్రవేశానికి సంకేతంగా కనిపిస్తోంది.

# ఓటేయలేమని చెప్పడం విడ్డూరం

**- ఉపరాష్ట్రపతి ఎన్నకకు బిఆర్ఎస్ దూరంపై ఎంపి చామల**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్8( వెలుతురు):**



ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఓటు వేయలేమని భారత రాష్ట్ర సమితి చెప్పడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఇప్పటికే లోక్‌సభలో భారత రాష్ట్ర సమితికి సున్నా సీట్లు వచ్చాయని గుర్తు చేసిన ఆయన.. యూరియా ఇవ్వలేదు కాబట్టి ఎన్నికలకు దూరంగా ఉన్నాం, కాంగ్రెస్ పార్టీ భారత రాష్ట్రసమితిని ఇబ్బంది పెడుతోంది కాబట్టి ఎన్నికల్లో పాల్గొనడం లేదని ఉత్తుత్తి కబుర్లు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రెండు విధాలుగా వారు ఎన్నికల్లో పాల్గొనకుండా ఉన్న విధానాన్ని తెలంగాణ ప్రజలు గమనించాలన్నారు. తెరాసగా ఆవిర్భవించి తెలంగాణ సెంటిమెంట్‌కు దూరంగా భారత రాష్ట్రసమితిగా పేరు మార్చినప్పుడే.. తెలంగాణ అంశాన్ని ఆ పార్టీ మర్చిపోయిందని విమర్శించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో విపక్షాల అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఏ పార్టీకీ చెందిన వారు కాదని, ప్రజాస్వామ్యం గురించి మంచి అవగాహన ఉన్న వ్యక్తికి ఓటు- వేయకపోవడం, ఎన్నికలకు దూరంగా ఉండటం చూస్తే లోక్‌సభ, రాజ్యసభలో కూడా భారత రాష్ట్ర సమితి అవసరం లేని పార్టీగా మారిపోయిందని ఎద్దేవా చేశారు.

# కేంద్రం కావాలనే యూరియా కుట్రలు

**- బిజెపితో బిఆర్ఎస్ లోపాయకారి మద్దతు**

**- రైతులు ఆందోళన చెందుతున్నా కేంద్రం రాజకీయం**

**- మండిపడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్**

**- ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బిఆర్ఎస్ ఎటువైపో చెప్పాలని డిమాండ్**



**హైదరాబాద్,సెప్టెంబర్8( వెలుతురు):**
కేంద్రప్రభుత్వం యూరియా ఇవ్వలేదని, అందుకే సమస్యలు వస్తున్నాయని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వల్లే యూరియా కొరత వచ్చిందని ఆరోపించారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్‌రావుకి ఎరువుల గురించి ఏమీ తెలియదని విమర్శించారు. రాంచందర్‌రావు సోయి లేకుండా మాట్లాడుతున్నారని ఆక్షేపించారు. ఆయనకు రాజకీయ విమర్శలు తప్పా, రైతుల సమస్యలు పట్టవా? అని ప్రశ్నించారు. యూరియా కోసం ఎప్పుడైనా కేంద్ర ప్రభుత్వాన్ని అడిగారా..? అని నిలదీశారు. సీఎం రేవంత్‌రెడ్డితో సహా మంత్రులు, ఎంపీలు యూరియాపై కేంద్ర ప్రభుత్వం పెద్దలను కలసి విజ్ఞప్తి చేశారని గుర్తుచేశారు. యూరియా ఉత్పత్తి, సరఫరా కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉందని చెప్పుకొచ్చారు. సోమవారం) గాంధీభవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. రైతు రుణమాఫీ, సన్నవడ్లకు బోనస్ ఇవ్వడంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులు పాజిటివ్‌గా ఉన్నారని ఉద్ఘాటించారు. రాష్ట్రంలో యూరియా కొరత ఉందని.. దాన్ని ఆసరాగా చేసుకుని బీజేపీ, బీఆర్ఎస్‌లు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయని మండిపడ్డారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీలో ఉత్పత్తి ఆపేశారని గుర్తుచేశారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు యూరియా కొరతకు బాధ్యత వహించాలని పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. యూరియా సమస్యను పరిష్కరించేందుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఎరువుల అంశంపై సంబంధిత కేంద్ర మంత్రి స్పందించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే కాంగ్రెస్ పార్టీ తరఫున పోరుబాట పడుతామని పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. ఎరువుల కొరతతో రైతులు ఆందోళనలో ఉన్నారని మంత్రి తెలిపారు. ఎరువుల విషయంలో తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష చూపుతోందని అన్నారు. ఎరువుల తయారీ, సరఫరాపై పూర్తి ఆధిపత్యం కేంద్రానిదే అని రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేకత రావాలనేది ఉద్దేశం కాదని చెప్పారు. బిజెపితో బిఆర్ఎస్ కుమ్మక్కయి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఎరువుల సమస్య ఉందనేది వాస్తవం అని పేర్కొన్నారు. ఎరువుల బాధ్యత వహించాల్సిన వాళ్లు నిమ్మకు నీరెత్తినట్లు- ఉన్నారని, క్షేత్రస్థాయిలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ధ్వజమెత్తారు. రైతులకు సహకారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేతిలో ఏమీ లేదని అన్నారు. రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉద్దేశపూర్వకంగా 4 నెలలుగా ఉత్పత్తి జరగట్లేదని విమర్శించారు. రామగుండం కర్మాగారం ఉత్పత్తి చేసి ఎరువులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని, రాష్ట్రానికి 11 లక్షల టన్నులకు గాను 5.2 లక్షల టన్నుల ఎరువులే వచ్చాయని తెలియజేశారు. ఎరువుల వైఫల్యం బాధ్యత బిజెపి తీసుకోవాల్సిందేనని రాజకీయ కక్ష ఉంటే రాష్ట్ర ప్రభుత్వం, ప్రజాప్రతినిధులపై తీర్చుకోవాలని సూచించారు. రైతుల సహకారంతో బిజెపికి వ్యతిరేకంగా ఒత్తిడిని తెస్తామని పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటు- ఎటువైపో చెప్పాలని పొన్నం ప్రభాకర్ బిఆర్ఎస్‌కుప్రశ్నల వర్షం కురిపించారు. తమ ప్రభుత్వంపై బీజేపీ , బీఆర్ఎస్ కుమ్మక్కై కుట్ర చేస్తున్నాయని ధ్వజమెత్తారు.

# ఆర్థిక సంక్షోభం సృష్టించిన ఘనుడు కెసిఆర్

**- పాలనా పరంగా రాష్ట్రాన్ని నాశనం చేసిన బిఆర్ఎస్**

**- మేడిగడ్డ కుంగిందని చెబితే ఎదురుదాడి**

**- ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చరిత్రలో నిలుస్తుంది**

**- రాహుల్‌ను ప్రధాని చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి**

**- టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో భట్టి విక్రమార్క**




**హైదరాబాద్,సెప్టెంబర్ 8( వెలుతురు):**
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణలో ఆర్థిక సంక్షోభాన్ని సృష్టించారని డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ అగ్రనాయకత్వంపై భట్టి విక్రమార్క మరోసారి నిప్పులు చెరిగారు. పాలన పరంగా రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పార్టీ నాశనం చేసిందని మండిపడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మేడిగడ్డ అంశంపై తాము మాట్లాడితే.. కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చేస్తోందంటూ బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారని తెలిపారు. మేడిగడ్డ కుంగిందని వాస్తవాలు చెప్పిన కాంగ్రెస్ పార్టీని బీఆర్ఎస్ నేతలు తప్పుపడుతున్నారన్నారు. హరీష్ రావు, సంతోష్ రావులు కాళేశ్వరం ప్రాజెక్టులో దోచుకున్నారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో దోచుకోవడం వల్లే.. కేసీఆర్ రెండో సారి తన కేబినెట్‌లో హరీశ్ రావును అవకాశం ఇవ్వలేదని ఆయన వివరించారు. తెలంగాణలో పాలనతోపాటు- ఆర్థిక పరంగా గాడిన పెడుతున్నామని చెప్పారు. పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు పంపిణీ కార్యక్రమం చరిత్రలో నిలిచి పోతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు.. అధికారంలోకి రాగానే రుణ మాఫీ చేశామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు- రైతు భరోసా కింద ఇచ్చామన్నారు. దేశంలోనే రైతులకు ఏ రాష్ట్రం చేయని విధంగా తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ చేసిందని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం.. దాదాపు రూ. లక్ష కోట్లు- సంక్షేమ కోసం ఖర్చు చేసిందన్నారు. ఎన్నికల ముందు రాహుల్ గాంధీ కుల గణన చేస్తామన్నారని.. ఆ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో కుల గణన చేసి చూపించామని డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇక స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ల కోసం బిల్లులు తీసుకొని వచ్చామన్నారు. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. రిజర్వేషన్లకు ముకుతాడు వేసిందని విమర్శించారు. ఎల్లంపల్లి, నెట్టెంపాడు ,శ్రీశైలం, నాగార్జున సాగర్, దేవాదుల ప్రాజెక్టులు మనమే నిర్మించామని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఆయన గుర్తు చేశారు. రాహుల్ గాంధీ ప్రధాని కావడం దేశానికి చాలా అవసరమని భట్టి విక్రమార్క అన్నారు. అందరం కలిసికట్టు-గా పనిచేసి రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీ లేదా ప్రభుత్వ పదవిలో ఏదో ఒకటి తప్పకుండా వస్తుంది. కాంగ్రెస్ పార్టీ అజేయంగా ఉండేందుకు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ చేపట్టే ప్రతి పనికి సీఎం రేవంత్‌రెడ్డితో పాటు- కేబినెట్ అంతా అండగా ఉంటుందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అందించేందుకు, సవాళ్లను ఎదుర్కొని న్యాయం చేసేందుకు ముందుకు వెళ్తున్నాం. స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్ పరిమితిని భారత రాష్ట్ర సమితి పెట్టింది. 42 శాతం రిజర్వేషన్ బిల్లును భాజపా రాష్ట్రపతి దగ్గర ఆపింది. ఈ విషయంలో భారత రాష్ట్ర సమితి, భాజపా కుట్ర దాగి ఉందని భట్టి విమర్శించారు.

# అందుబాటులోకి కోకాపేట్ నియోపోలీస్ ట్రంపెట్

**- లంఛానంగా ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్,సెప్టెంబర్ 8( వెలుతురు):**
కోకాపేట వద్ద నియో పోలిస్ ట్రంపెట్ ఇంటర్ చేంజ్‌ను




సోమవారం నాడు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. హెచ్ఎండీఏ నిర్మించిన నియోపోలిస్, కోకాపేట్ ప్రాంతాన్ని ఔటర్ రింగ్ రోడ్డుకు కనెక్ట్ చేస్తూ ట్రంపెట్‌ను నిర్మించారు. నియో పోలిస్ ప్రాంతంలో భారీగా రెసిడెన్షియల్, కమర్షియల్ ప్రాజెక్టులు నిర్మితమవుతున్నాయి. దీంతో నియోపోలిస్, కోకాపేట ప్రాంతంలో భారీగా ఐటీ- కంపెనీలు తరలి రానున్నాయి. ఫ్యూచర్ ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ ట్రంపెట్ నిర్మాణాన్ని చేపట్టారు. ఈ ట్రంపెట్ జంక్షన్‌తో మోకిల, శంకర్‌పల్లి ప్రాంతాలకు ట్రాఫిక్ కష్టాలు తప్పనున్నాయి. నియో పోలిస్ నుంచి ట్రంపెట్ ద్వారా 20 నిమిషాల్లో ఎయిర్ పోర్ట్ చేరుకోవచ్చని అధికారులు చెబుతున్నారు. అలాగే నియోపోలిస్ నుంచి పైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గచ్చిబౌలికి ఈజీగా కనెక్టివిటీ- ఉంటుందని పేర్కొంటు-న్నారు. ఓఆర్‌ఆర్‌కు కనెక్ట్ చేసేందుకు నియోపోలిస్ వద్ద ట్రంపెట్‌కి రెండు చోట్ల టోల్ గేట్స్ ఏర్పాటు చేశారు. ఈ నియో




పోలిస్ ట్రంపెట్ ఇంటర్ చేంజ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో.. మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డితోపాటు- పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు. కోకాపేట వద్ద నియో పోలీస్ ట్రంపెట్ ఇంటర్ చేంజ్ ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్థానికులు కలిసి అభినందనలు తెలిపారు. దీంతో ఆయన వారికి అభివాదం తెలిపారు.

# బీహార్‌లో సర్ పక్రియలో ఆధార్‌ను చెల్లుబాటు

**- కేందర ఎన్నికల సంఘానికి సుప్రీం ఆదేశం**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 8( వెలుతురు):**
బీహార్‌లో ఈసీ చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పక్రియలో ఆధార్‌ను చెల్లుబాటు- అయ్యే గుర్తింపు పత్రంగా పరిగణించాల్సిందేనని సుప్రీంకోర్టు కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. సర్ డ్రైవ్‌లో ఓటర్ గుర్తింపు కోసం ఆధార్‌ను 12వ గుర్తింపు పత్రంగా స్వీకరించాలని ఈసీకి సూచించింది. అయితే, ఆధార్ కార్డు పౌరసత్వ రుజువుగా మాత్రం పనిచేయదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సర్ పక్రియలో ఆధార్ కేవలం ఓటర్ గుర్తింపు పత్రంగా మాత్రమే పని చేస్తుందని దేశ అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ ఆ రాష్ట్రంలో ఎన్నికల సంఘం స్పెషల్ సర్ డ్రైవ్ చేపట్టింది. ఓటరు జాబితాలను సమగ్రంగా సవరించడానికి, నవీకరించడానికి ఎన్నికల సంఘం నిర్వహించే ఒక పక్రియ. సర్ ముఖ్య ఉద్దేశ్యం ఓటరు జాబితాలో తప్పులను సరిదిద్దడం, కొత్త ఓటర్లను చేర్చడం, చనిపోయిన లేదా నియోజకవర్గం మారిన ఓటర్ల పేర్లను తొలగించడం. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పక్రియలో ఓటర్లు తమ గుర్తింపు కోసం సర్ ఫారమ్‌తో పాటు- 11 రకాల గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి అధికారులకు సమర్పించాలి. ఈ 11 గుర్తింపు పత్రాల్లో డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పోర్ట్ వంటి పత్రాలు ఉండగా.. ఇందులో ఆధార్ కార్డును చేర్చలేదు ఎన్నికల సంఘం. గుర్తింపు పత్రాల్లో ఈసీ ఆధార్ కార్డును పరిగణలోకి తీసుకోకపోవడాన్ని సవాల్ చేస్తూ కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై సోమవారం న్యాయమూర్తులు సూర్యకాంత్, జోయ్‌మల్య బాగ్చిలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది. సర్ పక్రియలో ఆధార్ కార్డును 12వ గుర్తింపు పత్రంగా పరిగణలోకి తీసుకోవాలని ఈసీని ఆదేశించింది. అయితే.. ఆధార్ కార్డు పౌరసత్వ రుజువుగా పనిచేయదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఓటర్లు సమర్పించిన ఆధార్ కార్డులు నకిలీవి కాదని నిర్ధారించుకోవడానికి వాటి వాస్తవికతను ఈపీ పరిశీలించవచ్చని పేర్కొంది. అక్రమ వలసదారులను ఓటర్ల జాబితాలో చేర్చాలని ఎవరూ పోల్స్ సంస్థను కోరుకోవడం లేదని కూడా స్పష్టం చేసింది. గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకు సర్ డ్రైవ్‌లో ఓటర్ల నుంచి ఆధార్ కార్డులను స్వీకరించనందుకు అధికారులకు జారీ చేసిన షో-కాజ్ నోటీ-సులపై సుప్రీంకోర్టు ఈసీఐ నుంచి వివరణ కోరింది. ఈసీఐ తరపున వాదించిన సీనియర్ న్యాయవాది రాకేష్ ద్వివేది మాట్లాడుతూ.. ఆధార్ సమర్పించకుండాఈసీని ఎవరినీ నిరోధించలేదని తెలిపారు. ఎక్కడైనా తప్పు జరిగిందో తెలుసుకుంటామని పేర్కొన్నారు. అనంతరం ఈ పిటిషన్లపై విచారణను సుప్రీంకోర్టు వచ్చే సోమవారానికి వాయిదా వేసింది.



# వందరోజుల్లో మేడారం అభివృద్ధి పనులు

**- బాసర, మేడారం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు**

**- అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్**



**హైదరాబాద్,సెప్టెంబర్ 8( వెలుతురు):**

మేడారం, బాసర ఆలయాలను భక్తుల మనోభావాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మేడారం అభివృద్ధి పనులు వంద రోజుల్లో పూర్తి చేయాలని, ఈ వారంలో తాను క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని అధికారులకు చెప్పారు. జాతరకల్లా సుందరంగా తీర్చిదిద్దాలని అన్నారు. మేడారం, బాసర ఆలయాల అభివృద్ధి ప్రణాళికలపై సీఎం రేవంత్ సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు అధికారులు వివరించారు. మేడారం అభివృద్ధికి సంబంధించిన పలు డిజైన్లను సీఎం పరిశీలించారు. మేడారం మహాజాతర నాటికి భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఆలయాన్ని అభివృద్ధి చేయాలి. పూర్తిగా సహజసిద్ధమైన రాతి కట్టడాలతో నిర్మాణాలు ఉండేలా చర్యలు తీసుకోవాలి. భక్తులకు సౌకర్యంగా ఉండేలా ప్రవేశం, బయటకు వెళ్లే దారి, పార్కింగ్ తదితర ఏర్పాట్లు- ఉండాలి. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని జంపన్న వాగులో నీరు నిలిచేలా చెక్ డ్యామ్‌ల నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించాలి. బాసర జ్ఞాన సరస్వతీ దేవాలయ విస్తరణ, అభివృద్ధిలో స్థానిక నిపుణులు, పూజారుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలని అధికారులకు సీఎం దిశానిర్దేశంచేశారు. ఈ సమీక్షలో మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్లపై ముందే చెప్పాం

**- బిజెపి అధ్యక్షుడు రాంచందర్ రావు**



**హైదరాబాద్,సెప్టెంబర్ 8( వెలుతురు):**

బిసి రిజర్వేషన్లపై లీగల్ సమస్యలు వస్తాయని ముందే చెప్పామని బిజెపి అధ్యక్షుడు రాంచందర్ తెలిపారు. బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలు ఆడుతోందని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. న్యాయ నిపుణులను ముందు సంప్రదించారా? అని రిజర్వేషన్ల విషయంలో బిజెపి ఎక్కడ అడ్డుపడింది? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ చేయలేక తమపై నెపం వేయవద్దని దుయ్యబట్టారు. రాష్ట్రంలో బిజెపికి అధికారం ఇస్తే బిసిల 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ కు చిత్త శుద్ధి లేకుండా తమపై నిందలు వేస్తున్నారని రాంచందర్ ధ్వజమెత్తారు. బీసీ రిజర్వేషన్లకు భాజపా వ్యతిరేకమని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ పేరుతో ద్రోహం చేసిందని ఆరోపించారు. తెలంగాణ బీసీలను కాంగ్రెస్ మోసం చేస్తుందని విమర్శించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు కల్పించకుండా కామారెడ్డి గడ్డ మీద మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదన్నారు. పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల రాష్ట్రానికి రావాల్సిన రూ. 3వేల కోట్లు- ఆగిపోయాయని చెప్పారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలకు రాజ్‌నాథ్ సింగ్ వస్తున్నారని, అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని పేర్కొన్నారు.

# ఉపరాష్ట్రపతి ఎన్నికకు దూరం

**- బిజూజనతాదళ్ ప్రకటన**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్8( వెలుతురు):**

ఉప రాష్ట్రపతి ఎన్నిక మంగళవారం జరగనున్న నేపథ్యంలో పలు రాజకీయ పార్టీలు తమ నిర్ణయాలను ప్రకటిస్తున్నాయి. ఈ ఎన్నికలకు దూరంగా ఉండనున్నట్లు- ఇప్పటికే భారత రాష్ట్ర సమితి ప్రకటించగా.. తాజాగా ఒడిశాలోని ప్రధాన ప్రతిపక్షపార్టీ బిజూ జనతాదళ్ సైతం అదే వైఖరిని అవలంబిస్తూ నిర్ణయం తీసుకుంది. మంగళవారం జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నిక ఓటింగ్‌లో తమ పార్టీ ఎంపీలు దూరంగా ఉంటారని బీజేడీ రాజ్యసభ ఎంపీ సస్మిత్ పాత్రా దిల్లీలో వెల్లడించారు. పార్టీ ఎంపీలు, రాజకీయ వ్యవహారాల కమిటీ-(పీఏసీ)తో సంప్రదింపుల అనంతరం బీజేడీ అధినేత, మాజీ సీఎం నవీన్ పట్నాయక్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు- దిల్లీలో ప్రకటించారు. భాజపా నేతృత్వంలోని ఎన్డీయే, కాంగ్రెస్ సారథ్యంలోని ఇండియా కూటమిలకు తమ పార్టీ సమాన దూరం కొనసాగించాలనే విధానంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపారు. తమ దృష్టి అంతా రాష్ట్రాభివృద్ధి, 4.5 కోట్ల మంది ప్రజల అభ్యున్నతిపైనేనని పాత్రా స్పష్టం చేశారు. బిజూ జనతాదళ్‌కు రాజ్యసభలో ఏడుగురు ఎంపీలున్నారు. ఉపరాష్ట్రపతి పోలింగ్ మంగళవారం జరగనుంది. ఎన్డీయే అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ పోటీ-పడుతుండగా.. విపక్ష కూటమి తరఫున తెలంగాణకు చెందిన జస్టిస్ సుదర్శన్‌రెడ్డి బరిలో ఉన్న విషయం తెలిసిందే.

# సీపీఎస్ ఉద్యోగులకు ప్రభుత్వం తీపికబురు

**- మొదటి విడుత డీఏ బకాయిల విడుదల**

**అమరావతి,సెప్టెంబర్ 8( వెలుతురు):**

సీపీఎస్ ఉద్యోగులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు చెప్పింది. మొదటి విడుత డీఏ బకాయిలను విడుదల చేసింది ఏపీ ప్రభుత్వం. త్వరలోనే మిగిలిన సీపీఎస్ ఉద్యోగులు అందరికీ 90శాతం బకాయిలు చెల్లించేందుకు ఏర్పాట్లు చేసింది. సుమారు ఆరు విడుతలుగా ఈ మొత్తం చెల్లింపునకు నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఒక్కో ఉద్యోగికి రూ. 40వేల నుంచి రూ.70వేల వరకు సోమవారం వారి అకౌంట్లకు జమచేసింది ప్రభుత్వం. మిగిలిన వారికి ఆరు విడతల్లో అంటే ఒక్కో ఉద్యోగికి రూ. 2 లక్షల నుంచి రూ.4 లక్షల వరకూ బకాయిలు చెల్లించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. డీఏ బకాయిల విడుదల పట్ల ఏపీ సచివాలయ సీపీఎస్ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు కోట్ల రాజేష్, నాపా ప్రసాద్‌లు హర్షం వ్యక్తం చేశారు.

# క్రీడలను విస్మరించిన కార్పోరేట్ స్కూళ్లు

**- ఇరుకు గదుల్లో బోధనతో మానసిక ఒత్తిడి**



**హైదరాబాద్,సెప్టెంబర్8( వెలుతురు):**

పట్టణాల్లో కార్పోరేట్ స్కూల్ కల్చర్ వచ్చాక క్రీడలను పూర్తిగా విస్మరించారు. క్రీడలకు అవకాశం లేకుండా చదువులు కొనసాగుతున్నాయి. పైరవీలుచేసి అనుమతులు తెచ్చుకుంటున్న కార్పోరేట్ విద్యాసంస్థలు అపార్ట్‌మెంట్ లాంటి గదుల్లో చదువులు కొనసాగిస్తూ, క్రీడలను విస్మరించాయి. కేవలం ఇరుకుగదుల్లో పిల్లలను బందీలను చేశారు. పుస్తకాలను బట్టీ పట్టించడం తప్ప మరోటి వారికి తెలియకుండా చేస్తున్నారు. క్రీడా పోటీలలో పాల్గొన్న విద్యార్థులు ఏక కాలంలో చదువులపై, ఆటలపై దృష్టి సారించలేరు. అటువంటి విద్యార్థులకు ఉన్నత చదువులలో రిజర్వేషన్ సౌకర్యం ఉండాలి. ఉద్యోగాలలో రిజర్వేషన్ల వల్ల క్రీడాకారులకు భవిష్యత్ ఉపాధికి హామీ ఉంటే క్రీడల్లో తమ పిల్లల్ని ప్రోత్స హించే తల్లిదండ్రుల సంఖ్య క్రమంగా పెరగడానికి అవకాశాలు ఉంటాయి. క్రీడలకు సరైన ప్రోత్సహకాలు లేక ఎంతోమంది భావిక్రీడాకారులు మట్టిలో మాణిక్యాల వలే మిగిలిపోయారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు కూడా దినసరి కూలీలాగా చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ కాలం వెళ్ళదీస్తున్న ఘటనలు చూస్తూనే ఉన్నాం. అలాగే క్రీడాకారులకు ఉద్యోగాల్లో 2శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకున్న నిర్ణయం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. అందుకు అనుగుణంగా పాఠ్యాంశాలను, కరికులమ్‌ను మార్చాలి. పాఠశాల స్థాయి నుంచి నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి భవిష్యత్తులో సామాజిక మార్పునకు దోహద పడుతుందని రుజువు చేయాలి. అలాగే తమ ప్రతిభ ద్వారా దేశానికి, రాష్ట్రాలకి కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టే క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడం ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల బాధ్యత. ర్యాంక్‌లు, మార్కులకోసం పోటీపడే ప్రస్తుత కాలంలో ఆటలు ఆడితే పిల్లలు పాడవుతారని, చదువుల్లో వెనకబడతారనే తల్లిదండ్రులు ఆలోచిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు క్రీడా సాంస్కృతిక కళల పట్ల ఆసక్తి చూపించడం లేదు. దానికి కారణాలు కూడా లేకపోలేదు. గ్రామస్థాయిలో సరైన సదుపాయాలు లేకపోవడం, క్రీడలను ప్రోల్సహించేలా పరికాలు, క్రీడా సామాగ్రి లేకపోవడం, ఆడుకోవడానికి మైదానాలు లేకపోవడం వంటి కారణాలూ ఉన్నాయి. విద్యా సంస్థలు సైతం వీటిని ప్రోత్సహించడం లేదు. అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వరంగ సంస్థలు, ఎయిడెడ్ సంస్థల్లో క్రీడాంశాలలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు రిజర్వేషన్ సౌకర్యం వర్తించే విధంగా చూడాలి. నిజమైన క్రీడాకారులకు రిజర్వేషన్ల ఫలాలు దక్కేలా అన్ని శాఖలు సమిష్టి కృషి చెయ్యాలి. ఈ ఫలితాలు పొందిన క్రీడాకారులు భావి క్రీడాకారులను ప్రోత్సహించాలి. అలాగే ఫీజుల దోపిడీని అరికట్టేలా కఠినచర్యలు తీసుకోవాలి. అప్పుడే ప్రైవేట్ పెత్తనం పోగలదు.

# జిల్లాలో ఎక్కడా యూరియా కొరత లేదు

**- నిల్వ చేసుకోవాలన్న ఆలోచన వద్దు**

**- రైతులకు మంత్రి అచ్చన్నాయుడు సూచన**



**శ్రీకాకుళం,సెప్టెంబర్8( వెలుతురు):**

ఏడాది అంతటికి ఒకేసారి యూరియా నిల్వ చేసుకోవాలనే రైతులు ఆలోచనతోనే యూరియా సమస్య తలెత్తిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చెప్పుకొచ్చారు. ఎకరాకు 25 కేజీల యూరియా వాడాలని సూచించారు. ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని 25 కేజీల చొప్పున మూడు విడుతలుగా రైతులకు అందిస్తామని స్పష్టం చేశారు. యూరియా కొరతపై అన్నదాతలు ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఎరువుల నిల్వలు పుష్కలంగా ఉన్నాయని ఉద్ఘాటించారు. సోమవారం శ్రీకాకుళం రూరల్ మండలం తండెంవలస గ్రామంలో ఎరువులపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అలాగే, యూరియా పంపిణీ కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు ఎమ్మెల్యే గొండు శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. ఇది వ్యవసాయ శాస్త్రజ్ఞుల సూచనలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయం తీసుకున్నాయని తెలిపారు. దేశంలో దీనికి సంబంధించిన సర్వేలు నిర్వహించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి ఆలోచనలు చేశాయని వివరించారు మంత్రి అచ్చెన్నాయుడు. ఈ సంవత్సరం 70శాతం మార్క్‌ఫెడ్‌కు, 30 శాతం ప్రైవేట్ షాపులకు కేటాయించారని గుర్తుచేశారు. యూరియా రాదేమోనని మూడు విడతల్లో వేయాల్సిన దానిని ఒకేసారి అన్నదాతలు తీసుకుని నిల్వ చేయడంతోనే యూరియా సమస్య వచ్చిందని తెలిపారు. మార్క్‌ఫెడ్ ద్వారా యూరియా సరఫరా చేస్తున్నామని స్పష్టం చేశారు. అవసరమైతే ఇంటింటికీ యూరియా ఇస్తామని వెల్లడించారు. రూ.300 కంటే ఎక్కువకు యూరియా అమ్మితే చట్టపరమైన చర్యలు ఉంటాయని మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరించారు.



# తెరుచుకున్న శ్రీవారి ఆలయం

**- గ్రహణంతో శుద్ధి కార్యక్రమాల అనంతరం దర్శనం**

**తిరుమల,సెప్టెంబర్8( వెలుతురు):**

చంద్రగ్రహణం ముగియగానే తిరుమలలో ఆలయ ద్వారాలు మళ్లీ భక్తుల కోసం తెరుచుకున్నాయి. గ్రహణం కారణంగా మూసివేసిన ఆలయాన్ని శుద్ధి కార్యక్రమాల అనంతరం తిరిగి ప్రారంభించారు. గ్రహణం వీడిన వెంటనే ఆలయంలో సంప్రోక్షణ, పవిత్ర కైంకర్యాలు నిర్వహించారు. అనంతరం కలియుగ దైవం శ్రీనివాసుడికి ఏకాంతంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. ఈ పూజల తర్వాత భక్తులకు స్వామివారి దర్శనానికి అనుమతి ఇచ్చారు. ఈ సందర్భంగా వీఐపీ బ్రేక్ దర్శనాలను నిలిపివేయడం జరిగిందని టీటీడీ అధికారులు చెప్పారు. అలాగే, శ్రీవారి సర్వదర్శనం కోసం భక్తులకు జారీ చేసే టోకెన్లు కూడా రద్దు చేస్తున్నట్లు- తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు అధికారులు తెలియజేశారు. సాధారణంగా తెల్లవారుజామునే శుద్ధి కార్యక్రమాలు పూర్తిచేసి ఆలయ ద్వారాలను తెరిచారు. గ్రహణం కారణంగా ఏర్పడిన ఈ ప్రత్యేక పరిస్థితుల మధ్య, తిరుమలలో శ్రీవారి దర్శనం కోసం వేలాది మంది భక్తులు తరలివస్తున్నారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తటస్థంగా బిఆర్ఎస్

**- ఓటింగ్ దూరంగా ఉండాలని నిర్ణయించినట్లు సమాచారం**

**హైదరాబాద్,సెప్టెంబర్8( వెలుతురు):**

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బిఆర్ఎస్ ఎవరికి ఓటేయాలో తేల్చుకోలేక పోయింది. దీంతో నేడు జరుగనున్న భారత ఉప రాష్ట్రపతి ఎన్నికలకు దూరంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ ఒక నిర్ణయానికి వచ్చినట్టు- తెలుస్తోంది. ఎన్డీఏ, ఇండియా కూటమి.. రెండూ తెలంగాణకు ద్రోహం చేశాయంటోన్న బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో తటస్థ వైఖరి అవలంభించాలని చూస్తున్నట్టు- సమాచారం. ఉప రాష్ట్రపతి ఎన్నికలకు దూరంగా ఉండాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నట్టు-, ప్రస్తుతం దేశ రాజకీయ పరిస్థితుల నేపధ్యంలో ఇదే సరైన నిర్ణయమని బీఆర్ఎస్ అధినేత భావిస్తున్నట్టు-గా ఆ పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది. దీనికి సంబంధించి నేడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధికారికంగా ప్రకటన చేసే అవకాశం ఉంది. బీఆర్ఎస్ కు రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్న సంగతి తెలిసిందే.

బీఆర్ఎస్ తాజా నిర్ణయంతో తెలంగాణ కాంగ్రెస్ అగ్గి మీద గుగ్గిలమవుతోంది. బీఆర్ఎస్- బీజేపీ చీకటి ఒప్పందం బట్టబయలు అయిందని ఆ పార్టీ విమర్శిస్తోంది. ఉపరాష్ట్రపతి ఎన్నికకు దూరం ఉండడం పరోక్షంగా బీజేపీకి మేలు చేయడం మాత్రమే అని చెడ్డీలు వేసుకొని రాజకీయాలను టీ-వీలో చూసే పిల్లవాడికి కూడా తెలుసు అంటూ ఆ పార్టీ అధికార ప్రతినిధి సామ రామ్మోహన్ రెడ్డి విమర్శించారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ సందేశంలో పేర్కొన్నారు. ఇదే బీఆర్ఎస్- బీజేపీ అసలు స్వరూపమని కూడా సామా విమర్శించారు.

# భారత్ ఫస్ట్ మా నినాదం

**- ఎన్డీఎ కూటమి అభ్యర్థికే మా ఓటు**

**- కూటమిలో ఉంటూ ఇతరకు ఓటెలా వేస్తాం**

**- ఉపరాష్ట్రపతి అయినా..మరే ఎన్నికైనా ఒకే నిర్ణయం**

**- హిందీ నేర్చుకోవడంలో తప్పులేదు...**


**- విద్యార్థులు ఎన్ని భాషలైనా నేర్చుకోవచ్చు**

**- ఇండియా టుడే సౌత్ కాన్‌క్లేవ్ లో మంత్రి లోకేశ్**



**అమరావతి,సెప్టెంబర్8( వెలుతురు):**

తమ పార్టీ బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి ఎల్లప్పుడూ మద్దతు చేస్తుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. రాబోయే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కి తమ మద్దతు ఉంటుందన్నారు. టీడీపీ ఎన్డీఏలో చేరిందని, మేము ఈ కూటమికి నిబద్ధతతో మద్దతు ఇస్తున్నట్లు చెప్పారు.ఇండియా టుడే సౌత్ కాన్‌క్లేవ్ 2025కు ఆంధ్రప్రదేశ్ మంత్రి, యువ నేత నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అడిగిన కీలక ప్రశ్నలకు లోకేష్ స్పష్టమైన సమాధానం చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై మాకు పూర్తి నమ్మకం ఉందని, ఎన్డీఏ అభ్యర్థిని మేము సపోర్ట్ చేస్తామని అన్నారు. సరైన సమయం, సరైన స్థలం, సరైన నాయకత్వం అన్నీ కలిస్తేనే గొప్ప మార్పు వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అది ఉపరాష్ట్రపతి ఎన్నికలైనా, ఇతర ఎన్నికలైనా మా స్టాండ్ క్లియర్‌గా ఎన్డీఏ అభ్యర్థికే ఉన్నట్లు- తెలిపారు. ఎన్డీఏ మొదట తమ అభ్యర్థిని ప్రకటించిన తర్వాత, తన ఎంపీలతో కలిసి ఢిల్లీలో సీపీ రాధాకృష్ణన్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు- లోకేష్ గుర్తు చేశారు. కానీ ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరుని తర్వాత ప్రకటించిందని అన్నారు. అప్పటికే టీడీపీ మద్దతు సీపీఆర్‌కు ప్రకటించినట్లు- చెప్పారు. మేము సీపీఆర్‌కి సపోర్ట్ చేస్తున్నామని వాళ్లకు తెలుసు. అయినా, వాళ్లు కావాలనే పొలిటికల్ గేమ్ ఆడుతున్నారని, అలాంటి రాజకీయాలకు మేము లొంగమని లోకేష్ స్పష్టం చేశారు. ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన వ్యక్తి. తెలుగు వ్యక్తికి మీరు ప్రాధాన్యత ఇస్తారా లేదా జాతీయ రాజకీయాలా అని అడిగినప్పుడు, లోకేష్ టీడీపీ స్లోగన్.. భారత్ ఫస్ట్ అని పేర్కొన్నారు. మా ఎజెండా భారత్ ఫస్ట్. ఇది చాలా క్లియర్. దేశాన్ని ముందుండి నడిపించే నాయకత్వానికి మేము సపోర్ట్ చేస్తామన్నారు. మోదీ నాయకత్వానికి 100 శాతం మద్దతు ఇస్తామని, ఉపరాష్ట్రపతి ఎన్నికల వల్ల మా ఫోకస్ మారదని లోకేష్ స్పష్టం చేశారు. చంద్రబాబు నాయుడు దేశ రాజకీయాల్లోకి వస్తారా అని ప్రశ్నించినప్పుడు..లోకేష్ చంద్రబాబు నాయుడు లక్ష్యాన్ని వివరించారు. చంద్రబాబు రెండు కళ్లూ ఆంధ్రప్రదేశ్‌పైనే ఉన్నాయని, ఆయన లక్ష్యం ఒకటే. ఆంధ్రప్రదేశ్‌ని నంబర్ వన్ రాష్ట్రంగా మార్చడం. ఇందులో ఎలాంటి సందేహం లేదన్నారు. మేము గల్లీ లీడర్స్, ఢిల్లీ లీడర్స్ కాదన్నారు. మాకు గల్లీ పొలిటిక్స్ ఇష్టం. మా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే మా గోల్ అని రూమర్స్‌కి ఫుల్‌స్టాప్ పెట్టారు. 2029 ఎన్నికల వరకు మేము ఎన్డీఏ ప్రభుత్వానికి మద్దతు ఇస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానాన్ని నారా లోకేశ్ సమర్థించారు. నూతన జాతీయ విద్యావిధానంలో మూడు భాషలు నేర్చుకోవాలని చెబుతున్నప్పటికీ ఎక్కడా హిందీ తప్పనిసరి అని చెప్పలేదని అన్నారు. 'నేను దిల్లీలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌ను కలిశాను. మాతృభాషలో బోధనపై దృష్టిపెట్టాలని ఆయన స్పష్టంగా చెప్పారు. ఒక భారతీయుడిగా మాతృభాష ప్రాధాన్యం నాకు తెలుసు. అలాగే హిందీ నేర్చుకోవడం ఎంత ముఖ్యమో తెలుసు' అని వ్యాఖ్యానించారు. తన సొంత అనుభవాన్ని లోకేశ్ వివరిస్తూ తాను కూడా మూడు భాషలు నేర్చుకున్నానని వెల్లడించారు. 'నేను మూడు భాషలు నేర్చుకున్న విద్యార్థిని. నా కుమారుడు కూడా అదే పని చేస్తున్నారు. ఇవాళ పిల్లలు ఐదు భాషలు నేర్చుకుంటున్నారు. జర్మన్, జపనీస్ ఇలా ఎన్నో భాషలు ఉన్నాయి. అవి నేర్చుకుంటే ఆ దేశాల్లో పని చేయడానికి వీలవుతుందని వివరించారు. ఉత్తరాది రాష్ట్రాల్లో కూడా దక్షిణాది భాషలు నేర్చుకోవాలా? అని ప్రశ్నించగా 'ఎందుకు నేర్చుకోకూడదు? ఆంధ్రప్రదేశ్‌లోని సరిహద్దు ప్రాంతాల్లో ఒడియా, తమిళ్, కన్నడ మాధ్యమాల్లో బోధించమని ఆదేశాలు జారీ చేస్తున్నాం. పిల్లలు తాము కోరుకునే భాష నేర్చుకోవాలి. రాజకీయ నిర్ణయాల ఆధారంగా అది జరగకూడదు' అని పేర్కొన్నారు.



# అంపశయ్య నవీన్, అంతడుపల రమాదేవిలకు పొన్నం సత్తయ్య జీవితసాఫల్య పురస్కారం

**ఈ నెల 13 న రవీంద్ర భారతిలో ప్రధానం**

**మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 08:** మంత్రి పొన్నం ప్రభాకర్ గారి తండ్రి పొన్నం సత్తయ్య గౌడ్ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఏటా రచయితలకు, కళాకారులకు అందించే పొన్నం సత్తయ్య జీవితసాపల్య పురస్కారాలకు ఈ ఏడాది సాహిత్యం విభాగంలో ప్రముఖ నవలా రచయిత అంపశయ్య నవీన్, కళారంగంలో అంతడుపల రమాదేవి లు ఈ అవార్డులకు ఎంపికయ్యారు. ఎంపిక కమిటీ కన్వీనర్ డా.పొన్నం రవిచంద్ర సారధ్యంలో జ్యూరీ కమిటీలో సీనియర్ పాత్రికేయులు కేంద్ర సమాచార శాఖ మాజీ కమిషనర్ మాడభూషి శ్రీధర్, సీనియర్ జర్నలిస్ట్ దిలీప్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, రచయిత్రి అయినంపూడి శ్రీ లక్ష్మి సభ్యులుగా ఉన్న కమిటీ ఈ వార్డులను ఎంపిక చేసి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఎంపిక పత్రాన్ని అందచేసారు. గత మూడు సంవత్సరాలు ఈ అవార్డులను సాహిత్య విభాగంలో నాళేశ్వరం శంకరం, నలిమెలా భాస్కర్, చంద్రబోస్ లు అందుకోగా కళాకారుల విభాగంలో ఒగ్గు ధర్మయ్య, కామ్రేడ్ విమలక్క, బలగం ఫేమ్ కొమురమ్మ అందుకున్నారు. ఈ సంవత్సరం కమిటీ పలువురు రచయితలు, కళాకారుల పేర్లను పరిశీలించి అంపశయ్య నవీన్, అంతడుపుల రమాదేవి పేర్లను ఎంపిక చేశారు.








అంపశయ్య నవీన్

నవీన్ రచనలు నిజాయితీ, సామాజిక చైతన్యం ,వ్యక్తిగత మానసిక స్థితులకు ప్రతిబింబంగా నిలుస్తాయి. వీరి రచనలు ఎక్కువగా వస్తూ ఆధారిత , విప్లవాత్మక మనో వైజ్ఞానిక కోణంలో ఉంటాయి. తెలుగు నవలా జానర్ లో సైకలాజికల్ రియలిజం తీసుకొచ్చిన రచయితల్లో అగ్రగణ్యుడు.

అంతడుపుల రమాదేవి

రమాదేవి తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ పాటలు ,తెలంగాణ అస్తిత్వ గానాలతో తనదైన స్వరాలతో






దశాబ్దల కాలం నుండి ఎన్నో భక్తిగీతాలు తెలంగాణ జానపద పాటల తో ఉత్తేజపరుస్తున్న కళాకారిణి ప్రజా గాయని అంతడుపుల రమాదేవి. పొన్నం సత్తయ్య 15వ వర్ధంతి సందర్భంగా ఈనెల 13వ తేదీ సాయంత్రం 6 గంటలకు రవీంద్రభారతిలో ఈ అవార్డులను ప్రధానం చేయనున్నారు. అవార్డు గ్రహీతలకు రూ.51 వేల నగదుతో పాటు మెమెంటో, ప్రశంసా పత్రాన్ని అందించడం జరుగుతుంది. పొన్నం అశోక్ గౌడ్ ఉపాధ్యక్షులు పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్టు

# ఆత్మప్రబోధానుసారం ఓటేయండి

**- ఎంపిలకు జస్టిస్ సుదర్శన్ రెడ్డి వినతి**




**న్యూఢిల్లీ,సెప్టెంబర్8( వెలుతురు):** ఆత్మప్రబోధానుసారం ఓటేయాలని ఇండియా కూటమి తరఫున బరిలో నిలిచిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి.. పార్లమెంటు– సభ్యులను కోరారు. దేశం పట్ల ప్రేమ ఉంటే తనను ఉప రాష్ట్రపతిగా గెలిపించాలని, తాను వ్యక్తిగా మద్దతు కోరడం లేదని అన్నారు. కొన్ని దశాబ్దాల పాటు– ప్రజాసేవలో అనుభవం ఉన్న తనకు ప్రజాస్వామ్య తీరుతెన్నులు తెలుసునని జస్టిస్ సుదర్శన్‌రెడ్డి తెలిపారు. తనకు అవకాశమిస్తే పార్లమెంటరీ సంప్రదాయాలను నిష్పాక్షికంగా, హుందాగా పరిరక్షిస్తానని హామీ ఇచ్చారు. తాను మాజీ ఉప రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను అనుసరిస్తూ జాతీయ ప్రయోజనాలను కాపాడతానన్నారు. తక్షణ రాజకీయ ఒతిళ్లకు లోను కాకుండా.. సమాఖ్య స్ఫూర్తిని పరిరక్షిస్తానని, నిబంధనల్ని అమలు చేయడంతోనే సరిపెట్టు–కోకుండా చర్చల పవిత్రతను కాపాడుతానని హామీ ఇచ్చారు.సర్వసత్తాక ప్రజాస్వామ్య రిపబ్లిక్‌గా భారతదేశ విలువలను గౌరవించేందుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీకీ విధేయంగా ఉండాల్సిన అవసరం లేదని, ఏ పార్టీ విప్ జారీ చేయదని తెలిపారు. రహస్య బ్యాలెట్ ప్రకారం ఓటింగ్ జరుగుతుందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికీ తమ అంతరాత్మ ప్రభోదాన్ని అనుసరించాల్సిన నైతిక బాధ్యత ఉందన్నారు. ఈ మేరకు ఉభయ సభల ఎంపీలకు జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఆదివారం లేఖ రాశారు. తనను ఎన్నుకుంటే.. పార్లమెంట్ సంప్రదాయాన్ని కాపాడినట్లు, చర్చల హుందాతనాన్ని పునరుద్ధరించినట్లు అవుతుందన్నారు. తనకు ఓటు వేయడం భారతదేశ స్ఫూర్తికి ఓటు– వేయడమేనని, భవిష్యత్తు తరాలు గర్వపడేలా మన రిపబ్లిక్‌ను కాపాడాలని పిలుపునిచ్చారు. దేశంలో ప్రజాస్వామిక విలువలు క్షీణిస్తున్నాయని, హక్కులు ప్రమాదంలో పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.

# జస్టిస్ సుదర్శన్ రెడ్డికే ఓవైసీ మద్దతు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్8( వెలుతురు):**



ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి, జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మజ్లిస్ తన మద్దతు ప్రకటించింది. సీఎం రేవంత్‌రెడ్డి మజ్లిస్ చీఫ్ అసదుద్దీన్ ఒవైసీకి ఫోన్ చేసి జాతీయ ప్రయోజనాల దృష్ట్యా జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని కోరిన నేపథ్యంలో.. ఆ మేరకు పార్టీ నిర్ణయం తీసుకుందని తెలిపింది. ప్రస్తుత పరిస్థితుల్లో జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వడమే సమంజసమని భావిస్తున్నట్లు ఒవైసీ పేర్కొన్నారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపినట్లు– 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. ఆయనకే తమ ఓటు అని ఓవైసీ ప్రకటించారు. మజ్లస్ పక్షాన పార్లమెంటులో ఓవైసీకి ఒక్కరికే ఓటుంది.

# వాహన కొనుగోలు దారులకు దసరా బొనాంజా

**- జీఎస్టీ తగ్గించడంతో ఆగిపోయిన క్రయవిక్రయాలు**

**- దసరా నాటికి కొత్త వాహనాల కోసం ఎదురు చూపు**

**ముంబై,ఆగస్ట్8( వెలుతురు):** అధిక ధరలతో ఆందోళన చెందుతున్న సామాన్యులకు కేంద్రం సవరించిన జీఎస్టీ భారం ఊరట కలిగిస్తుంది. కొత్తగా జీఎస్టీ మూడు స్లాబులుగా విభజించారు. పాత విధానంలో ఉన్న 12శాతం, 28శాతం స్లాబులను పూర్తిగా తీసివేస్తూ.. 5శాతం, 18శాతంతో పాటు విలాసవంతమైన వాటిపై 10శాతం జీఎస్టీని చేర్చుతూ కొత్త సంస్కరణలకు కేంద్రం తీసుకువచ్చింది. దీంతో వాహనరంగంలో మార్పులు కానరానున్నాయి. ప్రధానంగా అనేక రకాల వాహనాల ధరలు భారీగా తగ్గనున్నట్లు ఆటో మొబైల్ రంగ విశ్లేషకులు వెల్లడిస్తున్నారు. నిత్యావసర వస్తులపై పన్నుల భారాన్ని భారీగా తగ్గించింది. ప్రధానంగా హెయిర్ ఆయిల్ షాంపులు, నెయ్యి, చీజ్, నామ్కిన్లు, వంట పాత్రలు, తదితర వాటిపై ఉన్న 12శాతం, 18శాతం జీఎస్టీని తగ్గించి 5శాతం జీఎస్టీ స్లాబులో చేర్చారు. అలాగే ఆరోగ్య జీవిత బీమాలపై గతంలో 18శాతం ఉన్న జీఎస్టీని పూర్తిగా తొలిగించి జీరో జీఎస్టీగా మార్చటం కూడా ప్రజలకు ఊరట కలిగించేవే. అలాగే ఆరోగ్యానికి సంబంధించిన దయాగ్నస్టిక్ కిట్లు–, గ్లూకోమీటర్లు కళ్లద్దాలు కూడా జీరో జీఎస్టీ పరిధిలోకి రావటం మధ్య తరగతి ప్రజలకు భారీ ఊరటగా చెబుతున్నారు. అలాగే విద్యకు సంబంధించిన మ్యాప్‌లు, పుస్తకాలు, క్రేయాన్‌లు, ఎరేజర్‌లు తదితర విద్య, విద్యార్థులకు సంబంధించిన వాటిపై గతంలో ఉన్న 5శాతం 12 శాతం జీఎస్టీని పూర్తిగా తొలగించి, జీరో జీఎస్టీ పరిధిలోకి తీసుకుని రావటం పేద విద్యార్థులకు ఊరట కలిగించే అంశం. ఇక వీటితోపాటు– అనేక ఎలక్ట్రిక్రల్ ఉత్పత్తులతో పాటు– ఇతర నిత్యావసర వస్తువులపై జారీగా జీఎస్టీ తగ్గింపులు చేస్తుండటంతో 22వ తేదీ కోసం కొనుగోళుదారులు ఎదురు చూస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్త జీఎస్టీ టారిఫ్‌లను ప్రకటించటంతో వాహనరంగ మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ నెల 22వ తేదీ నుంచి అనేక వస్తువులు, వాహనాలపై జీఎస్టీ భారం భారీగా తగ్గుతుండటంతో ప్రజలు ఎంతమేరకు తగ్గుతాయో అని ఎదురు చూస్తున్నారు. కొనుగోళ్లను మరో రెండు వారాలు వాయిదా వేసుకుంటున్నారు. రానున్నది దసరా సీజన్ కావడంతో వాహనాలు కొనుగోలు చేయడం ఆనవాయితీ. అయితే దసరాకు కొనే వాళ్లంతా కొత్త బుకింగ్‌లు వాయిదా వేసుకున్నారు. 22 తరవాతనే వారు ప్లాన్ చేసుకుంటున్నారు. సెకండ్ హ్యాండ్ వాహనాల కొనుగోలుపై కూడా ప్రభావం కనపడనుంది. వీటితోపాటు– వ్యవసాయరంగానికి సంబంధించిన ట్రాక్టర్లు, పురుగు మందులు, నీటిపారుదల శాఖకు సంబంధించిన మోటార్లు, విద్యకు సంబంధించిన పుస్తకాలు, ఇతర వాటిపై కూడా జీఎస్టీ తగ్గింపు ప్రభావం ఉండనుంది. ఈ క్రమంలో 22వ తేదీ వరకు కొనుగోళ్లు నెమ్మదించే అవకాశం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. దీంతో ప్రస్తుత కొనుగోళ్లు తగ్గి మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపనుంది. దసరాకు పది రోజుల ముందు సెప్టెంబరు 22వ తేదీ నుంచే తగ్గించిన కొత్త జీఎస్టీ అమల్లోకి వస్తుందని కేంద్రం ప్రకటించింది. ప్రధానంగా జీఎస్టీల తగ్గింపు ప్రభావం వాహన మార్కెట్‌పై తీవ్రంగా కనిపించనుంది. సెప్టెంబరు 3న కొత్త జీఎస్టీ శ్లాబులను ప్రకటించటంతో వాహనాలు కొనుగోలు చేయాలనుకునేవారు ఆలోచనలో పడ్డారు. కొత్త జీఎస్టీలో 28శాతం నుంచి 18శాతానికి వాహనాలపై జీఎస్టీని తగ్గించారు. 10శాతం జీఎస్టీ తగ్గుతుండటంతో వాహనాలు కొనుగోలు చేసేవారు మరో రెండువారాలు నిరీక్షించేందుకు సిద్ధమయ్యారు. మధ్యతరగతి ప్రజలు అధికంగా వినియోగించే 350 సీసీలోపు బైకులపై జీఎస్టీని ప్రభుత్వం 28శాతం నుంచి 18శాతానికి తగ్గించింది. పదిశాతం జీఎస్టీ తగ్గుదలతో భారీగా ధరల్లో మార్పు కనిపిస్తుంది. అలాగే 100 సీసీ, అపై సామర్థం ఉన్న బైకుల ధర రూ.1 లక్షకు పైగా ఉన్నాయి. ఇక ఇటీ–వల ఎక్కువ క్రేజీ ఉన్న ఎలక్ట్రిక్రల్ బైక్‌ల ధర రూ.30 వేల నుంచి రూ.లక్షకుపైగా ఉన్నాయి. వీటిపై కూడా 10శాతం జీఎస్టీ తగ్గుదల ఉంది. ఈ లెక్కన ద్విచక్రవాహనాలపై కనిష్టంగా రూ. 6 వేల నుంచి గరిష్టంగా సుమారు రూ.12.50 కోట్ల వరకు ధరలు తగ్గనున్నాయి. దీంతో ప్రతీనెల బైకులపై గరిష్టంగా సుమారు రూ 12.50కోట్ల వరకు వినియోగదారులకు పన్ను తగ్గింపుతో లబ్దిచేకూరే అవకాశం ఉంది. అలాగే డీజిల్, పెట్రోల్, ఎలక్ట్రిక్రల్ కార్లపై కూడా జీఎస్టీ ప్రభావం తీవ్రంగానే ఉంది. కార్లపై కూడా 28శాతం జీఎస్టీని 18శాతానికి తగ్గించారు. 10శాతం జీఎస్టీ తగ్గుదలతో కార్లపై కనిష్ఠంగా రూ.90వేల నుంచి రూ.1.50లక్షల వరకు ధరలు తగ్గనున్నాయి. ఈ లెక్కన కార్లపై నెలకు రూ. 6 కోట్లు– నుంచి రూ.15కోట్ల వరకు జీఎస్టీ తగ్గింపుతో కొనుగోలుదారులకు లబ్ధిచేకూరే అవకాశం ఉందని అంచనా. మొత్తంగా జీఎస్టీ తగ్గింపుతో ప్రతిఏటా బైకులు, కార్ల కొనుగోళ్లపై సుమారుగా రూ.100 కోట్ల నుంచి రూ.150 కోట్ల వరకు వినియోగదారులపై జీఎస్టీ భారం తగ్గనుంది. కేంద్రం ప్రకటనతో ప్రస్తుతం షోరూముల్లో బుకింగ్‌లు భారీగా తగ్గిపోయాయని నిర్వాహకులు పేర్కొంటున్నారు. వాహనాలు కొనుగోలు చేయాలనుకునే వారు మరో రెండు వారాలు ఆగితే తగ్గింపు ధర లభిస్తుందనే ఆశతో ఉన్నారు. అయితే వాహనాలు కొనుగోలుదారులను ఆకర్షించేందుకు షోరూమ్ నిర్వాహకులు కొత్త ఆఫర్లను ప్రకటిస్తున్నారు. ముందుస్తుగా బుకింగ్ చేసుకుని 22వ తేదీ తర్వాతే డెలివరీ చేసుకోవచ్చునని ప్రకటిస్తున్నారు. కొన్ని కంపెనీలు 22వ తేదీ నాటికి వర్తించే జీఎస్టీనే తీసుకుంటామని హామీ ఇస్తున్నారు.మరోవైపు సెకండ్ హ్యాండ్ వాహనాలపై కూడా జీఎస్టీ తగ్గింపు తీవ్ర ప్రభావం చూపనుంది. ట్రాక్టర్లతో వ్యవసాయ సంబంధిత యంత్రాలపై భారీగా తగ్గింపులు రానున్నాయి. దీంతో పాటు– పురుగుల మందులపై కూడా జీఎస్టీని 5శాతానికి కుదించారు. దీంతో రైతులకు పురుగుల మందులపై భారీగా లబ్ధిచేకూరనుంది.



# దండిగా ఎరువులు ఉంటే ఎందుకు ఇవ్వరు

**- క్యూ లైన్లలో రైతులు పడిగాపులు పడుతుంటే చోద్యమా?**

**- ఎరువు కోసం ఏలూరు తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన**

**ఏలూరు,సెప్టెంబర్ 8( వెలుతురు):** భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ), ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఏలూరు తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. రైతులకు ఎరువులను సక్రమంగా అందించాలని, బ్లాక్ మార్కెట్లో ఎరువులు అమ్మకాలను అరికట్టాలని, రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాలని, రైతుల సమస్యలు తీరేంతవరకు పోరాడుతామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి డేగా ప్రభాకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా రైతుల కష్టాలను తీరుస్తామని, రైతులకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందిస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టిన తర్వాత రైతులు పడుతున్న కష్టాలను ఇబ్బందులను తొలగించడానికి ఏమాత్రం ప్రయత్నం చేయడంలేదని విమర్శించారు. రాష్ట్రంలోని రైతులు ఎండనక, వాననక ఎరువుల కోసం క్యూ లైన్లలో నిలబడి పడిగాపులు పడుతున్నారని,పెద్ద వయసు కలిగిన రైతులు క్యూ లైన్లలో నిలబడలేక చెప్పులు, కర్రలు, గొడుగులు, క్యూ లైన్లో పెట్టి ఎరువుల కోసం ఎదురు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం,అధికారులు



ఇవేమి పట్టనట్లు వేల మెట్రిక్ టన్నుల ఎరువులు ఉన్నాయని అబద్ధాలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. బ్లాక్ మార్కెట్లో యూరియా బస్తా వంద రూపాయలు అదనంగా, డీఏపీ బస్తా రెండు వందల అదనంగా నల్ల వ్యాపారుల విక్రయిస్తుంటే ప్రభుత్వం కనీస చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు.నానో ఎరువులను వాడుకోవాలని చెబుతున్న ప్రభుత్వం మాటలు వింటే రైతులు భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నానో ఎరువుల కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం కుమ్మ–కై–÷–క కృత్రిమ ఎరువుల కొరత సృష్టిస్తుందా అనే సందేహాన్ని వ్యక్తం చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరి పంట వేయవద్దని ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు ఎరువుల కోసం క్యూ లైన్లలో నిలబడవద్దని చెప్పడం చూస్తుంటే కూటమి ప్రభుత్వం రైతు సమస్యల పరిష్కారం కోసం ఎటువంటి చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇటు–వంటి వ్యాఖ్యల వలన రైతాంగానికి, వ్యవసాయానికి తీవ్ర నష్టం జరిగే పరిస్థితి ఉందని, ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న ఎరువుల కొరత సమస్యను పక్కదారి పట్టించే విధంగా మాట్లాడడం దారుణమని విమర్శించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం జరిగిన పొరపాట్లను సరిదిద్దుకునే విధంగా అధికారులను సమన్వయం చేసుకొని క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న ఎరువుల కొరతను నివారించే ప్రయత్నం చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతాంగానికి తక్షణమే యూరియా,డిఏపి వంటి ఎరువులను అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తులో ఈ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ??సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఎరువుల కొరత వలన అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులకు ఎరువులను సరిపడా అందించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు అన్ని ఎమ్మార్వో కార్యాలయాలు వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం, అధికారులు ఎరువులు సరిపడా ఉన్నాయని చెబుతున్నా రాష్ట్రంలోని రైతులు క్యూ లైన్లలో నిలబడి పడిగాపులు కాస్తున్న విషయం అధికారులు దృష్టికి ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. క్యూలైన్లలో రైతులను నిలబడవద్దని చెబుతున్న ప్రభుత్వం ఇంటింటికి అందించే కార్యక్రమం ఏమన్నా చేపట్టారా అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఎరువులకు ప్రత్యామ్నాయంగా నానో ఎరువులను వినియోగించాలని చెబుతుంటే రైతులు మాత్రం నానో ఎరువుల వలన పంట దిగుబడి రాదని ఆవేదన వ్యక్తం చేస్తున్న విషయాన్ని ప్రభుత్వం అధికారులు పరిశీలించాలని తెలిపారు. కృత్రిమ ఎరువుల కొరతను సృష్టించడం ద్వారా నానో ఎరువులను వినియోగంలోకి తీసుకురావాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా అనే అనుమానాన్ని వ్యక్తం చేశారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్రంలో 70 శాతం మాత్రమే వ్యవసాయం సాగు చేస్తున్నారని అటు–వంటి పరిస్థితుల్లో ప్రభుత్వం అందించే యూరియా,డిఏపి అధికంగా ఉండాలి గాని కొరత ఎలా వచ్చిందనే అనుమానాన్ని వ్యక్తం చేశారు. 30శాతం సాగు తగ్గినప్పటికీ ప్రభుత్వం ఎరువులను అందించలేని దౌర్భాగ్య పరిస్థితుల్లో ఉందా అని ప్రశ్నించారు. బ్లాక్ మార్కెట్ కు తరలిపోతున్న యూరియా,డిఏపి లను అరికట్టి కూటమి ప్రభుత్వం తక్షణమే రైతులు ఎదుర్కొంటున్న ఎరువుల కొరత సమస్యను నివారించాలని డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ ఏలూరు జిల్లా వ్యాప్తంగా రైతులు ఎరువుల కోసం పడిగాపులు కాస్తూ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలకు ఇప్పుడు చేస్తున్న పాలనకు పొంతన లేదని విమర్శించారు. జిల్లా కలెక్టర్ స్థాయి నుండి అధికారులు అందరూ రైతులకు ఎరువుల కొరత లేదని అబద్ధాలను చెబుతున్నారని క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉంటూ రైతులకు యూరియా, డిఏపి అందుబాటులో లేదని తెలిపారు. గత పది రోజులుగా జిల్లా కలెక్టర్ పదే పదే జిల్లాలో ఎరువుల కొరత లేదని చెబుతున్నప్పటికీ జిల్లాలో అనేకచోట్ల రైతులు ఎరువులు కోసం క్యూ లైన్ లలో పడిగాపులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఎరువుల కొరత లేనప్పుడు జిల్లా ఇన్చార్జి మంత్రి గారు ఈరోజు ప్రత్యేకించి సమావేశం ఎందుకు ఏర్పాటు–చేశారని ప్రశ్నించారు. అధికారులు పొంతనలేని సమాధానాలు చెప్పకుండా రైతులకు సకాలంలో యూరియా డిఏపి వంటి ఎరువులను అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల తహసీల్దార్ గాయత్రికి వినతి పత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఏలూరు ఏరియా సమితి సహాయ కార్యదర్శి కురెళ్ల వరప్రసాద్, ఏరియా కార్యవర్గ సభ్యులు మావూరి విజయ, కొల్లూరి సుధారాణి, కొండేటి రాంబాబు, కొండేటి బేబీ, ఎంఎ హకీం, ఏరియా కౌన్సిల్ సభ్యులు భజంత్రీ శ్రీనివాసరావు, తమ్మిశెట్టి రమణయ్య, దాసిపల్లి ఆదినారాయణ, గుంజే శ్రీను, దాచేపల్లి ఎర్రయ్య, వెదురుపర్తి శారద,షరీఫ్,ముదపాక ధనలక్ష్మి, ముదపాక సత్యనారాయణ,తోట సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# కమల్, రజనీల మల్టీస్టార్ మూవీ

## కమల్ హాసన్ ఆసక్తికర వివరాలు

కోట్ల మంది సినీప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తోన్న మల్టీస్టారర్ అధికారికమైంది. ఇండస్ట్రీలో అగ్ర కథానాయకుల్లో ముందు వరుసలో ఉండే కమల్‌హాసన్, రజనీకాంత్‌లు ఇప్పుడు 46 ఏళ్ల తర్వాత కలిసి స్క్రీన్‌పై కనిపించనున్నారు. వీరిద్దరి కాంబోలో మల్టీస్టారర్ రానుందంటూ కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమాను కమల్‌హాసన్ అధికారికంగా ప్రకటించారు. దీంతో వీరి అభిమానులు సంబరపడుతున్నారు.ఇటీవల జరిగిన సైమా అవార్డుల వేడుకలో కమల్‌హాసన్ బిగ్ అప్‌డేట్ ఇచ్చారు. 'మీరు, రజనీకాంత్ కాంబినేషన్‌లో ఓ సినిమాను ఆశించవచ్చా' అని వ్యాఖ్యాత అడిగిన ప్రశ్నకు ఆయన ఆసక్తికర సమాధానమిచ్చారు. ప్రేక్షకులు మా కాంబినేషన్‌ను ఇష్టపడితే మంచిదే కదా.. వారు సంతోషంగా ఉంటే మాకూ ఆనందమే. మేమిద్దరం కలిసి నటించాలని ఎన్నోఏళ్లుగా ప్రయత్నిస్తూనే ఉన్నాం. కానీ, ఇన్ని రోజులు అది కుదర్లేదు. త్వరలోనే మీ ముందుకు కలిసి రానున్నాం. అది మిమ్మల్ని సర్‌ప్రైజ్ చేస్తుందని స్పష్టంచేశారు. దీంతో ఈ బిగ్ మల్టీస్టారర్ అధికారికమైంది. అయితే, ఈ ప్రాజెక్ట్ వివరాలు మాత్రం ఆయన పంచుకోలేదు. ఇక వీరిద్దరి మధ్య అభిప్రాయబేధాలు ఉన్నాయంటూ వస్తోన్న వార్తలపై కూడా కమల్ స్పందించారు. 'మా మధ్య ఎలాంటి భేదాలు లేవు. ఇవన్నీ మీరు సృష్టించుకున్నవే. మేం ఎప్పుడూ ఒకరికి ఒకరం పోటీ– అనుకోలేదు. మేమిద్దరం కలిసి నటించేందుకు అవకాశం కోసం ఎదురుచూశాం. ఒకరి సినిమాలు మరొకరం నిర్మించాలని కూడా ప్రయత్నం చేశాం అని కమల్ హాసన్ తెలిపారు.లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో వీరిద్దరి మల్టీస్టారర్ రానున్నట్లు– కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. లోకేశ్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా ఓ సినిమాని తెరకెక్కించనున్నారని, రజనీ – కమల్ ఇద్దరూ గ్యాంగ్‌స్టర్లుగానే సందడి చేయనున్నారని కోలీవుడ్‌లో చర్చ జరుగుతోంది. ఇదే నిజమైతే 46 ఏళ్ల తర్వాత రజనీ– కమల్ మళ్లీ కలిసి కెమెరా ముందుకువచ్చినట్టవుతుంది.



ఈ ఇద్దరూ కలిసి 5 భాషల్లో 20కి పైగా సినిమాలు చేశారు. అయితే అదంతా 1970వ దశకంలోనే. ఆ తర్వాత ఈ ఇద్దరూ మళ్లీ తెరను పంచుకొనే అవకాశం రాలేదు. ఇన్నేళ్లకు లోకేశ్ రాసిన కథలో వీరు సందడి చేయనున్నట్లు– తెలుస్తోంది.

# చిత్ర పరిశ్రమలో ఎవరి స్వార్థం వారిదే

**- కిష్కింధపురి హీరో బెల్లంకొండ సాయిశ్రీనివాస్**



ఇండస్ట్రీలో మన అనుకునే వాళ్లు ఉండరని ఎవరి స్వార్థం వారిదని హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ అన్నారు. శ్రీనివాస్ ప్రధానపాత్రలో తెరకెక్కిన చిత్రం 'కిష్కింధపురి' ఈనెల 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు ఇండస్ట్రీలో స్నేహితులు లేరని తెలిపారు. నేను ఓపెన్‌గా ఉంటాను. మనసులో ఏదో పెట్టుకొని ఇలా మాట్లాడితే, ఆటిట్యూడ్ చూపిస్తే అభిమానులు పెరుగుతారేమోనని ఎప్పుడూ లెక్కలు వేసుకొని మాట్లాడలేదు. 'భైరవం' కంటే ముందు చాలా తక్కువగా మాట్లాడేవాడిని. ఈ మధ్య ఎక్కువగా మాట్లాడుతున్నాను. ఇండస్ట్రీకి వచ్చినప్పటి నుంచి ఒకేలా ఉన్నాను. మనసులో ఏదైనా ఉంటే నిద్రరాదు.. ఏవేవో ఆలోచనలు వస్తుంటాయి. అందుకే ఓపెన్‌గా ఉంటా. నేను ఎవరి విషయంలోనైనా బాధపడితే వాళ్లకు మొహం మీదే చెప్పేస్తానని ఒప్పుకున్నారు. ఇండస్ట్రీలో ఎవరి స్వార్థం వాళ్లకు ఉంటుంది. మన అనే వాళ్లు ఎవరూ ఉండరు. ఇదొక సముద్రం లాంటిది. లోతు ఎంత అనేది దీనిలో దిగిన వాళ్లకు మాత్రమే తెలుస్తుంది. ఇండస్ట్రీలో కూడా ఫ్రెండ్స్ ఉండి ఉండొచ్చు.. కానీ, బయట ఉన్నంత స్వచ్ఛంగా ఇక్కడ ఉండరు. మనతో బాగుంటారు.. మనం పక్కకి వెళ్లగానే మన గురించి మరోలా మాట్లాడతారు. నేనెప్పుడూ ఎవరి గురించి తప్పుగా మాట్లాడను. చిన్నప్పటి నుంచి అంతే. గాసిప్స్ కూడా విననని అన్నారు. ప్రేక్షకులు థియేటర్‌కి రావడం లేదనేది చాలా మంది చెబుతున్న మాట. కానీ, మంచి సినిమా అయితే కచ్చితంగా వస్తారని నేనెప్పుడూ నమ్ముతా. ఓ మంచి కథతోనే మా 'కిష్కింధపురి' తెరకెక్కింది. ఆద్యంతం ఈ చిత్రం థ్రిల్‌ని పంచుతుంది. దర్శకుడు కౌశిక్ పెగల్లపాటి అద్భుతమైన కథని రాసుకుని తెరపైకి తీసుకొచ్చారు. థియేటర్లో ఫోన్ చూసుకునే అవకాశాన్ని కూడా ఇవ్వకుండా ఈ సినిమా థ్రిల్‌ని పంచుతుంది. సంగీతం, విజువల్ ఎఫెక్ట్స్ ఈ సినిమాకి చాలా ముఖ్యం అన్నారు బెల్లంకొండ సాయిశ్రీనివాస్.

# ఓజి కోసం 117 మంది మ్యూజిషన్స్ కసరత్తు

## సంగీత దర్శకుడు తమన్ వెల్లడి






పవన్ కల్యాణ్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ ఓజీ. సుజిత్ డైరెక్షన్‌లో పాన్ ఇండియా గ్యాంగ్ స్టర్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో ప్రియాంకా అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. ఇమ్రాన్ హష్మీ, అర్జున్ దాస్, ప్రకాశ్ రాజ్, శామ్, శ్రియా రెడ్డి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఓజీతో బాలీవుడ్ యాక్టర్ ఇమ్రాన్ హష్మీ టాలీవుడ్ డెబ్యూ ఇస్తున్నాడు. ఈ మూవీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. కాగా థమన్ అదిరిపోయే అప్‌డేట్ అందించి అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నాడు. థమన్‌తోపాటు– 117 మంది మ్యుజిషియన్స్ ఓజీ కోసం లండన్‌లోని అబ్బే రోడ్ స్టూడియోలో బ్యాక్ గ్రౌండ్ స్కోర్ రికార్డింగ్ చేస్తున్నారు. ఈ విషయాన్ని స్టూడియో ఫొటోను షేర్ చేస్తూ అందరితో పంచుకున్నాడు థమన్. పోస్ట్ ప్రొడక్షన్ పనులు జెట్ స్పీడ్‌లో కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు విడుదల చేసిన రెండు పాటలను అభిమానులు ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు. మరోవైపు థర్డ్ సింగిల్ గురించి ఎక్జయిటింగ్‌గా ఎదురు చూస్తున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన అప్‌డేట్ రానుంది. కాగా తొలిసారి తెలుగు ప్రేక్షకులను పలుకరిస్తుండటం. డీవీవీ ఎంటర్–టైన్‌మెంట్స్‌పై డీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి నిర్మిస్తున్నారు. ఓజీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఓజీ సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా తెలుగుతోపాటు– పలు భారతీయ భాషల్లో విడుదల కానుంది. సెప్టెంబర్ 25న ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈనేపథ్యంలో కొన్ని రోజులుగా వరుస అప్‌డేట్‌లు, పోస్టర్లతో సోషల్ మీడియాలో చిత్రబృందం సందడి చేస్తోంది. తాజాగా తమన్ ఓ మ్యూజికల్ అప్‌డేట్ పంచుకున్నారు. ఇప్పటికే ఈ సినిమా కోసం జపాన్ వాయిద్య పరికరం కోటోను ఉపయోగించి బీజీఎం క్రియేట్ చేసినట్లు– తెలిపిన ఆయన తాజాగా మరో పోస్ట్‌తో ఫ్యాన్స్‌లో జోష్ నింపారు. తమన్ పోస్ట్‌తో హ్యాష్ ట్యాగ్ మరోసారి సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లోకి వచ్చింది. సుజీత్ దర్శకత్వంలో గ్యాంగ్‌స్టర్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఇది రూపొందుతోంది. ఇందులో పవన్ (శూశ ఔశశా) ఇప్పటివరకూ ఎన్నడూ చూడని పాత్రలో ఓజాస్ గంభీర అనే గ్యాంగ్‌స్టర్‌గా కనిపించనున్నారు. ఆయన సరసన ప్రియాంకా మోహన్ నటించారు. ఇమ్రాన్ హష్మీ విలన్. శ్రియారెడ్డి, ప్రకాశ్‌రాజ్, అర్జున్‌దాస్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ప్రస్తుతం దీని పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

# తిరుమల కిషోర్ దర్శకత్వంలో రవితేజ చిత్రం

**- ఆర్‌టి 76 సినిమాకు అప్పడే ఓటిటి రైట్స్**






బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్ లో పెడుతున్నాడు మాస్ మహారాజ. ప్రస్తుతం భాను భోగవరపు దర్శకత్వంలో చేస్తున్న 'మాస్ జాతర' సినిమాకు ఫినిషింగ్ టచ్ ఇస్తున్నాడు. ఈ సినిమా ఈ ఏడాది అక్టోబరు 31న రిలీజ్ కు రెడీ అవుతోంది. మాస్ జాతర సెట్స్ పై ఉండగానే తన నెక్ట్స్ సినిమా కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రవితేజ ఇప్పుడు ఆ సినిమా షూటింగ్ కు రెడీ అవుతున్నాడు. నేనుశైలజా, చిత్రలహరి వంటి సూపర్ హిట్ సినిమాలను డైరెక్ట్ చేసిన కిషోర్ తిరుమల దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడు. రవితేజ కెరీర్ లో 76వ సినిమాగా వస్తున్న ఈ సినిమాలో రవితేజ ÷–టసైల్ కామెడీ, కిషోర్ టేకింగ్ లో ఉండే ఎమోషన్స్ తో కలగలిపి పర్ఫెక్ట్ యాక్షన్ కామెడీ ఎంటర్‌టైనర్ సినిమాగా రాబోతోంది. ఇదిలా ఉండగా ఈ సినిమా డిజిటల్ రైట్స్ డీల్ క్లోజ్ అయింది. ప్రముఖ ఓటీటీ– నిర్మాణ సంస్థ జీ5 రవితేజ – కిషోర్ తిరుమల సినిమా ఓటీటీ– రైట్స్ తో పాటు– శాటిలైట్ రైట్స్ ను కూడా కొనుగోలు చేసింది. ఇంకా –టైటిల్ కూడా అధికారకంగా ప్రకటించని సినిమా ఓటీటీ– రైట్స్ అమ్ముడయ్యాయి అంటే జాక్ పాట్ అనే చెప్పాలి. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న ఈ సినిమా అక్టోబర్ నెలాఖరుకు మొత్తం వర్క్ కానుంది. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా రిలీజ్ కానున్నఈ సినిమాలో ఆషిక రంగనాథ్ హీరోయిన్ గా నటిస్తున్నఈ సినిమాను అత్యంత భారీ బడ్జెట్ తో ఃూరు సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మించనున్నారు.

# మల్లెపూలు గొల్లుమన్నవి


## ఎయిర్‌పోర్టులో నటి నవ్యకు లక్ష జరిమాన

మల్లెపూలు తీసుకెళ్లినందుకు.. ఓ నటికి రూ.1.14 లక్షల జరిమానా విధించిన ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. ఇటీవల ఓ ఈవెంట్‌కు హాజరయ్యేందుకు మలయాళ నటి నవ్య నాయర్ ఆస్ట్రేలియా వెళ్లారు. ఆ సమయంలో తన బ్యాగులో నవ్య మల్లెపూలను తీసుకెళ్లారు. మెల్‌బోర్న్ ఎయిర్‌పోర్టులో వాటిని గుర్తించిన సిబ్బంది అధికారులకు సమాచారం ఇవ్వడంతో.. అక్కడి అధికారులు ఆమెకు రూ.1.14లక్షల జరిమానా వేశారు. ప్రపంచంలోని అత్యంత కఠినమైన బయోసెక్యూరిటీ– చట్టాలు ఉన్న విమానాశ్రయాల్లో ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ ఎయిర్‌పోర్టు ఒకటి. ప్రయాణికులు పండ్లు, విత్తనాలు, పూలను తీసుకువెళ్లడం అక్కడ నిషిద్ధం. వాటివల్ల ప్రయాణికులకు వివిధ రకాల వ్యాధులు, తెగుళ్లు సులభంగా వ్యాపించే అవకాశం ఉండడంతో ఈ నిబంధన పెట్టారు. నవ్య మెల్‌బోర్న్ విమానాశ్రయానికి చేరుకున్న అనంతరం అక్కడి కస్టమ్స్ అధికారులు ఆమె బ్యాగ్‌లో మల్లెపూలును తీసుకువచ్చినందుకు జరిమానా విధించడంతో నటి లక్ష రూపాయలు చెల్లించింది. అనంతరం మెల్‌బోర్న్‌లో జరిగిన ఓనం కార్యక్రమంలో నటి నవ్య తనకు ఎదురైన అనుభవాన్ని చెప్పడంతో ఈ విషయం బయటకు వచ్చింది. తాను తీసుకువచ్చిన పూలు లక్ష రూపాయలు ఖరీదైనవని జరిమానా విధించేవరకు తనకు తెలియదని చమత్కరించింది.








# ఇది ఒక యదార్థ కన్నీటిగాధ..

Part-6.

**నరరూపరాక్షసుల పాలనకు నిదర్శనం..**
**వింటే..కన్నీరు పెట్టని హృదయముండదు..**
**రక్తం సలసలా మరుగుతుంది..**
**అదొక చిన్న పల్లెటూరు.**
**పేరు బైరాన్ పల్లి.**

ఆ ఊరిల ఒకామెతో (పేరువద్దు) నా ఇంటర్వ్యూ..

***అమ్మ..నువ్వు ప్రత్యక్ష సాక్షివి కదా,***

***అసలు ఊరిలో ఏం జరిగిందమ్మా..?***

**కొడుకా..**

నాలుగోసారి మాఊరిమీద, రజాకార్లు, నిజాంసైన్యం, పోలీసులతో పెద్దసంఖ్యల వచ్చి దాడి చేసిన్రు..దొరికినోన్ని దొరికినట్లు కాల్చిసంపిన్రు.. చాలమంది పారిపోయిన్రు..అప్పుడు మా ఆయన ఉర్లే లేడు.అట్ల బతికిండు.ఇగ దొరికిన మొగోల్లనందరినీ,కాళ్లు చేతులు కట్టేసిన్రు.. కొరడాలతో విపరీతంగా కొట్టిన్రు..
ఇద్దర్ని వరుసగ వీపులు ఆనుకునేటట్టు నిలబెట్టి ఒక్క తుపాకి గుండుతో కాల్చిన్రు. (తూటాలు వేస్ట్ కావద్దని) అట్ల ఇద్దరిని ఒక్క తూటా తో సంపిన్రు.. అట్ల చాలమందిని సంపిన్రు.. నీ బాంచెన్ వదిలిపెట్టమని కాళ్ళుపట్టినం,మొక్కినం. వదలలే.. ఆడోల్ల బట్టలిప్పి బరిబాతల బత్కమ్మ ఆడిపిచ్చిన్రు. ఆడకపోతె మానంల కర్రలుగుచ్చిన్రు..నాలుగు బాటలకాడ. బురుజు ముంగట. వాల్లవాల్ల తాతలు,అన్నలు,భర్తలు, అందరిముందే అందరు సూస్తాంటె మానభంగాలు చేసిన్రయా.. అటెంక మొగోల్లను సంపిన్రు.. నేను తప్పించుకోని చేన్లబడి ఉరికిన.. నా ఎంబడి ఆరుగురు రజాకార్లు పడ్డరు.. ఒకొక్కడు ఆరడుగులు ఉన్నరు. వాల్లముంగట నేనెంతయ్యా.. ఉరకలేకపోయిన.. దొరికిన.. చేన్ల దొరికిచ్చుకోని, ఆరుగురూ ఒకనెన్క ఒకడు మానభంగం చేసిన్రయా"....

**(కన్నీటితో)**

**అప్పుడు నీ వయస్సు ఎంతమ్మా?..**

**పదహారేళ్ళు కొడుకా..**
**అప్పటికే నాకు పెళ్లయింది..ఒక కొడుకు..**

**తర్వాత..? మరి మీ కుటుంబం మంచిగున్నదా అంటే ఆమె అన్నమాట.**

"మంచిగనే ఉన్నమయ్యా. అది ఒక అనుకోని సంఘటన..(Accident) అనుకున్నం. ఎంజేస్తాం బిడ్డ.. అటెంక మిగిలినోళ్ళం అందరం కలిశి ఉన్నం..
తర్వాత నాలుగేళ్ళకు నాకు మల్లో కొడుకుపుట్టిండు. గిట్ల ఊల్లె చాలమందికి జరిగింది..అందరం మంచిగనే ఉన్నం.. అవమానంతోని కొందరు ఊరు ఇడిసిపెట్టి పోయిన్రు" కొందరు ఆత్మహత్య చేసుకున్నరు అన్నది.

**(ఇక్కడ ఆ తర్వాత కూడా అందరూ కలిసిమెలిసి ఉన్న వాళ్ళ భర్తలు మహాత్ములు.. వాళ్ళ పాదాలకు మొక్కాలె.)..**

భారత సైన్యం రాకపోతే, రజాకార్లు మల్లదాడి జేసెటోల్లు.. మాఊరు మొత్తమే నాశనం జేద్దురుకొడుకా అన్నది కళ్ళు తుడుచుకుంటూ ఆ తల్లి..




ఇట్లాంటి సంఘటనలు జరిగిన పల్లెలెన్నో.. నరకం చూసిన తల్లులెందరో..



# ట్రంప్ పాదరసం లాంటి వాడు

**- ఎప్పుడు ఎలా మాట్లాడుతాడో చెప్పలేం**

**- ట్రాంప్ వ్యాఖ్యలపట్ల జాగ్రత్తగా ఉండాలి**

**- కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ సూచన**



**న్యూఢిల్లీ,సెప్టెంబర్8( వెలుతురు):** ట్రంప్ పాదరస స్వభావం కలిగిన వ్యక్తి అని థరూర్ కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ అభివర్ణించారు. అధ్యక్షుడు, ఆయన సిబ్బంది చేసిన అవమానాలు చాలా ఉన్నాయన్నారు. భారత్, అమెరికా సంబంధాలపై ట్రంప్ సానుకూలంగా మాట్లాడగానే ప్రధాని నరేంద్రమోదీ స్పందించ డంపై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని త్వరగా స్పందించినప్పటికీ, రెండు దేశాల ప్రభుత్వాలు, దౌత్యవేత్తలు చేయాల్సిన తీవ్రమైన మరమ్మతులు మిగిలే ఉన్నాయన్నారు. ట్రంప్ కొత్త స్వరాన్ని జాగ్రత్తగా స్వాగతిస్తున్నామని తెలిపారు. భారతీయులు ఎదుర్కొన్న పరిణామాలను దృష్టిలో ఉంచుకొని ట్రంప్ వల్ల కలిగిన బాధ, అవమానాన్ని త్వరగా మర్చిపోలేమన్నారు. ప్రధాని నరేంద్రమోదీ చాలా త్వరగా స్పందించారు. సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యం అనే ప్రాథమిక సంబంధం గురించి విదేశాంగ మంత్రి కూడా నొక్కి చెప్పారు. అది ఇప్పటికీ అలాగే ఉంది. అదే మనం ఇవ్వాల్సిన ముఖ్యమైన సందేశం. రెండు దేశాల ప్రభుత్వాలు, దౌత్యవేత్తలు కలిసి పరిష్కరించుకోవాల్సిన తీవ్రమైన అంశాలు కొన్ని ఉన్నాయని నేను భావిస్తున్నాను. ట్రంప్(ఉ÷ఎశ ÷సషపూ) కొత్త స్వరాన్ని జాగ్రత్తగా స్వాగతిస్తున్నాను. భారతీయులు ఎదుర్కొన్న వాస్తవ పరిణామాలు చాలా ఉన్నాయి. కాబట్టి అంత త్వరగా క్షమించలేరు. ఆ పరిణామాలను అధిగమించాల్సి ఉందని థరూర్ మాట్లాడారు. ?భారత్ విషయంలో తప్పు చేశానని ట్రంప్‌నకు అర్థమైంది కాబట్టే స్వరం మార్చారని ఇండియా మాజీ దౌత్యవేత్త కేపీ ఫాబియన్ అన్నారు. దూకుడుగా ముందుకెళ్లి తప్పుచేసినట్లు ట్రంప్ గ్రహించారని పేర్కొన్నారు. రష్యా చమురుకొంటే 25 శాతం అదనపు సుంకం విధించడం ట్రంప్‌నకు ఆశించిన ఫలితం ఇవ్వలేదన్నారు. 'ట్రంప్ వ్యాఖ్యలకు తగినట్లు-గా ప్రధాని నరేంద్రమోదీ స్పందించారు. కానీ, దీనితోనే వివాదం ముగిసిపోయిందనే నిర్ధరణకు రాకూడదు. ఇండియా ఎప్పటికీ ఇండియాగానే ఉంటు-ంది. ఇండియా నాగరిక దేశం. భారత్ మరే ఇతర దేశాన్ని అనుసరించదు. ప్రతిఒక్క దేశంతో స్నేహ సంబంధాలు కోరుకుంటు-ంది. వ్యాపారం చేస్తుంది. కానీ, ఇతరుల ఆదేశాలకు తలొగ్గదు' అని ఫాబియన్ చెప్పారు.

# ఎపిలో భారీగా ఐఎఎస్‌ల బదిలీలు

**- టిటిడి ఇవోగా మరోమారు అశోక్ కుమార్ సింఘాల్**

**- జిఎడి కార్యదర్శిగా శ్యామలారావు నియామకం**



**అమరావతి,సెప్టెంబర్ 8( వెలుతురు):** ఆంధ్రప్రదేశ్‌లో 11 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. టీటీడీ ఈఓ శ్యామలరావును బదిలీ చేసింది. ఆయన స్థానంలో టీటీడీ ఈఓగా అనిల్ కుమార్ సింఘాల్‌ను నియమించారు. గతంలోను సింఘాల్ టిటిడి ఇవోగా పనిచేశారు. మరోమారు ఆయనకు అవకాశం ఇవ్వడం గమనార్హం. ఇకపోతే శ్యామలరావును సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శిగా నియమించారు. గవర్నర్ ప్రత్యేక కార్యదర్శిగా అనంత్‌రామ్‌ను బదిలీ చేశారు. రెవెన్యూశాఖ (ఎండోమెంట్) కార్యదర్శిగా ఎం.హరిజవహర్‌లాల్‌ను నియమించారు. ఆ స్థానంలో అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న వాడ్రేవు వినయ్ చంద్‌ను రిలీవ్ చేసింది.అటవీ, పర్యావరణ శాఖ కార్యదర్శిగా కాంతిలాల్ దండేను నియమించింది. మైనార్టీ, సంక్షేమ శాఖ కార్యదర్శిగా సీహెచ్ శ్రీధర్‌ను బదిలీ చేసింది. ఫ్యాక్టరీస్, బాయిలర్స్ అండ్ ఇన్సురెన్స్, మెడికల్ సర్వీసెస్ కార్యదర్శిగా ఎం.వి.శేషగిరి బాబు బదిలీ చేసింది. ఆయనకు లేబర్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు.ఇక వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా ఉన్న ఎంటీ-. కృష్ణబాబును.. రోడ్లు, భవనాలు శాఖ ముఖ్య కార్యదర్శిగా నియమించారు. అలాగే పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు శాఖకు స్పెషల్ చీఫ్ సెక్రటరీగా ఆయనకు పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించారు. ఆరోగ్య శాఖ కార్యదర్శిగా సౌరవ్ గౌర్‌ను బదిలీ చేశారు. ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా ముఖేష్ కుమార్ మీనాను నియమించారు. ఆయనకు పరిశ్రమలు, వాణిజ్య శాఖ పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. అలాగే ఢిల్లీలోని ఏపీ రెసిడెంట్ కమిషనర్‌గా ప్రవీణ్ కుమార్‌ను బదిలీ చేశారు. ఐఏఎస్‌ల బదిలీలపై ముఖ్యమంత్రి చంద్రబాబు గత కొన్ని రోజులుగా తీవ్ర కసరత్తు చేశారు. బాగా పని చేసిన వారిని ప్రోత్సహించేలా నిర్ణయం తీసుకోవాలని ఉన్నతాధికారులకు సూచించారు. ఈ మేరకు తితిదే ఈవోగా అనిల్‌కుమార్ సింఘాల్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# కొండారెడ్డిపల్లిలో రోడ్డు విస్తరణ

**- సిఎం ఇంటి కాంపౌండ్ కూల్చివేత**

**మహబూబ్‌నగర్,సెప్టెంబర్ 8( వెలుతురు):** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అందరికీ ఆదర్శంగా నిలిచారు. రోడ్డు విస్తరణలో భాగంగా సీఎం ఇంటి కాంపౌండ్‌ను అధికారులు కూల్చారు. ఇందుకు సీఎం అడ్డుచెప్పక పోగా.. ఒక్క మాట కూడా మాట్లాడలేదు.సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామం అయిన కొండారెడ్డిపల్లిలో రోడ్డు విస్తరణ కార్యక్రమంలో భాగంగా అధికారులు ముఖ్యమంత్రి





ఇంటి కాంపౌండ్‌ను కూల్చారు. ఇంటి చుట్టూ ఉన్న కాంపౌండ్ వాల్ మొత్తంను పడగొట్టారు. ఇందుకు సీఎం సహా ఆయన కుటు-ంబ సభ్యులు ఎవరూ అభ్యంతరం చెప్పలేదు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియా వైరల్ అయ్యాయి. విషయం తెలుసుకున్న జనాలు రేవంత్ రెడ్డిపై ప్రశంసలు కురిపిస్తున్నారు. 'సీఎం రేవంత్ రెడ్డి అందరికీ ఆదర్శం', 'సీఎం తల్చుకుంటే అక్కడ రోడ్డు వేయడాన్నే ఆపేవారు, కానీ అలా చేయలేదు', 'ప్రజల శ్రేయస్సే సీఎం కోరుకున్నారు' అని కామెంట్స్ చేస్తున్నారు.




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com